Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| కడప KADAPA | సంపుటి : 02 | సంచిక : 38 | బుధవారం | డిసెంబర్ 3, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 02 | Issue No :38 | Wednesday | 3 December 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



(రామమోహన్ రెడ్డి)

పరమం పవిత్రం ఆ కనక దుర్గమ్మ ఆలయం రాక్షసుల బాధ భరించ లేక ఇంద్రకీలుడనే మహర్షి దుర్గాదేవిని గురించి తపస్సు చేసి అమ్మవారిని తనపైనే నివాసముండి రాక్షసులను సంహరించమని ప్రార్థించగా, ఆ తల్లి అక్కడ ఇంద్రకీలాద్రి (ఇంద్రకీలుడి కొండ) పై కొలువుతీరింది. అర్జునుడు ఈ కొండ పై శివుని గురించి తపస్సు చేసాడని కూడా ప్రతీతి. ఈ ఆలయానికి హిందూ పురాణాల్లో ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇంతటి పవిత్రమైన అమ్మవారి దర్శనం కోసం అనేక ప్రాంతాల నుండి అత్యంత భక్తి శ్రద్ధలతో వస్తుంటారు అమ్మవారి భక్తులు. అదే అమ్మవారి ఆలయంలో అనేక సంవత్సరాలుగా అమ్మవారి సేవ పేరుతో దోపిడీ చేసే కొందరి ఆప్రాచ్యపు వెదవలకు అలుసుగా మారింది.

# అమ్మవారికే శఠగోపురమా..?



## శ్రీకనక దుర్గమ్మా ఈ కంత్రీగాళ్లను కట్టడి చేయమ్మా...!


- దర్శనాల పేరుతో దోపిడీ చేస్తున్నారమ్మా...
- ఆలయంలోకి అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నదెవరు...
- దుర్గమ్మ పేరు పెట్టుకుని దోపిడీ చేస్తుంటే...
- పేరులో దుర్గా... ప్రసాదంలా పైసలు లాగేసుకుని...
- విఐపి ల పేరుతో విచ్చలవిడిగా దర్శనాల చేయిస్తూ... - ఈవో లేని సమయంలో ఇలాంటివి చేస్తుంటే...
- శీనా నాయక్ శ్రమ పడుతున్నా సరే...
- ఆయన మంచి తనం ముంచి వేస్తుంటే ..
- నాడు పోలీసులు... నేడు ఔట్ సోర్సింగ్ ముసుగులో...
- ఆలయాలను కూడా వీడని అవినీతి...
- ఈ అవినీతి కి అమ్మవారు కూడా అడ్డుకోలేక పోతుంటే...
- దేవాదాయ శాఖ కమిషనర్ నాడు కన్నెర్ర చేసినా...
- బ్రోకర్ల పై కేసులు పెట్టి హెచ్చరికలు చేసినా....
- ఏడాది గడిచే సరికి వీరి దారి రహదారి చేసుకున్న వైనం...
- అమ్మా ఏమిటమ్మా మాకీ కర్మ...
- శీనా నాయకా సీసీ కెమెరాలు కాస్తా పరిశీలిస్తారా..
- శ్రీకనక దుర్గమ్మ గుడిలో కుట్రలు కానవచ్చునా...!



విభజిత ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధాని కావడం అమరావతి కి అనుసంధానం గా అమ్మవారి ఆలయం అతి దగ్గరలో ఉండటం మూలాన సాదారణ భక్తులతో పాటు రాష్ట్ర కార్యాలయాలకు ఇతర పనుల మీద వచ్చే కొంత మంది భక్తులు ఎంత త్వరగా దర్శనం చేసుకుంటే అంత త్వరగా తాము ఇతర కార్యక్రమాలు చేసుకోవడానికి వీలైనంత సమయం ఉంటుం దని కొందరు మరి కొందరు అంతరాలయ దర్శనం అర్చన చేసుకుంటే అమ్మ వారి కరుణ కటాక్షం కలుగు తుందని తమ మనః సంకల్పం కు అనుకూలంగా అమ్మ దర్శనం కోసం ఆత్రుత పడుతూ ఉంటారు.

- మిగతా 2లో..

# ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు



## వినియోగదారే విద్యుత్ ఉత్పత్తిదారు

- ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ఉత్పత్తి
- ఫెర్రో అల్లాయ్స్‌కు మరో ఏడాది ప్రోత్సాహకాలు పొడిగింపు
- రాష్ట్రంలో 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు
- ఎనర్జీ రంగంలో ఒప్పందాలు 60 రోజుల్లో కార్యారూపం దాల్చాలి
- పీపీఏల రద్దుతోగత పాలకులు ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం మోపారు
- విద్యుత్ వ్యవస్థల సమర్ధ నిర్వహణతో భారాన్ని జీరో చేశాం
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2 - పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కీలకమైన పరిశ్రమలుగా వీటిని గుర్తించి మరో ఏడాదిపాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తున్నట్టు సీఎం ప్రకటించారు. తద్వారా ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం పడనుంది. మంగళవారం సచివాలయంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, పీఎం కుసుమ్, ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ పథకం, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యయం తగ్గింపు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు.

# మాకు చేయూత నివ్వండి..

- మా పేద రైతన్నలపై పెద్ద మనసు పెట్టండి..
- మొంథా తుపాను నష్టం రూ. 6,352 కోట్లు
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో మంత్రులు లోకేష్,అనిత భేటీ
- తుపాను నష్టంపై నివేదిక అందజేత

న్యూఢిల్లీ: ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో సంభవించిన మొంథా తుపాను కారణంగా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో అన్నిరంగాలకు కలిపి రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, హెూంమంత్రి అనిత తెలిపారు. న్యూఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో మంత్రులు లోకేష్, అనిత లు భేటీ అయి మొంథా తుపాను నష్టంపై నివేదికను అందజేశారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రానికే చేయూత నిచ్చి అకాల వర్షాలతో అత్యంత దారుణంగా నష్టపోయిన పేద రైతన్నల పట్ల పెద్ద మనసుతో చూడాలని కోరారు.



తుపాను కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మొంథా తుపాను వల్ల మొత్తం 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయి. అక్టోబర్ 28వ తేదీ రాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటింది.

2 లో

# తాడేపల్లిలో విషాదం..

- ఐఏఎస్ అధికారి కుమార్తె ఆత్మహత్య..
- భర్త వేధింపులే కారణమా?
- ఐఏఎస్ అధికారి చిన్నరాముడు కుమార్తె మాధురి ఆత్మహత్య
- ప్రేమ వివాహం తర్వాత భర్త వేధింపులే కారణమని ఆరోపణ
- కట్నం కోసం వేధించాడని తండ్రి చిన్నరాముడు ఫిర్యాదు
- తల్లి ఫిర్యాదుతో భర్త రాజేష్‌పై కేసు నమోదు
- పెళ్లైన కొన్ని నెలలకే ఘటన



ప్రజాభూమి క్రైం ప్రతినిధి,అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అధికారి చిన్నరాముడు కుమార్తె మాధురి సాహితీబాయి (27) ఆత్మహత్య చేసుకున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని నివాసంలో ఆదివారం రాత్రి ఆమె ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త కట్నం కోసం వేధించడమే ఈ దారుణానికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.మాధురి..

2 - పేజీలో..



# మావోయిస్టుల సిద్ధాంతాలు వ్యవస్థీకృత నేరాలు

(పట్ట.హరిప్రసాద్, ఫోన్: 8790 84 3009)

మావోయిస్టు అంటే... కొనసాగుతున్న ఆధునిక సాంకేతిక యుగంలో దాని అర్థం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. వ్యవస్థలో జరిగే లోపాలను సరిదిద్దే సిద్ధాంతాలను అనుసరించే కార్యకర్త. ఈ మావో సిద్ధాంతం చైనా నుంచి వచ్చి భారత్ లో కమ్యూనిస్టుగా, నక్సలైట్స్ గా బలపడింది. వీరు సిద్ధాంతాన్ని మోసి వ్యవస్థలోకి బలంగా తీసుకువెళ్లే కార్యకర్తలు. సాయుధ తిరుగుబాటు, సామూహిక సమీకరణ, వ్యూహాత్మక పొత్తులు, ప్రచారంతో కొనసాగే విధానం. మన దేశంలో మావోయిజం.. నక్సలైట్ ఉద్యమాలకు దగ్గరా ఉంటుంది.

2 - పేజీలో..

మన దేశంలో మావోయిస్టులు అటవీ సంపదకు రక్షణ, ఆదివాసీలకు అండగా ఉండటంలో ప్రాముఖ్యాలు. వ్యవస్థలో జీవన విధానంపై, బడుగు, పేదలపై నేరాలు అరికట్టేందుకు ఎక్కువగా మావోయిస్టులు పనిచేస్తుంటారని అటవీ జాతుల వారికి అపారమైన నమ్మకం. సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ముందుకెళ్లడంలో ధైర్య సాహసాలు చేస్తున్నారంటే దానికి మూలం మావోయిస్టులే. నాణ్యమైన పకృతి పరివార్ నుంచి గ్లోబల్ సొసైటీలోకి వచ్చి జీవించడం అటవీ జాతులు, ఆదివాసీలకు సాధ్యం కానిదే. వాళ్ల అవసరాలు, జీవనం అడవితో ముడిపడే ఉంటుంది. తరతరాలు సంపదను రక్షించుకోవడమే తప్పితే దాన్ని సంపాదించుకోవడం గ్లోబలైజేషన్ లోకి తేవాలనుకునే స్వార్థపూరిత ఆలోచనలకు దూరం కాగా నేరంగా భావిస్తారు.



## గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలి

- శెట్టిపల్లి కి సంబంధించి పట్టాలు త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి : గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కోరారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో విసి హాల్ నందు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశ కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహించారు.

వివరాలు లోపల పేజీలో

# సంపాదకీయం

## పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం !



పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ.. మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యం తరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచర గణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉన్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# అమ్మవారికే శఠగోపురమా...?

మొదటి పేజీ తరువాయి

అది గమనిస్తూ అమ్మ కోసం ఆరాట పడే అజ్ఞాత భక్తులకు అమాయక మాటలు చెప్పే అమ్మవారికే శఠగోపురం పెట్టడానికి సిద్ధమై అమ్మ సేవలోనే నిత్యం ఉన్నట్లు నటించే ఆప్రాచ్యపు వెదవలు అక్కడికి చేరుకుని ఆరుగురు ఉంటే ఒక రేటు...ఐదుగురు ఉంటే ఒక రేటు...ఇలా భక్తుల సంఖ్యను బట్టి బేర సారాలు చేసుకుని ఇంద్రకీలాద్రి కింద దిగువన నుంచి కొండపైకి చేరతారు. అక్కడ ముందుగానే ఆలయంలో పొరుగు సేవలు,ప్రత్యక్ష సేవలు ఇలా అమ్మవారి సొమ్ము జీతాల రూపంలో అప్పనంగా తింటూ కూడా అడ్డదారిలో వచ్చే గడ్డి కోసం కక్కుర్తి పడే కొందరితో రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్న వారు ఈ భక్తులను నేరుగా వీఐపీ ద్వారం గుండా తీసుక వెళ్లి అమ్మ దర్శనం చేయించి అప్పనంగా దోచుకు తింటున్న ఉదంతాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.

ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడన్న చందాన ఆలయంలోకి అనుమతించే మెయిన్ గేటు దగ్గర నుచి స్క్రీనింగ్ పాయింట్ ఇలా ఏదయితే ముఖ్య అడ్డంకులు ఉంటాయో అక్కడ వారికి కూడా అమ్మవారికి టికెట్ రూపంలో చెందవలసిన సొమ్మును నీకింత నాకింత అని వాటాలు పంచుకుని తింటున్న సంఘటనలు అనేకం జరుగుతూ ఉన్నాయనేది నిత్య సత్యం గా చెప్పుకును చున్నారు భక్తులు. గతంలో ఆలయ ఈవో గా ఉన్నా దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఈ దారి దోపిడీ గాళ్లను పసిగట్టి స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం కొన్ని కేసులు నమోదు కావడం కొంతమందిని తీవ్రంగా హెచ్చరించి వదిలివేయడం జరిగింది. ఇదంతా జరిగి ఏడాది కాలం ముగియడం కొత్త ఈవో గా శీనా నాయక్ రావడం కొంత సౌమ్యుడు కావడం అమ్మవారి పట్ల అచంచలమైన భక్తి శ్రద్ధలు ఉండటం పాపభీతి కలిగి ఉండటం అక్కడ ఉన్న దొంగలకు కొంత వెసులుబాటు ఉందని చెప్పాలి. ఇది అతిశయోక్తి కాదని చెప్పడానికి మొన్న అమ్మవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ నిర్వాహకం స్వయానా ఈవో శీనా నాయక్ చూసి న కేవలము మందలింపు తోనే సరి పెట్టడం జరిగింది.

అది ఆయన మానవతా దృక్పథం.అదే మాదిరిగా ఆలయంలో మొన్న జరిగిన పొరుగు సేవల సిబ్బంది వ్యవవహారాలు కూడా బైటికి రావడంతో విచారణ కమిటీ వేసి వెంటనే వారిని విధుల నుండి పూర్తిగా తప్పించడం జరిగింది. వారి వెనుక ఉన్న ఆ ఇద్దరి పై లోతుగా విచారణ జరుగుతున్నట్లు కూడా కార్యాలయ వర్గాల ద్వారా తెలియ వస్తోంది.అయితే ఇక్కడ విషయం ఏమిటంటే కార్యనిర్వహణ అధికారికి అనేక కార్యక్రమాలు ఉంటాయి .ఉన్నతాధికారుల దర్శనాలు ఇతర అభివృద్ధికి కార్యక్రమాలు భక్తుల సౌకర్యాలు ఇలా బోలెడు ఉంటాయి.వాటిలో తలమునకలై ఉంటూ కూడా వీలు కుదిరినప్పుడు కొంత పరిశీలన చేస్తేనే ఇలాంటి సంఘటనలు బైటికి వస్తుంటే మిగిలిన అధికారులు కూడ అమ్మవారి పట్ల భక్తి పారవశ్యం కలిగి ఉన్నట్లయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ ఉంటాయని అమ్మవారి భక్తులు అభిప్రాయ పడుతూ ఆలయ ఈవో శీనా నాయక్ కి అమ్మ ఆశీస్సులు నిండుగా ఉండి అన్ని వేళల్లో అమ్మవారి సేవలు అందరికి అందుతున్నా ,అందేలా చూస్తున్నా కూడా అనాదిగా అమ్మ సొమ్మునే తినడానికి అలవాటు పడ్డ ఆప్రాచ్యపు వెదవలపై అప్రమత్తంగా ఉంటూ అలాంటి వారిని గుర్తించి తగు చర్యలు తీసుకుని అమ్మవారి ప్రతిష్ఠ మరింత వైభోవోపేతంగా ఉండేలా చూడాలని అమ్మ భక్తులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు



రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకించి విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను 2029 నాటికి 9.20 శాతం నుంచి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవాలని సీఎం సూచించారు. పీఎం కుసుమ్ సహా ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి 150 మెగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా విద్యుత్ పొదుపు చేసేలా ఉపకరణాలు వినియోగించేందుకు అవగాహనా కార్యక్రమాల్ని చేపట్టాలని సీఎం సూచించారు.

**ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లో కార్యాచరణ**

రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన సంస్థలు ఐస్(ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే తమ కార్యాచరణను ప్రారంభించేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ ఓ న్యూ ఎనర్జీ హబ్‌గా మారాలని వ్యాఖ్యానించారు. ఈ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందని అన్నారు. అలాగే విద్యుత్ సంస్థలు రుణ సమీకరణలో వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోళ్లలోనూ వ్యయం తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో యూనిట్‌కు 20 పైసల చొప్పున కొనుగోలు వ్యయం తగ్గించినట్టు సీఎస్ కె.విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈపీఎంఎస్ విధానంతో నిరంతరం పర్యవేక్షణ ద్వారా రూ.400 నుంచి 500 కోట్ల మేర పొదుపు చేయగలిగామని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాల ద్వారా కొనుగోలు వ్యయం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలకు, వాణిజ్యం, గృహ అవసరాలు, వ్యవసాయ రంగానికి జరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని

ఎప్పటికప్పుడు విశ్లేషించాలని.. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పీఎం కుసుమ్ కింద దేవాదాయ, జలవనరుల శాఖలకు చెందిన భూముల్లో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. వినియోగదారులే విద్యుత్ ఉత్పత్తి చేయటం ద్వారా తాము వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం ఆర్జించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే సోలార్ రూఫ్ టాప్ పథకం కింద సౌర ప్యానెల్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ వినియోగదారుకు 3 కిలోవాట్ల వరకూ రూ.20 వేల సబ్సిడీ అమలు చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మూలధన రాయితీ, జీఎస్టీ మినహాయింపు సహా 9 అంశాలకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

**వెయ్యి ఈవీ బస్సుల కొనుగోలు**

రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పీఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని అన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను ఈవీలుగా మార్చాలని సీఎం సూచించారు. త్వరలోనే వెయ్యి ఈవీ బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు నాన్ టారిఫ్ ఆదాయం పై దృష్టి పెట్టాలని సీఎం సూచనలు చేశారు. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు సద్వినియోగం చేసుకునే అంశాన్ని పరిశీలించాలని, కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఐఐటీ బృందంతో అధ్యయనం చేయించాలన్నారు.

**గత పాలకుల నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థ విధ్వంసం**

గత పాలకులు విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చేశారని ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించారు. పీపీఏల రద్దు నిర్ణయంతో రూ.9 వేల కోట్ల మేర భారం ప్రజలపై పడిందని పేర్కొన్నారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండానే ఆయా విద్యుత్ కంపెనీలకు రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థలను గాడిలో పెట్టామని తెలిపారు. విద్యుత్ వ్యవస్థల సమర్థ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలను పెంచకుండానే ఆ భారాన్ని జీరో చేయగలిగామని సీఎం వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంతో పాటు దానికి రేటింగ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తిలో లోటు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేయాలని సూచించారు. విద్యుత్ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం ప్రతీ ఏటా హ్యాకథాన్ నిర్వహించాలన్నారు. ఈ సమీక్షకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కమ్ సీఎండీలు హాజరయ్యారు.



# తాడేపల్లిలో విషాదం..

మొదటి పేజీ తరువాయి

నంద్యాల జిల్లాకు చెందిన రాజేష్‌నాయుడిని ప్రేమించారు. వీరిద్దరికీ 2025 మార్చిలో కులాంతర వివాహం జరిగింది. అయితే, పెళ్లైన మూడో నెల నుంచే అదనపు కట్నం కోసం రాజేష్ తనను వేధిస్తున్నాడని మాధురి తన తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో వారు రెండు నెలల క్రితం పోలీసుల సహాయంతో కుమార్తెను తాడేపల్లిలోని తమ ఇంటికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఆమె పుట్టింట్లోనే ఉంటున్నారు.

ఈ క్రమంలో ఆదివారం రాత్రి తీవ్ర మనస్తాపంతో తన గదిలోని బాత్రూమ్‌లో ఉరివేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. మృతురాలి తల్లి లక్ష్మీబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మాధురి గర్భవతి అని కూడా తెలుస్తోంది.

**మోసం చేసి పెళ్లి చేసుకున్నాడు: తండ్రి చిన్నరాముడు**

తన కుమార్తెను రాజేష్‌నాయుడు మోసం చేశాడని ఐఏఎస్ అధికారి చిన్నరాముడు ఆరోపించారు. ఉద్యోగం ఉందని అబద్ధం చెప్పి మహానందిలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నాడని తెలిపారు. ఆ తర్వాత అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడని, చంపేస్తానని కూడా బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేశారు. "నా కుమార్తె మాతో ఫోన్‌లో మాట్లాడాలన్నా భర్త అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. భర్త ప్రేమ నిజం కాదని, అందుకే తనను తీసుకెళ్లడానికి రావడం లేదని తీవ్రంగా బాధపడేది. ఇలా జరుగుతుందని ఊహించలేదు" అని చిన్నరాముడు కన్నీటిపర్యంతమయ్యారు.



# మాకు చేయూత నివ్వండి...

ఆ సమయంలో గంటకు 100 కి.మీ. వేగంతో గాలులతో భారీవర్షం కురవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే అప్రమత్తమై 1.92 లక్షల మందిని 2,471 పునరావాస శిబిరాలకు తరలించింది. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు, ఇతర వస్తువులను అందించింది. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3వేలు అందించాం. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కూలిన చెట్ల తొలగింపు, తాత్కాలిక నివాస సౌకర్యాలు, నీటి సరఫరా పునరుద్ధరణ వంటి పలు చర్యలను చేపట్టింది. తక్షణ సహాయం కింద రూ.60 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, గృహ నష్టం రూ.7 కోట్లు, రహదారులు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు, నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1,302 కోట్లు, సామూహిక ఆస్తులకు రూ.48కోట్ల మేర నష్టం వాటిల్లింది. మొత్తం రూ.6,356 కోట్ల నష్టంలో %చీణ=ఖీ% మార్గదర్శకాల ప్రకారం రూ.902 కోట్లు తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం అర్హమైనవి. ఈనెల 12వ తేదీన తాము సమర్పించిన నివేదికపై కేంద్రమంత్రుల బృందం (%×వీజు%) ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అమిత్ షాను కలిసిన వారిలో హోం మంత్రి అనిత, రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఉన్నారు.

# మావోయిస్టుల సిద్ధాంతాలు వ్యవస్థీకృత నేరాలు

మొదటి పేజీ తరువాయి

అలాంటి ఆదివాసీలను గ్లోబల్ మార్కెట్ తో ముడి పెట్టాలనుకోవడం సరికాదు. అలాంటి జీవనాన్ని ముందుకు తీసుకెళ్లడము మావో యిస్టు సిద్ధాంతాల భాగమే.అయితే మావోయిస్టులో నమ్ముకున్న సిద్ధాంతాల ప్రభావం ... వ్యవస్థలో జరిగినటువంటి నేరాలు, పేదలపై అరాచక ధోరణలపై మండి వ్యతిరేకంగా పుట్టుకొచ్చే పకృతి ప్రక్రియే మావోయిస్టు, నక్సలైట్ గా పరిగణించి... యువత, ప్రభావిత వ్యక్తులు ఆకర్షితులయ్యావారు. వ్యవస్థలో నేరాలకు వ్యతిరేకంగా సమసమాజం కోసం, మార్పు కోసం ప్రణాళికలు వేసుకొని వ్యవస్థకు, సమాజానికి దూరంగా ఉంటూ ఒక రకంగా పరిష్కార మార్గం కనిపెట్టుకునేవాళ్ళు. అడవిలో ఉన్న మావోయిస్టులలో సిద్ధాంతానికి కట్టుబడి అపారమైన నమ్మకంతో కొన్ని మోసాలకు గురైన అవకాశాలు ఉన్నాయి. మావోయిస్టు సిద్ధాంతాన్ని దైవంగా భావించే ఆదివాసీలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం మావోయిస్టులకు కాలం కలిసి రాలేదు. యువత ను ఆకర్షించి బలగాన్ని తయారు చేసుకోవడంలో విఫలం కనిపిస్తోంది. వ్యవస్థీకృత నేరాలపై యుద్ధం చేయాల్సిన మావోయిస్టులు ఇప్పుడు మావోయిస్టు సిద్ధాంతాలపైనే యుద్ధం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. సాధారణంగా పేదరికం నుంచి వచ్చిన యువత విద్య ఆర్థికపరమైన, మానవతా విషయంలో అన్యాయానికి గురైతే... పరిష్కార మార్గంగా మావోయిస్టులుగా, నక్సలైట్స్ గా ఆకర్షితులై ఉండేవాళ్ళు. కానీ ఇప్పుడు ఆర్థిక బలం కోసం పాటుపడాలనే ఆలోచననే పదిలంగా పెట్టుకున్న పరిస్థితి. అడవిలో సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న మావోయిస్టులు అడవి నుంచి పోరాటం కొనసాగిస్తూ ఉంటే... మరో పక్క సిద్ధాంతాలను మోసుకెళ్లాల్సిన కార్యకర్తలు.. ఆర్థిక స్థితిని, సౌకర్యాలను, సంపన్న జీవనాన్ని అనుభవిస్తున్నారు. అనేక పదవుల్లో కొనసాగుతున్నారు. అడవుల్లో నిజమైన నక్సల్స్ పోరాటంతో సతమతమవుతుంటే అర్బన్ నక్సలైట్లుగా చలామణి అవుతున్న కొందరు సిద్ధాంతాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.

అందిపుచ్చుకుంటున్నా ఆధునిక టెక్నాలజీ యుగంలో



మావోయిస్టులు అడవిలోనే ఉంటూ దోపిడీ వ్యవస్థపై యుద్ధం చేయాలని అంటే ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమే. పైగా మావోయిజం బలహీనతను పసిగట్టిన ఆయా ప్రభుత్వాలు లక్ష్యంగా చేసుకుంటున్నారు. మావోయిస్టులుగా చేరిన యువత సరైన దృక్పథంతో ముందుకెళ్ల కపోవడం, సిద్ధాంతంలోని నిలకడతనాన్ని గమనించకపోవడం మావోయిస్టులకు ఎదురుదెబ్బనే చెప్పాలి. మావోయిస్టులు అడవిని వీడి... జనంలోనికి వచ్చి ప్రత్యక్షంగా పోరాటాన్ని ప్రదర్శించినట్లయితే... సిద్ధాంతాన్ని నిలబెట్టుకోవాల్సిన వాళ్ళ వుతారు. మరో మారు యువతకు ఆకర్షితులుగా ఉంటారు. ప్రస్తుతం యువత మావోయిస్టులుగా నక్సలైట్లుగా చలామణి అవ్వాలనే ఉద్దేశంలో ఉండటం లేదు. ఆర్థికంగా సంపాదనను పెంచుకోవాలన్న తపన బలంగా పెట్టుకుంటున్నారు. మానవతా దృక్పథాన్ని సైతం తాకట్టు పెట్టైనా సరే ఆర్థిక నేరానికి దగ్గరవుతున్నారు. సిద్ధాంతానికి ఉన్న బలం వ్యవస్థలోని ఆర్థిక నేరంతో పోటీపడే బలం లేకుండా ఉంది. మరోవైపు కేంద్రం 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని బహిరంగ ప్రకటన చేస్తోంది. ఇప్పటివరకు కొందరిని అనుమానస్పద ఎన్కౌంటర్లతో మట్టుపెట్టినా... అందులో అమాయకమైన ప్రాణాలు ఎన్నో ఉన్నాయి. వాళ్ళేవ్వరూ మావోయిస్టులు కారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం వెనుక ఆంతర్యం మాత్రం మావోయిజం ఏమాత్రం కాదు. ఆదివాసులను అడవికి దూరం చేయాలనే లక్ష్యమే ప్రధమంగా ఉంది. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలకు ఉన్న ధైర్యాన్ని నిర్వీర్యం చేసేలా పన్నాగాలు రచిస్తున్నారు. పేరుకు మాత్రం మావోయిజమే కానీ... అటవీ సంపదను కార్పొరేట్లకు దగ్గర చేసేందుకు ఆదివాసీలను టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను టార్గెట్ చేస్తున్న కేంద్రం.... ఆదివాసీలు, మావోల మధ్య పరోక్ష యుద్ధం చేయిస్తోంది. అనుమానాస్పద ఎన్కౌంటర్లలో ఒకపక్క రాలిపోతుంటే.. మరోపక్క మావోయిస్టు సిద్ధాంతాన్ని నమ్ముకున్న ఆదివాసీలతోనే మావోయిస్టుల జాడను దొరకపట్టే పన్నాగాలను ప్రయోగిస్తోంది. అవసరమైన చోట ఆదివాసీ అమాయకులనే మావోయిస్టులుగా చిత్రీకరిస్తోంది. కేంద్రం నిజమైన లక్ష్యం కార్పొరేట్లకు భూములను కట్టబెట్టి ఇవ్వడం.. దీనికోసం అటవీ ప్రాంత ఏరియాలను లక్ష్యంగా చేసుకొని అక్కడ జీవన విధాన మూలాలు గుర్తించి ఓ అడుగు ముందుకేస్తోంది. అడవిని స్వాధీనం చేసుకుని భూములను కట్టబెట్టాలి అంటే ప్రజానీకాన్ని తరలించాల్సిందే... అలా చేయాలి అంటే మూలమైన మావోయిస్టు సిద్ధాంతాన్ని నిర్వీర్యం చేయాల్సిందే. అందుకే పలు రకాల ఆపరేషన్ల పేరుతో అమాయకులను ఆదివాసీలను టార్గెట్ చేస్తోంది కేంద్రం. మావోయిస్టులు తమ నాణ్యమైన సిద్ధాంతంలోకి చొచ్చుకుచ్చిన నాసిరకపు ఆలోచనలను పసిగట్టి... సిద్ధాంతాన్ని మోసే కార్యకర్తల జీవన విధానాలను గమనించి... స్వయంగా జనంలోకి రావాల్సిందే. ఆర్థిక, వ్యవస్థీకృత నేరాలు, లోపాలపై ప్రత్యక్షంగా పోరాటం చేస్తే ప్రస్తుత యుగంలో మావోయిస్టుల మనుగడ ఉంటుంది. దేశంలో దూసుకునేందుకు వచ్చిన బ్రిటిష్ వాళ్లపై చేసే పోరాటం, కాకతీయ, నిజాం పాలనపై చేసే పోరాటం మాదిరి కేంద్రం పై మావోయిస్టుల ప్రత్యక్ష యుద్ధం చేయాలి. అప్పుడే సమ సమాజంలో యువత, ఇతర వ్యక్తులను తమ వైపు ఆకర్షితులను చేసుకునే ఛాన్స్ ఉంటుంది.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

బుధవారం, డిసెంబరు 03, 2025







# ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ స్థాపనకు భూమి పూజ

ప్రజాభూమి, ధర్మవరం

భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని స్మరించుకుంటూ, ఆయన విగ్రహ స్థాపనకు ధర్మవరంలో భూమి పూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఈ సందర్భంగా బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం ప్రజలు గౌరవంగా స్మరించుకునేలా, ఈ నెల 11వ తేదీన కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వారు తెలిపారు. అటల్ బిహారీ వాజ్పేయి దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్యం బలపరచడానికి చూపిన అసాధారణ సేవలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ విగ్రహ స్థాపన చేపడుతున్నామని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా, ప్రజలు ఆదర్శంగా చూసే నేతల స్మారక నిర్మాణాలకు ఎల్లప్పుడూ సాయపడుతున్నామని కూడా తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# స్నేహపూర్వక పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం

**2 రోజుల పాటు ముంబయిలో జరిగిన 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ -2025లో పలువురు ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర పరిశ్రమను, పర్యాటకాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై ఇన్వెస్టర్లకు దిశానిర్దేశం చేసిన మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి**

**రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని వివరణ**

**ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యటన**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

డిసెంబర్ 1,2 తేదీల్లో ముంబయిలో జరిగిన ప్రతిష్ఠాత్మక 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ -2025 వేదికగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర, పర్యాటక రంగాలను కీలక సాధనాలుగా వినియోగించుకోవాలని రెండో రోజు మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట తమదైన శైలిలో ఇన్వెస్టర్లకు దిశానిర్దేశం చేసి పెట్టుబడులను ఆహ్వానించారు. తీర ప్రాంతాల నుండి సినీ కారిడార్ల వరకు సంబంధించిన అన్ని రంగాలలో భారతదేశ పర్యాటక, సృజనాత్మక ఆర్థికవ్యవస్థలో కొత్త మార్గాన్ని నిర్దేశించిన ఈ సమ్మిట్ లో ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టతనిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను $2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ @2047 ను పంచుకున్నారు. ఈ ప్రణాళికలో కీలకమైన సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ,డీప్ టెక్నాలజీల పాత్రను వివరించారు. ఏపీ టూరిజం కొత్త పాలసీ 2024–29 ద్వారా ఇన్వెస్టర్లకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రత్యేకంగా అక్కడికి వచ్చిన ఇన్వెస్టర్లతో భేటీ అయి వివరించారు. రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం, తిరుపతి, గండికోట, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను వివరించారు.యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్ రంగాలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి, ఏఐ, ఎక్స్ ఆర్ టెక్నాలజీలు మరియు క్లౌడ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టి ఆంధ్రప్రదేశ్‌ను సృజనాత్మక పరిశ్రమల కోసం "ఆంధ్ర వ్యాలీ"గా మారుస్తామని ప్రకటించారు. అదే విధంగా సినిమా షూటింగ్‌ల కోసం అనుమతులను సులభతరం చేసే లక్ష్యంతో కొత్త "సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ" ని త్వరలో తీసుకురానున్నామని, ఈ క్రమంలో సినిమా రంగ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు.రెండో రోజు సమ్మిట్ లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ మరియు స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్ఏ కు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్ మరియు బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్ జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి. రాకేష్ లతో మంత్రి కందుల దుర్గేష్, ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. అదే విధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమా రంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురూ సుదీర్ఘంగా సినిమా రంగం అభివృద్ధిపై చర్చించారు.అనంతరం త్వరలోనే విజయవాడ వచ్చి కలుస్తామని తెలుపగా మంత్రి దుర్గేష్ ఆయనను ఆహ్వానించారు. రెండు రోజుల సమ్మిట్ లో పలువురు ప్రతినిధులు ఏపీలో స్టూడియోల నిర్మాణం చేపట్టాలని ఆసక్తి చూపారని, ప్రత్యేకించి వైజాగ్ లో డిజిటల్ స్టూడియో ల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలిపారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ సినిమా రంగ ఇండస్ట్రీ అభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు రోజుల ముంబయి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి బయలుదేరారు.

# ప్రజలకు చేరువగా సుపరిపాలన..

- ప్రజల చెంతకు జిల్లా యంత్రాంగం.. ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్
- మైలవరం నియోజకవర్గ ప్రజల నుంచి మొత్తం 595 అర్జీల స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రజల వెతలు తీర్చడానికే నియోజకవర్గ స్థాయిలోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తో కలిసి కలెక్టర్ లక్ష్మీశ మైలవరంలోని ఎస్వీ కళ్యాణమండపంలో మంగళవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి తక్షణ పరిష్కారానికి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 595 అర్జీలు వచ్చాయి. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రైస్ కార్డులు, ఉపాధి, పెన్షన్లు తదితరాలతో పాటు వివిధ రెవెన్యూ సేవలకు సంబంధించి కూడా అర్జీలు వచ్చాయి.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలు వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రానవసరం లేకుండా నియోజకవర్గ స్థాయిలోనే తమ సమస్యలు తెలియజేసే అవకాశాన్ని నియోజకవర్గ పీజీఆర్ఎస్ కార్యక్రమాలు కల్పిస్తున్నాయన్నారు. జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ప్రజల చెంతకు వచ్చిందని తెలిపారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించకుండా, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజా క్షేమం, సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని.. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని



వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే పీజీఆర్ఎస్‌తో పాటు స్థానిక సచివాలయాల దృష్టికీ తీసుకురావచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి టి.వి.సతీష్, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను నిజం చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ప్రాథమిక అవసరమని సొంత ఇంటి కలను నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు.నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ఇళ్ల నిర్మాణానికి మంజూరైన పత్రాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగళవారం మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కౌన్సిల్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఒక ప్రాథమిక అవసరమని, పక్కా ఇళ్లు నిర్మించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు, వారికి భద్రత, గౌరవప్రదమైన జీవితం లభిస్తాయని



తెలిపారు. ఈ పథకం కింద సొంత స్థలం కలిగిన అర్హత గల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం మొత్తం రూ. 2.50 లక్షల (రెండున్నర లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని స్పష్టం చేశారు.ఈ రూ. 2.50 లక్షల మొత్తాన్ని ఇళ్ల నిర్మాణం పురోగతి ఆధారంగా పారదర్శకంగా, విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజగోపాల్ వివరించారు. లబ్ధిదారులకు మొదటగా, మంజూరు పత్రం అందుకున్న తర్వాత మరియు పునాది దశలో ఉన్నప్పుడు మొదటి విడత నిధులు విడుదల అవుతాయి. ఆ తర్వాత, నిర్మాణం రూఫ్ లెవల్ (కప్పు) వరకు పూర్తయిన అనంతరం రెండవ విడత, ఇంటి నిర్మాణం పూర్తిగా పూర్తయి, కిటికీలు/తలుపులు బిగించిన అనంతరం మూడవ విడత నిధులు లభిస్తాయి. చివరగా, ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాత, అది పూర్తి నివాసయోగ్యంగా ఉన్నట్టు నిర్ధారించిన అనంతరం నాల్గవ మరియు చివరి విడత నిధులు అందించి, మొత్తం రూ. 2.5 లక్షల సహాయం పూర్తవుతుందని ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూఈ దశలవారీ చెల్లింపు విధానం వలన నిధులు సరైన విధంగా కేవలం నిర్మాణానికి మాత్రమే ఉపయోగపడతాయని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ , కౌన్సిల్ సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి, సంగేపు బుజ్జి బాబు, నకిరికంటి వెంకట్ , తదితర కౌన్సిల్ సభ్యులు,కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, స్థానిక మున్సిపల్ అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎంఏవై లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కౌన్సిలర్ వట్టెం మనోహర్ ఆధ్వర్యంలో వార్డులో కంపచెట్ల తొలగింపు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి



పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఐదో వార్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ ఆధ్వర్యంలో వార్డులు కంపచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ఐదవ వార్డు y y కాలనీ మరియు ఆర్టీసీ కాలనీ లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మరియు వట్టెం సాంబశివ రావు వీధి వద్ద పాత మున్సిపల్ లేఔట్ మట్టి రోడ్డు రాకపోకలకు ఇబ్బందిగా కంప చెట్లు పెరగడంతో, మరియు సిమెంట్ రోడ్డు మార్జిన్లు లోని కంప చెట్లు పెరిగి రోడ్డు రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న సందర్భంలో స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ , మున్సిపల్ ఏఈ ప్రవీణ్ తోకలిసి జెసిబి సహాయంతో కంపచెట్లను తొలగించి శుభ్రం చేయించారు . ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ మాట్లాడుతూ ఇటీవల యాపల వాగు కు వచ్చిన వరదలు కారణంగా చుట్టుపక్కల ప్రాంతాలలోని కాళీ స్థలాల్లో కి వరద నీరు చేరి అవి ఎటు వెళ్లకుండా ఇళ్ల మధ్యలో నిల్వ ఉండి కంపచెట్లు పెరిగి, పాములు విష పురుగులు సంచరించుచున్నాయని అన్నారు. ప్రజలకు ప్రాణహాని ఉన్నదని తమ ప్రాంతంలోని ఖాళీ స్థలాల యజమానులకు మున్సిపల్ అధికారులు కమిషనర్ నోటీసులు జారీ చేసి వారి స్థలములను మెరక చేసుకునే విధంగా చేయగలరని మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ అధికారుల ను కోరారు.

# నేడు "రైతన్న మీకోసం" వారోత్సవాలు

## -రైతుసేవా కేంద్రాల్లో గ్రామసభలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



"రైతన్న మీకోసం" అనే కార్యక్రమం కింద చేపట్టిన ఇంటింటా సర్వేపై బుధవారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సురేంద్రనాయక్ తెలిపారు. రైతుల ఇంటింటా సర్వే గత నెల 24వ తేదీ నుండి ఈనెల రెండవ తేదీ వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో రైతును రాజును చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రస్తుతం ఏం చేస్తోందో, రానున్న 5 ఏళ్లలో ఏం చేయబోతుందోనని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారుల ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. రైతన్న మీకోసం వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం అన్ని రైతు సేవా కేంద్రం పరిధిలో ఉదయం 10.30 గంటలకు గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని రైతన్న మీకోసం వారోత్సవాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.





# విద్యా ఫలాల జాతర.. మెగా పీటీఎం 3.0

- కార్యక్రమ స్ఫూర్తికి అనుగుణంగా పకడ్బందీ ఏర్పాట్లు
- గౌరవ ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులకు సాదర స్వాగతం
- ఈ నెల 5న జరిగే కార్యక్రమం విజయవంతానికి సమష్టిగా కృషిచేయండి
- ప్రోగ్రెస్ రిపోర్టులపై ముఖాముఖి చర్చలు అత్యంత కీలకం
- పాఠశాల, కళాశాల విద్యాశాఖల అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

స్వర్ణాంధ్ర లక్ష్యాలు, విద్యా రంగ సంస్కరణలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా మెగా పీటీఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు) కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా ఈ నెల 5న మెగా పీటీఎం 3.0 జరగనుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.మెగా పీటీఎం 3.0 సన్నద్ధతపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎంఈవోలు, ఇంటర్మీడియెట్ అధికారులతో ప్రత్యక్షంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మెగా పీటీఎం స్ఫూర్తికి అనుగుణంగా కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, అకడమిక్‌గా విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికల (హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు)పై ముఖాముఖి చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడంపై దృష్టిసారించాలన్నారు. పాఠశాలల్లో ఈ ఏడాది కొత్తగా అసెస్‌మెంట్ బుక్‌లెట్‌ను ప్రవేశపెట్టారని, ఇందులో పిల్లలు పరీక్షలు ఎలా రాశారు.. వారు సాధించిన పురోగతి, పొందిన ఫలితాలు ఇవన్నీ ప్రోగ్రెస్ కార్డులో ఉంటాయన్నారు. కేవలం మార్కులే కాకుండా పిల్లల విద్యాభివృద్ధి, శారీరక ఆరోగ్యం, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యత, మేధో సామర్థ్యాలు, సైన్స్ ప్రయోగ సామర్థ్యాలు వంటివన్నీ నమోదై ఉంటాయన్నారు.

చిన్నారుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడంలో తల్లిదండ్రులు ఎలాంటి సహాయసహకారాలు అందించాలనే విషయంపైనా దిశానిర్దేశం చేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు:రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెగా పీటీఎం 3.0కు ఏర్పాట్లు చేయాలని.. గౌరవ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను కార్యక్రమానికి ఆహ్వానించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో దశలవారీగా అమలుచేయాల్సిన కార్యక్రమాలతో పాటు ముఖాముఖి చర్చలు, ఎగ్జిబిషన్స్, తరగతి గదుల సందర్శన, కెరీర్ గైడెన్స్‌తో పాటు మనో వికాసానికి సంబంధించిన వీడియోల ప్రదర్శన తదితరాలకు సంబంధించి కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ ఎం.రజనీకుమారి, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధించండి

## ఏ.పి.ఎం.పి. ఏ. రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరాం యాదవ్ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు

గత ప్రభుత్వాల హయాంలో ఉన్న జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఏ.పి.ఎం.పి.ఏ.) రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఏలూరు జిల్లా కన్వీనర్ మెరుగు మువ్వల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశం లో శ్రీ రామ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రతి రోజు అనేక జీ.ఓ.లను విడుదల చేస్తున్న ప్రభుత్వం, ప్రజలకు ప్రభుత్వంకు వారధిగా నిలుస్తూ సమాజ శ్రేయోభిలాషులైన జర్నలిస్టుల సంక్షేమం లో మాత్రం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ఇవ్వవలసిన అక్రిడేషన్, జర్నలిస్టులో అబద్ధత భావాన్ని పెంచే విధంగా తయారైందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న జర్నలిస్టులకు కొత్తగా అక్రిడిటేషన్ ఇవ్వలేకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యం కు నిదర్శనంగా ఉందన్నారు,మీడియా అక్రిడిటేషన్ జీ.ఓ. ఇచ్చిన ఆరు నెలల తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసి నేటికి ఇవ్వలేక తీవ్ర ఆలస్యం చేస్తూ ఉండటం వల్ల వర్కింగ్ జర్నలిస్టులు అభద్రతా భావానికి గురి అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

తక్షణమే జీవోలో ఉన్న తప్పకుండా సరిచేసి తక్షణమే వర్కింగ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరికీ సులభతరంగా అక్రిడేషన్ మంజురు అయ్యే జీవోలు తగు మార్పు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఉన్న జర్నలిస్టు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ,, సంక్షేమ నిధి తక్షణమే పునరుద్ధదించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డు పరిమితి రెండు లక్షల నుంచి ఇరవై లక్షలకు పెంచాలని శ్రీ రామ్ విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడమే కాక ఇంటి నిర్మాణానికి తగు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు పెన్షన్స్ సౌకర్యం అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వర్కింగ్ మీడియా ప్రతినిధులకు 15,000 పెన్షన్ సౌకర్యాన్ని కలిగించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల మీద, పత్రిక కార్యాలయాల మీద దాడులు జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే మీడియా దాడుల నిరోధక కమిటీని ఏర్పాటు చేయాలని వారు కోరారు. డిసెంబర్ 15 లోపల జర్నలిస్ట్ సంక్షేమ పథకాల పునరుద్ధరణ పై విధాన ప్రకటన రాకపోతే ఏ.పి.ఎం.పి.ఏ. ఉద్యమ బాట పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం.పి. ఏ.జిల్లా కో. కన్వీనర్ లు నాగబోయిన పేర్రాజు,ఎం.జీవన్ ప్రసాద్ మరియు సీనియర్ గౌరవ సలహాదారులు దాసరి రామచందర రావు,నాయకులు ఎర్లీ పోస్ట్ ఎడిటర్ మిల్టన్ మరియు నాయకులు సతీష్,పళ్లెం అబ్రహం, చప్పిడి వాసు,, దాసరి రామచందర్ రావు, టి.నరేష్,పి. సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 3, డిసెంబర్ 2025


## కిడ్నీ వ్యాధిగ్రస్తుడాకు పెన్షన్ పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం**

పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఉప్పలమెట్ట19వ వార్డుకి చెందిన చలమచర్ల బాబీ కొద్దిరోజులుగా కిడ్నీ వ్యాధితో భాధ పడుతున్నాడని డయాలసిస్ తో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని స్థానిక నాయకులు పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే రోషన్ కుమార్‌కి తెలపగా వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా అధికారులకు ఆదేశించగా సంబదిత పేపర్స్ అన్ని తీస్కుని నెల రోజుల్లో పెన్షన్ ఇరవై వేల రూపాయలు శాంక్షన్ చేపించి లబ్ధిదారుడికి ఈరోజు స్థానిక కూటమి నాయకులతో కలిసి అందించడం జరిగింది సమస్య చెప్పిన నెల రోజుల్లోనే పరిస్కారం చూపిన ఎమ్మెల్యే కి పట్టణ అధ్యక్షులకి స్థానిక నాయకులకు లబ్ధిదారుడు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు కంపా రాజేంద్ర వెంపల రాజు కోనేటి చంటి షేక్ రషీద్ సీలం రాంబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి



**ప్రజాభూమిప్రతినిధి-పెదపాడు**

విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించి ఉన్నత ఫలితాలను పొందాలని జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం నోడల్ ఆఫీసర్ డాక్టర్ కోమలి అన్నారు. మంగళవారం పెదపాడు మండలం వట్లూరు లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం నోడల్ ఆఫీసర్ డాక్టర్ కోమలి పాల్గొన్నారు. పిల్లల్లో ఎదురయ్యే మానసిక సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోమలి మాట్లాడుతూ విద్యార్థులలో పరీక్షలు వల్లనా ఎదురు అయ్యే ఆందోళన భయము ఒత్తిడి వంటి సమస్యలు ఎలా ఎదుర్కోవాలి అనే వాటి పై అవగాహనా కల్పించారు. టెలి మానస్ హెల్ప్లైన్ గురించి సమాచారం సమాచారాన్ని విద్యార్థులు అందించారు.విద్యార్థులు కు ఒత్తిడి సమయం లో చేయవలసిన రిలాక్సేషన్ టెక్నిక్స్ ,మెడిటేషన్ వంటి సూచనలు సలహాలు తెలియజేశారు .అనంతరం విద్యర్థినీలతో ముఖాముఖీగ వారి మానసిక సమస్యలకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు . కళాశాల ప్రిన్సిపల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి మాట్లాడుతూ పిల్లలు శారీరిక ఆరోగ్యం తో పాటు మానసిక ఆరోగ్యం ఎంత అవసరమో వివరించారు.రానున్న రోజుల్లో జరిగే పరీక్షలను విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు .ఈ కార్యక్రమం లో సోషల్ వర్కర్ తిరుపతి స్వామి ,వట్లూరు పీహెచ్ ఏఎన్ఎం సుబ్రహ్మణ్యేశ్వరి, ఆశ వర్కర్ నాగ లక్ష్మి, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధిలో భక్తులకు అన్నదానం



**ప్రజా భూమిప్రతినిధి-పెదపాడు**

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అప్పన వీడు గ్రామ వాస్తవ్యులుపొట్లూరి వెంకటేశ్వరరావు దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ధన సహాయ అందించినట్లు దేవస్థాన ఈవో పి.తారకేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

## శాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరికి సన్మానం..

**క్రీడాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం.. కొవ్వాసి జగదీశ్వరి, శాప్ అథారిటీ డైరెక్టర్..**



**ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం**

క్రీడాభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ శాప్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి అన్నారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు తో కలిసి ఏలూరులో క్రీడా మైదానంలో క్రీడా మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించారు. క్రీడ మైదానాలలో క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధిపై ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. స్పోర్ట్స్ చైర్మన్ రవి నాయుడు ఆధ్వర్యంలో క్రీడాకారులకు, క్రీడల అభివృద్ధికి, మైదానాల మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు రచించి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక క్రీడాలపై ప్రత్యేక దృష్టిని పెట్టి, క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొనిరావడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సాప్ డైరెక్టర్లు రవీందర్, సంతోష్, డిఎస్ డిఓ అజీజ్, ఇంజనీరింగ్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పాలకొల్లు టీడ్కో కాలిని జరిగిన

# మహిళ హత్య కేసు ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ప్రజాభూమి క్రైమ్ ప్రతినిధి-పాలకొల్లు**

మంగళవారం ఉదయం పాలకొల్లు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని టీడ్కో గృహ సముదాయాలలో జరిగిన మహిళ దారుణ హత్య సంఘటనా స్థలాన్ని స్వయంగా సందర్శించి, క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మి ఈ సందర్భంగా, ఎస్పీ నేరం జరిగిన ఇంటిని మరియు చుట్టుపక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. కేసు దర్యాప్తులో భాగంగా, సంఘటనా స్థలంలో సేకరించిన వేలిముద్రలు, మృతురాలి గాయాల ఫోరెన్సిక్ నివేదిక, మరియు అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నేర నిరూపణకు అత్యంత కీలకమైన ఫోరెన్సిక్ ఆధారాల సేకరణకు సంబంధించి దర్యాప్తు అధికారులకు ఆయన పలు కీలక సూచనలు చేశారు.హత్యకు గురైన మృతురాలు తాడి రాధ (వయస్సు 36 సం.) గా గుర్తించగా, నిందితుడు ఆమె రెండవ భర్త తాడి సుధాకర్ అని ప్రాథమిక విచారణలో వెల్లడైంది. వీరిద్దరి మధ్య ఏడేళ్లుగా వైవాహిక జీవితం కొనసాగుతోంది. మృతురాలి సోదరుడు, జమ్ము సాయి ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, నిందితుడు మద్యపానం వ్యసనం కలిగి ఉన్నాడని, దీనిని మృతురాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తరచుగా గృహ హింసకు పాల్పడేవాడని తెలిసింది. ఇదే విషయమై 02.12.2025 తెల్లవారుజామున సుమారు 04:30 గంటలకు, వారి మధ్య గొడవ తీవ్రరూపం దాల్చింది. గొడవ తీవ్రరూపం దాల్చడంతో, నిందితుడు సుధాకర్ రాధను -65 అపార్ట్‌మెంట్ యొక్క 4వ అంతస్తు నుండి ఉద్దేశపూర్వకంగా కిందకు తోసివేశాడని ప్రాథమిక విచారణలో ఎస్పీ తెలిపారు. ఈ దారుణ సంఘటనకు మృతురాలి మొదటి వివాహం ద్వారా కలిగిన ఇద్దరు కుమార్తెలు భవ్య మరియు వర్షిత ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారని, వారి వాంగ్మూలాల ఆధారంగా, నిందితుడు సుధాకర్ హత్య జరిగిన వెంటనే సంఘటనా స్థలం నుండి పారిపోయినట్లు నిర్ధారించారు. నిందితుడు సుధాకర్‌ను తక్షణమే అరెస్ట్ చేయడానికి వీలుగా ప్రత్యేక గాలింపు బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ బృందాలు నిందితుడి ఆచూకీ కోసం గాలిస్తున్నాయి. త్వరలోనే నిందితుడిని అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యల కోసం న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మి స్పష్టం చేశారు. ఘటన స్థలం లో డీఎస్పీ శ్రీ వేద , పాలకొల్లు రూరల్ సీఐ ,పాలకొల్లు పట్టణ ఎస్సై ప్రసాద్ ఉన్నారు.

## ఎంపీ పుట్టా మహేష్‌కు లోకేష్ ప్రశంసలు

- నారా లోకేష్ ఢిల్లీ పర్యటన, ఎంపీలతో భేటీ.
- ఉంగుటూరు పి 4 ప్రజావేదిక సభపై ఆరా.
- కేంద్ర మంత్రులతో భేటీలు.
- ఏలూరు ఎంపీకి ప్రత్యేక ప్రశంసలు.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని వివరించి, కేంద్ర సాయాన్ని అభ్యర్థించేందుకు ఢిల్లీ వచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి మంగళవారం ఉదయం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర ఎంపీలు స్వాగతం పలికారు. ఆనంతరం నారా లోకేష్ కూటమి ఎంపీలతో భేటీ అయ్యారు. ఈ భేటీలో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రం దృష్టికి తేవాల్సిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సోమవారం ఉంగుటూరు మండలంలో జరిగిన (పి 4 ) ప్రజావేదిక సభపై ఎంపీను ఆరా తీసిన నారా లోకేష్, మీరు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. సోమవారం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ప్రశంసించిన సంగతి తెలిసిందే. సోమవారం ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ, ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అదేరోజు రాత్రి ఢిల్లీ చేరుకుని మంగళవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పాల్గొంటున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు బరకాలు సరఫరా..



**ప్రజాభూమి ప్రతినిధి - పోలవరం**

పోలవరం మండలం పాత పట్టిసీమ సొసైటీలో మంగళవారం పోలవరం మండలం వ్యవసాయశాఖ అధికారి కె. రాంబాబు ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా బరకాలను అందజేశారు. మండలంలో ఆరు ధాన్యం కేంద్రాలలో రైతులకు ఉచితంగా 120 బరకాలను సరఫరా చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి కె.రాంబాబు అన్నారు. రైతులందరూ ఈ బరకాలను ధాన్యం రాశుల మీద కప్పి, ధాన్యం పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం అమ్మేటప్పుడు తిరిగి సొసైటీలో బరకాలను అందజేయాలని కోరారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండి పంటరాసులను జాగ్రత్తగా చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, పాత పట్టిసీమ సర్పంచ్ సబ్బారపు శ్రీరామచంద్రమూర్తి, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నవోదయ విద్యాలయాల్లో భారీగా ఖాళీలు

- ఏలూరు ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం.
- ఎన్ వి లలో 42 శాతం టీచర్ పోస్టులు ఖాళీ.
- బోధన, విద్యా నాణ్యతపై ప్రభావం.
- ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

రాష్ట్రంలోని 15 నవోదయ విద్యాలయాల్లో 407 ఉపాధ్యాయ పోస్టులకు గాను, 171 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని నవోదయ విద్యాలయాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. దేశంలో ప్రతి జిల్లాలో ఒక నవోదయ విద్యాలయం ఉండాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని, గత ఐదేళ్లలో దేశంలో 28 నూతన నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లోని 26 జిల్లాలకుగాను ఏలూరు సహా 13 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలు ఉన్నాయని మిగిలిన జిల్లాల్లో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. 13 జిల్లాల్లో ఉన్న15 నవోదయ విద్యాలయాల్లో 407 బోధనా సిబ్బంది, 322 బోధనేతర సిబ్బంది పోస్టులు ఉండగా, 171 బోధనా సిబ్బంది (42%), 155 బోధనేతర సిబ్బంది (48%) పోస్టులు ఖాళీలు ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇంత భారీగా ఖాళీలు ఉండిపోవడం విద్యార్థులపై ప్రభావం చూపుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే బోధనకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక ప్రాతిపదికన కాంట్రాక్టు సిబ్బందిని నియమిస్తున్నామని కేంద్ర మంత్రి తెలియచేశారు.

**పాల ధరల నిర్ణయం రాష్ట్రం పరిధిలోనే..**

గిరిజన ప్రాంతాల్లో పాల సేకరణ, పాల ధరలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం ఇస్తూ... పాల రాష్ట్రంలో 1,118 గిరిజన గ్రామాలు సహా అన్ని ప్రాంతాల్లోనూ పాల ధరలను స్థానిక సహకార మరియు ప్రైవేట్ డెయిరీ సంస్థలే నిర్ణయిస్తున్నాయన్నారు. ఉత్పత్తి వ్యయం, మార్కెట్ స్థితిగతులను బట్టి ధరలు నిర్ణయించబడుతున్నాయని, కేంద్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ (డి ఎ హెచ్ డి) వీటిని పర్యవేక్షిస్తోందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## వైస్సార్సీపీ నాయకులకు సిఐడి నోటీసులు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు వైస్సార్ సిపి నాయకులకు సిఐడి నోటీసులు అందజేసింది.2022 టిడ్కో ఇల్లు పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, వైసీపీ నాయకులు తనపై దాడికి పాల్పడినట్లు కేసు పెట్టిన విషయం తెల్సిందే. సిఐ డి నోటీస్ లు తీసుకున్న వారిలో గుణ్ణం నాగబాబు , బండి రమేష్ , చందక సత్తిబాబు ,ఖండవల్లి వాసు , మానుకొండ శ్రీను బాబు ,ఉచ్చుల స్టాలిన్ బాబు , గవర సర్వేశ్వర రావు , కోట రత్నరాజు , లంకే శ్రీను , వున్నారు.విరంతా రోజుకు ఒకరు రాజమండ్రి సిఐ డి ఆఫీస్ కి విచారణ కోసం హాజరువ్వాలి అని సిఐడి కాన్స్టేబుల్ తెలియచేశారు.కాగా ఇప్పటికే మరో నేత, డీసీఎంస్ మాజీ చైర్మన్ ఎడ్ల తాతాజీ కూడా నోటీసు అందుకున్న వారిలో వున్నారు.

## గామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

**-జి ఎస్ డబ్ల్యూ ఎస్ మండల అధికారిణి తెల్లం ఉమ.**



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని గ్రామ సచివాలయ, వార్డు సచివాలయ మండల అధికారిణి తెల్లం ఉమ అన్నారు. బుట్టాయిగూడెం మండల జిఎస్ డబ్ల్యూఎస్ మండల అధికారిణి (డిప్యూటీ ఎంపీడీవో )గా బాధ్యతలు చేపట్టిన తెల్లం ఉమ మంగళ వారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొవ్వూరు డిఎల్పిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై బుట్టాయగూడెం జి ఎస్ డబ్ల్యూ ఎస్ మండల అధికారిణి (డిప్యూటీ ఎంపీడీవో)గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల, ఉన్నతాధికారుల, తోటి సిబ్బంది సహకారంతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని ఉమ చెప్పారు.

# బధిరులకు బాసటగా పరివర్తన్ పాఠశాల స్థాపన




**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

నిరుపేద కుటుంబాలలో వైకల్యం గల పిల్లలు జన్మిస్తే వారికి వైద్యం చేయిచెందుకు ఆర్థిక స్థోమత సహకరించక తల్లితండ్రులు మూగ వేధన అనుభవిస్తుంటారు.అలాంటి వారి భాధలను చూసి జిల్లాలో చెవిటి,మూగ విద్యార్డుల కొరకు ఏలూరు మండలంలోని దొండపాడులో కాకినాడకు చెందిన సూరవరపు పెద్దిరెడ్డి. బధిరులు ఎవరిమీద ఆదరపడకుండా జీవించాలంటే వారికి విద్య ఒక్కటే మార్గమని భావించి దివ్యాంగుల సేవయే పరమావదిగా 2000సం లో పరివర్తన్ పాఠశాలను స్థాపించడం జరిగింది.గత 26 సం లుగా దాదాపు 600 మంది బధిరులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.వారిలో 12 మంది ప్రభుత్వ ఉద్యోగులు గా 164 మంది వివిధ సంస్థలలో ఉద్యోగులు గా జీవనం సాగిస్తున్నారు.ప్రస్తుతం 110 మంది విద్యార్డులకు సేవలు అందించడం జరుగుతుంది.బధిరులకు అందించు సేవలు:1 నుండి 10వ తరగతి వరకు ప్రేత్యేక శిక్షణ పొందిన ఉపాద్యాయులచే విద్యాభోధన చేయడం జరుగుతుంది.పాఠశాలలో ప్రత్యేక గ్రూప్ హియరింగ్ మరియు స్పీచ్ ట్రైనర్ ద్వారా స్పీచ్ థెరపిస్ట్ చే వాయిస్ థెరపీ, ఆర్టిక్యూలేషన్ థెరపీ ద్వారా నత్తిని సవరించడం వాయిస్ ప్రొడక్షన్ మొదలగు వాటికి ప్రతి రోజు థెరపీ ఇవ్వటం జరుగుతుంది, శబ్ధగ్రహణ శిక్షణ ద్వారా శబ్దాలను పరిచయం చేయుట జరుగుతుంది.

అలాగే కంప్యూటర్ విద్య నందు శిక్షణ ఇవ్వడం , క్రీడలనందు, డాన్స్ నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.బాల బాలికలకు ప్రత్యేకంగా ఉచిత వసతి, భోజనం అందించడం జరుగుతుంది. సేవలకు గుర్తింపు: దివ్యాంగులకు అలుపెరగని సేవలు చేస్తున్న సంస్థ కు 2003 సం లో అప్పటి రాష్ట పతి అబ్దుల్ కలామ్ నుంచి జ్ఞాపికను అందుకోవడం జరిగింది. అలాగే 2019 లో రామ్ నాథ్ కోవింద్ నుండి పురస్కారం అందుకోవడం జరిగింది.అలాగే 2017 డిసెంబర్ 3న రాష్ట్ర ఉత్తమ సేవా సంస్థ గా అవార్డ్ అందుకోవడం జరిగింది . 2005 మరియు 2015 సం లో జిల్లాలో ఉత్తమ సేవా సంస్థగా జిల్లా కలెక్టర్ నుండి పురస్కారం అందుకోవడం జరిగింది. అలాగే గత 18 సం లుగా 10వ తరగతి నందు 100% ఉత్తీర్ణత సాదిస్తూ అందరి మన్ననలను పొందడం జరుగుతుంది.అ సంస్థ వారు బధిరుల భాష పై 2011-12 నందు శిక్షణ ఇవ్వడం జరిగింది.అలాగే సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. అలాగే 2018 లో స్పెషల్ ఒలింపిక్ భారత్ నందు రాష్ట స్థాయిలో ప్రధమ బహుమతి సాదించడం జరిగింది.అలాగే ఎంతోమంది ఎమ్మెల్యేలు ,ఎం పి లు ,జిల్లా అధికారులు సంస్థ అందిస్తున్న సేవలను అభినందిచడం జరిగింది .

# డంపింగ్ యార్డులుగా ప్రధాన రహదారులు



- నియోజకవర్గంలో రహదారుల వెంబడి విచ్చలవిడిగా చెత్తాచెదారం
- పచ్చదనం- పరిశుభ్రతకు తూట్లు
- రహదారులపై వ్యర్థ పదార్థాలు- కుక్కలు సైరా విహారం
- చెత్తను అంటించడంతో పొగతో రహదారి చోదకులకు ఆటంకం
- మంత్రి ఇలాకాలో చోద్యం చూస్తున్న అధికారులు

**రామచంద్రపురం/ కాజులూరు , ప్రజాభూమి ప్రతినిధి**

రామచంద్రపురం నియోజవర్గంలో డంపింగ్ యార్డులుగా ప్రధాన రహదారులను పలు చోట్ల పంచాయతీలు ఎంచుకున్నాయి.దీంతో చెత్త చెదారం రహదారులు వెంబడి విచ్చలవిడిగా వాహనాలతో సైతం తరలిస్తూ చేతులు దులుపుకుంటున్న వైనం రహదారి చోదకులను నిత్యం ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు. వివరాల్లోకెళితే రామచంద్రపురం నియోజకవర్గంలో కాజులూరు, కే .గంగవరం రామచంద్రపురం రూరల్, తదితర ప్రాంతాల్లో గ్రామపంచాయతీలు పరిధిలో గల ప్రధాన రహదారులు వెంబడి చెత్తాచెదారాన్ని విచ్చలవిడిగా వేస్తూ రహదారి సోదకులకు నిత్యం అసౌకర్యం కలిగిస్తున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. దీంతో చెత్తాచెదారంతో పాటు మిగిలిన ఆహార పదార్థాలు తదితర వ్యర్థాలు ఇక్కడే తరలించి వేయడంతో కుక్కలు వీటికి అలవాటు పడి చెత్తాచెదానన్ని రహదారులపై తీసుకొచ్చి వదిలివేయడంతో రహదారులను అస్తవ్యస్తంగా తయారు చేస్తున్నాయి, కుక్కలు రహదారులపై స్వైర విహారం చేస్తున్నాయి. అలాగే పేరుకుపోయిన చెత్తని అంటించి వేయడంతో పొగ భారీగా రహదారులపై చేరుకునే రహదారి తహచోధకులకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు. ఈ పొగ కారణంగా రహదారి స్పష్టంగా కనిపించక పలుమార్లు ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దీంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక యజ్ఞంలా చేపట్టిన పచ్చదనం- పరిశుభ్రతకు అప్పట్లో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. కానీ మూడో శనివారం వచ్చినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా చేస్తూ కార్యక్రమాన్ని చేపట్టి మమ అనిపించి చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు సైతం ప్రత్యేక దృష్టి సారించకపోవడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కార్యక్రమం ప్రారంభించిన కొత్తలో ఒకానొక దశలో విధిగా చేపట్టిన కార్యక్రమం, రాను రాను నిర్లక్ష్యానికి గురై కేవలం ఫోటోలుకే పరిమితమై ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యం ప్రధాన రహదారులపై పెంట కుప్పలు దర్శనం ఇవ్వటమే నిదర్శనంగా చెప్పవచ్చు. అలాగే చెత్త చెదరాన్ని వాహనాలపై పలుచోట్ల నుండి రాత్రికి రాత్రి తరలించి వేరే ప్రాంతాల్లో వదిలేయడం కూడా ఇక్కడ చర్చనీయాంశం మారింది. దీన్ని ముఖ్యంగా అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు , తమ ప్రాంతానికి సంబంధం లేని చెత్త చెదరాన్ని ఇక్కడ వదిలేయటం ఎంతవరకు కరెక్ట్ అనే ఆలోచనలో సైతం ప్రజలు ఆగ్రహం వెలుబుచ్చుతున్నారు. ముఖ్యంగా రామచంద్రపురం నియోజకవర్గంలో ద్రాక్షారామ- యానం , కాకినాడ- కోటిపల్లి, రామచంద్రపురం నుండి వయా వెల్ల మీదుగా ఉండూరు ప్రధాన రహదారి వెంబడి చెత్త చెదారం చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ ఒక వైపు ప్రధాన రహదారి మరోవైపు కోరంగి కెనాల్ ఉండడంతో ఈ చెత్త చెదరం కెనాల్ లోకి వెళ్లడం కూడా మీరు కలుషితం అవుతుందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు ముఖ్యంగా కోరంగి కెనాల్ నుండి గొల్లపాలెం బారి రక్షిత మంచి నీరు ప్రాజెక్టు తోపాటు పలుచోట్ల చెరువులకు త్రాగునీరు కోసం నీరు సరఫరా అవుతుంది. ఇలా చెత్త చెదారం కాలువలో కలిస్తే కలుషిత నీరు తాగాల్సి వస్తుందని పలుచోట్ల ప్రజల సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఏదైనా తేడా వచ్చినప్పుడు మాత్రమే స్పందించే అధికారులు సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో అధికారులు సైతం శ్రద్ధ చూపకుండా ఉండటం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.ఇవే రహదారులపై జిల్లా ఉన్నతాధికారులు కూడా నిత్యం ప్రయాణిస్తున్నా వీటిపై శ్రద్ధ చూపకపోవడం విచారకరమే. ఏది ఏమైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇలాకలో ప్రభు త్వం ఒక యజ్ఞంలా తలపెట్టిన పచ్చదనం- పరిశుభ్రతకు తూట్లు పొడుస్తున్న గ్రామీణ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యాన్ని ఇకపై నైనా ఏ స్థాయిలో అదుపు చేయగలరో నియోజక వర్గంలో ప్రజలు వేచి చూడాల్సిందే.

## కిమ్స్ హాస్పిటల్ వడ్డీ సునీల్ ను పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలానికి చెందిన అమలాపురం కిమ్స్ హాస్పిటల్లో బ్రెయిన్ సంబంధిత సమస్యతో బాధపడుతూ, చికిత్స పొందుతున్న అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వడ్డీ సునీల్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ.


## గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలి



**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**

ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో చేరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సిబ్బంది ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఇమ్మానియేల్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో షెరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సిబ్బంది ఎంపీడీవో ఇమ్మానియేల్ ని మర్యాదపూర్వకంగా కలిసి సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ శాతం ప్రజలు మలేరియా టైఫాయిడ్ బారిన పడుతున్నారు, వాటి నివారణ కొరకు షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజలకు టైఫాయిడ్ గురించి గ్రామంలో అవగాహన కలిగిస్తూ టైఫాయిడ్ విష జ్వరాలు గ్రామాల్లో విజృంబించకుండా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలకు షేరింగ్ సేవా సంస్థ సిబ్బంది అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఇమ్మానియేల్ సూచించారు. ఎంపీడీవో షేరింగ్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ వారు గిరిజనులకు ఆరోగ్యం పట్ల సేవలు అందించేందుకు ముందుకు వచ్చినందుకు ఆయన అభినందించారు. ప్రజా ప్రతినిధులు సర్పంచులు ప్రజలు వీరికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. వైద్య అధికారులను షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ఆదేశాల మేరకు ఈ సంస్థకు తమ వైద్య సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం సూపర్వైజర్ ఎం రమేష్ బాబు, మండల కోఆర్డినేటర్ బొర్రామారావు, ఎఫ్ఓలు రేవు దుర్గాప్రసాద్, భూమిక, సుమన్, నాలుగు మండలాల కోఆర్డినేటర్లు మరియు ఎఫ్వోలు స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరగుప్తం మేజర్ డ్రైన్‌కు సంబంధించిన అభివృద్ధి పనులపై నివేదిక సమర్పించాలని



ఆదేశించిన కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

శంకరగుప్తం మేజర్ డ్రైయిన్‌కు సంబంధించి 2006 లో నిర్వహించిన ఆరుగురు సభ్యుల కమిటీ నివేదిక అనంతరం ఆ ప్రకారం జరిగిన అభివృద్ధి పనులను గూర్చి నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ డ్రైనేజీ విభాగ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళ వారం స్థానిక కలెక్ట రేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డ్రైనేజీ జలవనరుల శాఖ ఇంజనీర్లతో శంకర గుప్తం మేజర్ డ్రైయిన్ చింతల మోరీ నుండి 23 కిలోమీటర్ల పొడవునా వైనతేయి నది వరకు ఆరుగురు సభ్యులకు కమిటీ అధ్యయన నివేదికలపై ఇంజనీర్లతో సమీ క్షించారు. మేజర్ డ్రైయిన్ పూడిక తీతకు నోచుకోని కారణంగా సంభవిస్తున్న నష్టాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డ్రైయిన్ కు పిన్ పాయింటెడ్‌గా జరిగిన అధ్యయనం ప్రక్రియపై ఇంజనీర్ల ద్వారా ఆరా తీశారు. డ్రైనేజీ దిగువ భాగం నుండి సముద్రపు ఆటుపోట్ల వల్ల ఏ మేరకు సముద్రపు నీరు కలుషితం కాబడి వరి పంటలు ముంపు కొబ్బరి తోటలు చనిపోవడానికి గల కారణాలను అన్వేషించేందుకు LIDAR సర్వే బృందంతో మరొక దపా సమావేశం ఈనెల 11వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తదనుగుణంగా టైడల్ బ్యాంక్ పర్యావరణ కాలుష్యం డ్రెడ్జింగ్ తదితర అంశాలపై మరింత స్పష్టత రానున్నదన్నారు. నరేగా అనుసంధానంతో అటవీ శాఖ టైడల్ బ్యాంక్ పై మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కుండలేశ్వరం నుండి బీచ్ వెంబడి ఓడరేవరకు టైడల్ బ్యాంకు రోడ్డు నిర్మాణానికి సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయాలని సూచించారు. త్వరలో శంకర్ గుప్తం మేజర్ డ్రెయిన్ అభివృద్ధి అంశాల పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో డ్రైనేజీ విభాగం కార్యనిర్వాకహక ఇంజనీర్ ఎం వి వి కిషోర్, జల వనరుల శాఖ పర్య వేక్షకు ఇంజనీర్ గోపీనాథ్ ఈఈ వెంకటేశ్వరరావు డీఈలు ఏఈలు పాల్గొన్నారు.

## 8వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి




**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

గత నెల 26వ తేదీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ రాజోలు నియోజక వర్గం పర్యటన సందర్భంగా పలువురు నుండి అందిన విజ్ఞాపనలపై పరిష్కార దిశగాచేపట్టిన చర్యల సమగ్ర నివేదికలను ఈ నెల 8వ తేదీ నాటికి సమర్పిం చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అధికారులను ఆదేశించారు. మం గళవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఉపముఖ్య మంత్రి హామీలపై తీసుకుం టున్న చర్యలపై శాఖలు సమస్యల వారీగా ఆమె సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణం గా హామీలన్నింటినీ పరి ష్కరించే దిశగా అధికారు లు ఉన్నత స్థాయి అధి కారులతో సంప్రదించి కృషి చేయాలని సూచించారు. సుమారు 46 విజ్ఞాపనలు అందాయని వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఏవీఎస్ రాజన్, పంచాయ తీరాజ్ ఎస్సీ పులి రామకృష్ణారెడ్డి, డిపిఓ శాంత లక్ష్మి, ఏపీ ఈపీడీసీఎల్ పర్యవే క్షకు ఇంజనీర్ బి రాజేశ్వరి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ ధరించండి



- బరువుతో కాదు, బాధ్యతగా పరిగణించండి
- రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఎస్ఐ నరేష్

**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

ఆలమూరు – ముచ్చట పడి మరి కొత్తగా ఖరీదైన ఫోన్లను కొనుక్కుంటారు వాటికి స్క్రీన్ గార్డులు పగలకుండా ఎంతో అపురూపంగా చూసుకుంటారు. అలాంటిది మన జీవితం విషయానికి వచ్చేసరికి అనేక తప్పిదాలు చేస్తున్నారు. చాలామంది వాహనదారులు హెల్మెట్ తలకు బరువనో, జుట్టు పాడవుతుందనో, వెళ్ళేది తక్కువ దూరమనో నిర్లక్ష్యంతో ధరించడం మానేస్తున్నారని, పోలీసులు విధించే నిబంధనల కోసం కాకుండా తమ ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ ను ధరించాలని, దీనిని బరువుతో కాకుండా బాధ్యతగా పరిగణించాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జీ నరేష్ అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరు తో పాటు జొన్నాడ జాతీయ రహదారిపై హెల్మెట్ ధరించకుండా వెళ్లే వాహనదారులకు అవగాహన కల్పిస్తూ దానివలన జరిగే దుష్ఫలితాలను వివరించారు. పరిమితికి మించి ఆటోపై ప్రయాణికులను ఎక్కించుకునే డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలను నడుపుచున్న భారీ వాహన డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ ఫోన్ అయితే కింద పడి ఏ విధంగా పగులుతుందో అదేవిధంగా హెల్మెట్ ధరించకపోతే మన తల పగిలితే జీవితాన్ని కోల్పోవాల్సిందేని, మనపై ఆధారపడ్డ వాళ్లకు అన్యాయం చేసినట్లేనని రోడ్డు ప్రమాదాల్లో 45 శాతం మంది హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే ఉంటున్నారని అన్నారు. ఇవి ధరించనందు వల్లే మృత్యువాత పడుతున్నారని, హెల్మెట్ వాడితే ఎన్నో రెట్లు రిస్క్ తగ్గుతుందని, హెల్మెట్లను నిబంధనల కోసం కాకుండా మన ప్రాణ రక్షణ కోసం ధరించి బండిని నడిపే వారితోపాటు వెనుక కూర్చునే వారు పెట్టుకోవాలని, హెల్మెట్ పై అవగాహన ఉండటమే కాదు, దీనిని అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. అధిక లోడు, సరైన పత్రాలు లేని వాహనదారులకు, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న డ్రైవర్ల పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రూ. 10వేలు అపరాధ రుసుము విధించారు. ఈ కార్యక్రమంలో హైవే పోలీస్ సేఫ్టీ సిబ్బంది, ఆలమూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి గూటికి చేరిన వైసీపీ కార్యకర్తలు

మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపిలో చేరిక



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ శ్రేణులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఇప్పటికే పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరగా తాజాగా మంగళవారం. కె. గంగవరం గ్రామ సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ వెంకట్రావు, రామచంద్రపురం రూరల్ అన్నయ్య పేట గ్రామం నుంచి వైసీపీలో గత 15 సంవత్సరాలుగా కీలక పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు బొమ్మోత్తుల అబ్బాయి నాయుడుతో పాటు పలువురు ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ సారథ్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన సత్యం సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు.ఈచేరికలు రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగాయి. పార్టీలో చేరిన వారందరినీ మంత్రి సుభాష్, ఆయన సత్యంలు సాదరంగా ఆహ్వానించారు. పార్టీ నాయకులందరినీ కలుపుకొని, టిడిపి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని ఈసందర్భంగా మంత్రి సుభాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోమరిపోతు కథకు బహుమతి ప్రదానం



**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

విద్యార్థులలో సృజనాత్మకతను బయటకు తీసే ప్రయత్నంలో కీ. శే. మామిడిశెట్టి సత్యనారాయణ మూర్తి, వెంకటలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ బండారులంక వారి ఆధ్వర్యంలో రిటైర్ ఆంగ్ల ఉపాధ్యాయులు మరియు కవి, రచయిత బామాశ్రీ నిర్వహించిన సెలయేరు ఈ పత్రిక 2025 కథలు పోటీల్లో కాత్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న మల్లాడి అభిరామ్ రాసిన సోమరిపోతు కథ విజేతగా నిలవటంలో పాటు నగదు బహుమతిని కూడా గెలుసుకున్నందున మంగళవారం అయినవిల్లి మండలం నేదునూరు లో జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన సెలయేరు 6వఆరవ వార్షకోత్సవ సంచిక ఆవిష్కరణ సందర్భంగా జిల్లా విద్యా శాఖాధికారి డా. షేక్ సలీం భాషా చేతుల మీదుగా నగదు బహుమతిని,ప్రశంసాపత్రం మరియు షీల్డ్ ను అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్. అంబ మరియు ఉపాధ్యాయ బృందం మల్లాడి అభిరామ్ ను అభినందించటం జరిగింది.,

## మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 51వ యూనిట్ చైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి సుబ్బారెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా మంగళవారం రామ చంద్రపురం మండలం తోటపేటకి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సత్తి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి సంబంధించిన ప్రతిపాదనను సుబ్బారెడ్డికి జి. వి. రావు వివరించారు. హ్యూమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్‌గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. తన ప్రతిపాదనకు సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. "ఆకలి లేని సమాజం" మన వంతు ప్రయత్నం అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమానికి మోడరన్ శ్రేయోభిలాషుల నుండి విశేష స్పందన వస్తుందని జి.వి.రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయటానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి రావు ధన్యవాదాలు తెలియజేశారు.

## మైనర్లు ద్విచక్ర వాహనాలు లేదా ఆటోలు నడపరాదు



**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**

వాహనదారులు నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మైనర్లు ద్విచక్ర వాహనాలు లేదా ఆటోలు నడపడం అసలు సహించబోమని ఎస్సై సంతోష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటోలు, బైకులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ పత్రాలు, కాలుష్య ధృవీకరణ పత్రం, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు ఒకే కుటుంబాన్ని దెబ్బతీసే స్థాయిలో తీవ్ర విషాదాలకు కారణమవుతున్నాయని గుర్తు చేశారు. ప్రాణాలను పణంగా పెట్టే బదులు నియమాలను పాటించి, సురక్షితంగా జీవించండి అని ఆయన యువతను కోరారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం

- రామాయణం ,మహాభారతం ,మహాభాగవతం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలు.
- ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు.
- భాగవతులకు కళాకారుల పింఛన్ కల్పించాలి : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి.

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవునికి అన్నీ ఉన్నప్పటికీ అశాంతితో అలమటిస్తున్నాడని, అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు ,ఆధ్యాత్మిక సన్నివేశాలు ,ఆధ్యాత్మిక వ్యక్తులతో సమాలోచనలు ప్రశాంతిని కలిగిస్తాయ ని రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మి కవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు . మంగళ వారం అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రం లో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ప్రాంగణం లో భాగవత సప్తాహం కార్యక్రమం జరిగింది. డాక్టర్ తులసి రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, మహా భాగవతం పురాణ ఇతిహాసాలు భారతీయసంస్కృ తి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, సమాజానికి దిక్సూచిగా పనిచేస్తున్నాయని అన్నారు .రామాయ ణం ఒక ఆదర్శ శాస్త్రం కాగా, మహాభారతం ధర్మశా స్త్రం కాగా ,మహా భాగవతం మోక్షశాస్త్రమని తులసి రెడ్డి అన్నారు .శ్రీ మహావిష్ణువు దశావతారాల లీలా గాధ వైభవ వర్ణనే మహా భాగవతం అన్నారు. ప్రహ్లాదుడు ,ధ్రువుడు,ముచికుందుడు , అంబరీష్యు డు ,కుచేలుడు మొదలగు భాగవతుల కథల ద్వారా ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రమే భాగవతం అన్నారు .భాగవతాన్ని భక్తితో చదివినా, విన్నా , మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.కలియుగ ఆరంభంలో గంగా నది తీరాన భాగవత



సప్తాహాన్ని నిర్వహించి అర్జునుని మన వడైన పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి.అదేవిధంగా నార్పల మండల కేంద్రంలో గత వారం రోజులుగా దంతలపల్లి భాగవత భక్త సమా జం ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్య క్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.

భాగవతు లు నిరంతరం భాగవత సప్తాహం కార్యక్రమంలో పాల్గొంటూ ఆధ్యాత్మిక పరిమ ళాలను సమాజంలో ప్రసరింప చేస్తున్నారని ,సమాజంలో శాంతి సుస్థిరి తలను కలిగిస్తు న్నారని, వారిలో చాలామంది ఆర్థిక స్తోమత లేని వారని ,కాబట్టి కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించినట్లే భాగవత కళాకారు లకు కూడా ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భాగవత సప్తాహం కార్యక్రమంలో శ్రీ లక్ష్మీన రసిం హస్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్ర స్వామి, దంతలపల్లి భాగవత సమాజం ఉపాధ్య క్షులు నరేంద్ర నాయుడు, చిన్నబయ్యన్న , నారాయ ణప్ప , దత్త రాజ మునీంద్ర స్వామి,చిన్న సుబ్బ య్య స్వామి, శ్రీనివాస నాయుడు, చంద్రారెడ్డి , పెద్దిరెడ్డి, శివనాగిరెడ్డి ,బాలకృష్ణారెడ్డి ,సాకే శంకర్ బండారు వెంకటేశు, ఐచర్ రమణ ,చిన్నకోట్ల నాగరాజు తదితర భాగవతులు పాల్గొన్నారు.

## ఫసల్ బీమా యోజన పథకంపై అవగాహన కార్యక్రమం : ఏవో కాత్యాయని

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలోని కడవకళ్ళు మరియు చెర్లోపల్లి గ్రామంలో పంటల భీమా పథకం: రబీ 2025-26 ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం మీద మంగళవారం అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన వివిధ పంటలకు భీమా ప్రీమియం చెల్లించాలని రైతులకు తెలియజేశారు. పప్పుశనగ కు - 450/- (1 ఎకరానికి), వేరుశనగ కు - 480/- (1ఎకరానికి), జొన్న - 315/- (1 ఎకరానికి), మొక్కజొన్న - 525/- (1ఎకరానికి) ఈ ప్రకారం గా డిసెంబర్ 15 వ తేదీలోపు ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో చెల్లించాలని రైతులకు తెలియజేశారు మరియు క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు చేసుకునేవారు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి పంట నమోదును చేయించుకోవాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ కాత్యాయని, ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, డివోషనల్ కోఆర్డినేటర్ సి విజయ్ కుమార్ గారు, ఏఐసి మండల కో ఆర్డినేటర్ శ్రీ బాల ప్రసాద్ గారు, ఎంపీఈఓ కె.నాగలింగేశ్వర మరియు రైతులు పాల్గొన్నారు.

## శోభాయ మానంగా.. హనుమాన్ శోభాయాత్ర

ప్రజా భూమి ప్రతినిధి, గుంతకల్లు



అనంతపురం జిల్లా గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం మంగళవారం 'జైశ్రీరామ్', 'ఆంజనేయ స్వామి గోవిందా గోవిందా' అన్న నినాదంతో మార్మోగింది. ఆంజనేయస్వామి మాలధారులు మంగళవారం కసాపురం దేవస్థానంలో స్వామి ఇడుముడి సమర్పిస్తున్న సందర్భంగా ఆలయంలో హనుమద్ వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గుంతకల్లు పట్టణంలోని బళ్ళారి బైపాస్ లో ఉన్న హనుమాన్ సర్కిల్ నుంచి కసాపురం దేవస్థానం వరకు శోభాయాత్ర దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, దేవస్థాన డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈఓ మేడిపల్లి విజయరాజు, ఏఈఓ ఓంకారం వెంకటేశ్వర్లు, ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా సోమవారం సాయంత్రం నుండే దేవస్థానంలో ప్రత్యేక పండుగ వాతావరణం నెలకొంది. మంగళవారం గుంతకల్లు పట్టణం నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్రలో కళాకారుల నృత్యాలు, వివిధ ప్రదర్శనలు ఉన్న ఆకట్టుకున్నాయి. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాషాలనుంచి ఆంజనేయ స్వామి మాలదారులు మంగళవారం స్వామివారికి ఇడుముడి సమర్పించి రాత్రిపూట ఇక్కడే నిద్ర చేయడం ఆనవాయితీ. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ మూడు రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా దేవస్థానానికి చేరుకొని తమ ముడుపులు సమర్పించుకొని, రాత్రివేళ నిద్ర చేసి తమ భక్తులు చాటుకుంటారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ను కలసిన ఆలూరు నియోజకవర్గ బిజెపి నాయకురాలు గుమ్మనూరు కమలమ్మ, ఆలూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి, ఆలూరు:



కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ ను మంగళవారం కర్నూలు లోని ఆయన స్వగృహంలో ఆలూరు నియోజకవర్గం బిజెపి నాయకురాలు గుమ్మనూరు కమలమ్మ, ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకేను అందజేసి శాలువాతో కప్పి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కపిలేశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ, పాల్గొన్నారు..ఈనెల 12 వ తేదీన కర్నూలు పట్టణంలో నూతనంగా ఆవిష్కరించే మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా కలసి చర్చించినట్లు గుమ్మనూరు నారాయణ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్

**పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్**
**7మందికి రూ. 4.77 లక్షల రూపాయల సాయం**

ప్రజాభూమి ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్సలు పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిటాల శ్రీరామ్ అందజేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 7మందికి రూ. 4.77 లక్షల రూపాయల విలువైన చెక్కులను పార్టీ కార్యాలయంలో అందజేశారు. లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు కొన్ని సందర్భాల్లో అందక చాలా మంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి



చంద్రబాబు ఎంతో ఉదారంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎప్పుడు లేని విధంగా చాలామందికి ఈ సాయం అందిందని శ్రీరామ్ తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ సాయం చేస్తున్నట్లు చెప్పారు....

## ధర్మవరంలోని 40 వార్డులలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సిపిఐ నేత ముసుగు మధు

ప్రజా భూమి, ధర్మవరం





ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో నందు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ.. పట్టణంలో 40 వార్డులో ఉన్న సమస్యలను అధికారులకు తెలియజేసే విధంగా ప్రతి వార్డు వెళ్లి ప్రజల సమస్యలు, వీధిలైట్లు కానీ, డ్రైనేజీ సమస్యలు గానీ, రోడ్ల సమస్యలు గానీ మరి ముఖ్యంగా చేనేత కార్మికుల సమస్యలు గురించి కార్మికుల ఆత్మహత్యల గురించి, నేతన్న భరోసా వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. ప్రజలు సమస్యలు తీర్చే విధంగా వారి కోసం నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటం చేస్తుందని చేస్తుందన్నారు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, వెంకటనారాయణ, వెంకటస్వామి, ఆదినారాయణ, శ్రీనివాసులు, తాజుద్దీన్ మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్య - ఆరోగ్యం - పర్యావరణ అంశాలపై అవగాహన

ప్రజాభూమి, వెంపల్లె





విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిశుభ్రత వంటి అంశాలపై గ్రామ ప్రజలకు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అవగాహన కల్పించారు. మంగళ వారం చక్రాయపేట మండలంలోని అంజనేయపురం లో ఎన్ఎస్ఎస్ యూనిట్-5 తరపున ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరంలో గ్రామ అభివృద్ధి, ప్రజా ఆరోగ్యం, విద్యా అవగాహన వంటి అనేక రంగాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం, హెల్త్ అండ్ న్యూట్రిషన్ - హెల్త్ ఈజ్ వెల్త్ అనే అంశంపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం, విద్యావంచితులకు అవగాహన కల్పించే లిటరసీ క్యాంపెయిన్, మాదక ద్రవ్యాలు మరియు మద్యపాన దుర్వినియోగం వల్ల కలిగే హానికారక ప్రభావాలపై అవగాహన, ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడి వద్ద చెట్లు నాటడం మరియు నీటి సంరక్షణ కోసం డ్రిప్ సిస్టమ్ అమరిక, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి అభ్యర్థన మేరకు విద్యార్థుల కోసం అధ్యయనానికి ఉపయోగపడే లెర్నింగ్ ఎయిడ్స్ (డ్రాయింగ్ చార్ట్స్) తయారీ, ఐటిఐ విద్యార్థులకు స్కాలర్షిప్ పథకాలు మొదలైన వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిబిరం ముగింపు సందర్భంగా మధ్యాహ్నం సెషన్లో ఎంఈవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఏ. శ్రీకాంత్ రెడ్డి కృషిని మరియు వారి బృంద సభ్యుల సేవలను ఎంఈవో అధికారి అభినందించారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి అమలు ఎప్పుడో!**

ప్రజాభూమి, వేముల



సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని ఏపి సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసి రెడ్డి అన్నారు. మంగళవారం తులసి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. ఆ హామీల్లో ప్రధానమైన నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ఇంకా అమలు కాలేదని, ఎప్పుడూ అమలవుతుందో! అని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వీటిని జనవరి నుంచేనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని, అబద్ధాలు చెప్పడం మానుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కొండగట్టుపల్లిలో మెగా వైద్య శిబిరం సందడి

**-260 మందికి వైద్య సేవలు**

**క్యాన్సర్ నుంచి కార్డియాలజీ వరకు అన్ని పరీక్షలు ఉచితమే**

ప్రజాభూమి, ముదిగుబ్బ, డిసెంబర్ 2:



ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లిలో సోమవారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం గ్రామంలో ఆరోగ్య వాతావరణం నెలకొల్పింది. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు మేరకు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, బెంగళూరు వైట్ఫీల్డ్కు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 260 మంది వైద్య సలహాలు, పరీక్షలు పొందారు. గ్రామీణ ఆరోగ్యానికి శిబిరాలు ఎంతో అవసరం: హరీష్ బాబు శిబిరాన్ని పరిశీలించేందుకు వచ్చిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ స్థానికులతో మాట్లాడి సేవలపై అభిప్రాయాలు సేకరించారు. 260 మంది ప్రజలు హాజరుకావడం గ్రామాల్లో ఆరోగ్య అవగాహనకు సంకేతమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలను చేరవేయాలన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ లక్ష్యానికి ఇది మరో ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. అవసరం ఉన్న రోగులకు వైదేహి హాస్పిటల్ ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు అందించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇటీవల మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న పలువురిని బెంగళూరుకు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయించిన విషయాన్ని గుర్తుచేశారు.

### అన్ని విభాగాల నిపుణులు ఒకే వేదికపై...

శిబిరంలో క్యాన్సర్, గుండెవ్యాధులు, కిడ్నీ, న్యూరో, గ్యాస్ట్రో, కీళ్ళు-ఎముకలు, ఇఎన్టి విభాగాలకు చెందిన వైద్యులు సేవలందించారు. ఈసీజీ, ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి, ఆర్బిఎస్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అధిక చికిత్స అవసరమయ్యే వారికి డా.ఎన్టిఆర్ ఆరోగ్యసేవ, ఆయుష్మాన్ భారత్ పిఎంజెఏవై పథకాలతో పూర్తిగా ఉచిత చికిత్స లభ్యమవుతుందని అధికారులు తెలిపారు. మహిళల ఆరోగ్యం కాపాడటానికి శిబిరాలు కీలకమని హరీష్ పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి నిపుణ వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో వైదేహి హాస్పిటల్ వైద్య బృందం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 14 వరకు పీఎం ఆవాస్ యోజన జియో ట్యాగింగ్ కు అవకాశం ఉంది

**ఏ ఒక్కరు నష్టపోకుండా టిడిపి నాయకులు చొరవ తీసుకోవాలి**

**ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచన**

ప్రజాభూమి, ధర్మవరం



ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై 2.0) పథకం కింద జియో టాకింగ్ చేయని వారికి డిసెంబర్ 14 వరకు అవకాశం ఉందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచించారు. ఇదే అంశానికి సంబంధించి ధర్మవరం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పీఎం ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసినవారికి, ఇంకా దరఖాస్తు చేయని అర్హులైన లబ్ధిదారులకు డిసెంబర్ 14 వరకు గడువు పొడిగించినట్లు శ్రీరామ్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ పరిధిలోని సచివాలయాల్లో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఇంజినీరింగ్ సిబ్బంది ద్వారా తమ స్థలాల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవడం తప్పనిసరి అన్నది ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు.ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్లకు జియో ట్యాగింగ్ అన్నది తప్పనిసరిగా అవసరమని... జియో ట్యాగింగ్ చేయించుకోకపోతే లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వీటిపై నాయకులు, కార్యకర్తలు నేటి నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుకు ఎలాంటి పత్రాలు అవసరం అలాగే జియో ట్యాగింగ్ కు ఏమి ఉండాలన్నది వారికి తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు నష్టపోకుండా చూడాలని శ్రీరామ్ సూచించారు. 14వ తేదీ వరకు నాయకులు, కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉండి ఈ పథకం పై దృష్టి సారించాలని ఆదేశించారు.

## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద రూ.5.57 లక్షల ఆర్థిక సాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




తపాలా శాఖ ద్వారా బీమా పొందిన వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుం బానికి మంగళవారం తపాలా శాఖ అధికారులు రూ.5.57 లక్షల ఆర్థిక సహాయం అందించారు. రొళ్ళ మండలానికి చెందిన ఎం. శివకుమార్ ఈ ఏడాది జనవరి 23వ తేదీన విద్యుదాఘాతంతో మృతి చెందారు. మృతి చెందిన శివకుమార్ గత 2023 ఏప్రిల్ 20వ తేదీన తపాలా శాఖలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఈ పాలసీ మొత్తం రూ. 5 లక్షలు కాగా అర్ధ సంవత్సరానికి రూ.16,990 ప్రీమియంతో ఉండగా మృతుడు 4 వాయిదాల కింద మొత్తం రూ.67,960 ప్రీమియం మాత్రమే చెల్లించారు. పాలసీలో మృతుడి భార్య మాలతిని నామినీగా నమోదు చేశారు.శివకుమార్ మరణం అనంతరం హిందూపురం తపాలా శాఖ ఈ ఏడాది అక్టోబర్ 14వ తేదీన డెత్ క్లైమ్ను ప్రత్యుత్తరాలు జరిపి కర్నూలు రీజినల్ కార్యాలయానికి గత నెల 25వ తేదీన క్లైమ్ను సర్వీసు చేసి నిర్ణయం అందజేయడం జరిగింది. ఈ మేర బీమా మొత్తం రూ.5,57,663/- మంజూరు కావడంతో నామిని మాలతికి చెక్కును తపాలా శాఖ పోస్టల్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ పోస్ట్ మాస్టర్ శ్రీ మార్కండేయ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పొందడం ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తు, కుటుంబ భద్రత కోసం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మల్లికార్జున, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలి!

**- జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు**

ప్రజాభూమి, రాజంపేట



అన్నమయ్య జిల్లా కేంద్రంగా అన్ని అర్హతలు కలిగిన రాజంపేటను ప్రకటించాలని జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శివరామరాజు మాట్లాడుతూ రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో నేడు బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు రైల్వే విమాన సౌకర్యాలు కలిగినటువంటి మరియు రాజంపేటకు అతి సమీపంలో అన్నమయ్య నడయాడిన తాళ్లపాక గ్రామం ఉంది. అంతేకాకుండా సువిశాలమైన సబ్ కలెక్టర్ కార్యాలయం రాజంపేట పార్లమెంటు కేంద్రం గా ఉన్నటువంటి రాజంపేటను గతంలో పాలకులు వారి స్వార్థం కోసం అశాస్త్రీయంగా వేరే ప్రాంతాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని అన్ని అర్హతలు కలిగినటువంటి రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటిస్తారని ఆకాంక్షిస్తూనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు షబ్బీర్ అహ్మద్, సమ్మెట శివప్రసాద్, మౌలా, శంకర్ రాజు, చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ ఉన్నతికై ఎస్టీయు కృషి అభినందనీయం

## -ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

విద్యారంగ ఉన్నతికి,ఉపాధ్యాయ సంక్షేమానికి ఎస్టీయు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందులలోని ఆయన నివాసంలో ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్షులు సంగమేశ్వర్ రెడ్డి ,ఎస్టీయు పులివెందుల, వేంపల్లి రీజియన్ నాయకులు ఆయనను కలిసి డిసెంబర్ 13 , 14వ తేదీలలో కడప నగరంలో నిర్వహించ నున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు,విద్యా సదస్సు కార్యక్రమాలకు ఆయనను ఆహ్వానించారు.ఈ సందర్భంగా వివిధ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి వారు తీసుకువెళ్లారు.మూల్యాంకన విధానము ప్రశ్న పత్రాల రూపకల్పన లోపభూయిష్టంగా ఉందని రాబోయే విద్యా సంవత్సరం ఈ విధానాన్ని రద్దు చేయాలని ఆయనకు తెలిపారు.



ఎస్ ఎస్ సి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక సెలవు రోజుల్లో మినహాయించేలా మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని బదిలీ చట్టం ద్వారా జూన్ నెలలో బదిలీ అయిన ఉపాధ్యాయుల్లో ఇంకా జిల్లాలో 179 మంది రిలీవ్ కాలేని అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి స్థానంలో విద్యా వాలంటీర్ల నియామ కానికి కృషి చేయాలని ఆయనను వారు కోరారు. కడప నగరంలో డిశంబరు 14 వ తేదీన విద్యాసద స్సు నిర్వహించనున్న నేపథ్యంలో డివిజనల్ లెవెల్ క్రికెట్ పోటీలను 12 లేదా 13వ తేదీల్లో మార్పు చేసేలా చూడాలని ఆయనను కోరారు. ఇందుకు ఎమ్మెల్సీస్పందిస్తూ అకడమిక్ సమస్యల పట్ల ఎస్టియు సూత్రబద్ధ పద్ధతిలో సూచనలు చేస్తుందని అభినందిస్తూ ఎస్టియు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బండి సుధాకర్ రెడ్డి ఎస్ దాదా పీర్ ,అంగడి నాగేంద్ర మహేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, ఆలీ ,మునిబాబు, జనార్దన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ - ప్రిన్సిపాల్ నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె

ఎయిడ్స్ వ్యాధి నివారణపై విధ్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.నాగేంద్ర అన్నారు. మంగళవారం కళాశాల రెడ్ క్రాస్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పోస్టర్, పెయిటింగ్ ప్రజెంటేషన్, రంగోలి పోటిలు నిర్వహించారు. అనంతరం రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.సుధాకర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి, దీని నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే వివిధ రకాల పోటిల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు డా.గంగాధర్, డా.నాగలక్ష్మిదేవి, డా.రామకృష్ణ, అరవింద్, షఫివుద్దీన్, మాధవరావు, రాజారెడ్డి, రేష్మ, పీడీ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# కుర్లి లలితమ్మ నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు

ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల మండలం ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన కుర్లి లలితమ్మ (72 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు మధుసూదన్ రెడ్డి,కోడలు లక్ష్మి తులసి,కుమార్తెలు చంద్రకళ, లక్ష్మీదేవి,తమ్ముడు గంగిరెడ్డి, భాస్కర్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ , స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం కి సమాచారం ఇవ్వడంతో టెక్నీ షియన్ ప్రశాంత్ తో కలిసి మృతురాలి స్వగృహం వెళ్లి పార్ధివ దేహం నుండి కార్నియాలను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం వలన అంధత్వంతో బాధపడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక పోతున్న ఇద్దరు అంధు లకు చూపు ఇచ్చి మరణించిన కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం అంగీకారం తెలిపి నేత్రదానం చేసేందుకు 9966509364 కి సమాచారం ఇవ్వవలసినది గా ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు రవీంద్రారెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



# విద్యాప్రధాత పాలెం దొరస్వామి నాయుడుకు ఘన నివాళి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్థానిక అహోబిలాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల స్థల ప్రధాత, విద్యా ప్రధాత అయిన పాలెం ప్రసాద నాయుడు శత వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి భలే సంఘ అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను ప్రతి ఒక్కరికి అందించాలని తపనతో అహోబిలాపురం లో ఉన్న స్కూలుకు స్థలము ఇచ్చి ,చిన్నగా స్కూలు కట్టించి ఎంతోమందికి విద్యను అందించిన గొప్ప మహానుభావుడు మన నుండి దూరమై 100 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఆయనకు నివాళులర్పించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు, సర్వేశ్వరుడు, బాబు, సాగర్ బాబు, అల్లం చిన్న రంగనాయకులు, బలరామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# శబరిమల దర్శనానికి పయనమైన అయ్యప్ప భక్తులు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలోని అయ్యప్పస్వామి భక్తులు శబరిమల స్వామి దర్శనానికి తరలి వెళ్లారు. సోమవారం అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మండల పూజ అనంతరం అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు దీక్షా సమయం పూర్తయిన వారు స్వామిని దర్శించుకు నేందుకు మంగళవారం బయలుదేరి వెళ్లారు. మరి కొంతమంది స్వాములు సంక్రాంతి మకర జ్యోతిని దర్శించుకునేందుకు వెళ్తారు.స్వాములు శబరిమలై కి వెళ్తూ ఉంటే వారి బంధువులు, స్నేహితులు వారి వద్దకు వెళ్లి పూలమాలలు వేసి తినుబండారాల అందజేసి స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామి శరణాలు పలుకుతూ దర్శనానికి వారు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో తరలి వెళ్లారు. మరి కొంతమంది స్వాములు పాదయాత్రగా శబరిమలకి వెళ్తూ ఉన్నారు. పాదయాత్రగా వెళ్లే స్వాములకు ఆయా గ్రామాలలో ప్రజలు వారికి ఘన స్వాగతం పలుకుతూ వారికి బిక్ష సదుపాయాలు ఏర్పాటు చేస్తూ వారి సేవలో తరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ స్వాములు సంతోషంగా వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరుకుందాం.



# బేస్ బాల్ లో రాష్ట్ర స్థాయిలో భాను కుమార్ కు సిల్వర్ మెడల్

ప్రజాభూమి, పులివెందుల టౌన్

పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండ లం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న భాను కుమార్ రాష్ట్రస్థాయి సిల్వర్ మెడల్ సాధించారు. నవంబరు 29,30, డిసెంబర్ 1 వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరిగిన అండర్ -14 బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో భాను కుమార్ పాల్గొని రాష్ట్ర స్థాయి సిల్వర్ మెడల్ సాధించాడు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం సిల్వర్ మెడల్ రాణించటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి,పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, గ్రామ స్తులుహర్షం వ్యక్తం చేశారు .



# మానవత్వానికి వెలుగునిచ్చే రోజు- అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజా భూమి తొండూరు:

ప్రతి సంవత్సరం డిసెంబర్ 3 ప్రపంచానికి ఒకే మాటను గుర్తు చేస్తుంది ః అవకాశాలు అందరికీ, గౌరవం ప్రతిఒక్కరికీ. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం కేవలం క్యాలెండర్ తేదీ కాదుబీ మన సమాజం ఎంత అభివృద్ధి చెందిందో కొలిచే అద్దం. శారీరకంగా పరిమితులు ఉన్నప్పటికీ, కలల్లో మాత్రం ఎలాంటి అడ్డుకట్టలు ఉండవు. తమ శక్తిని, ప్రతిభను, ధైర్యాన్ని ప్రపంచానికి నిరూపిస్తున్న వికలాంగులు అనేక మంది ఉన్నారు. చూపు లేని సంగీతకారులు స్వరాలతో ప్రపంచాన్ని అలరిస్తున్నారుబీ విని సమస్య ఉన్నవారు చిత్రకళతో భావాలను చెబుతున్నారుబీ వీల్‌చెయిర్‌పై ఉన్న క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై పతకాలు తెచ్చి దేశానికి గౌరవం తీసుకువస్తున్నారు. అన్నారు కదా -అడ్డంకులు శరీరంలో కాదు, మనిషి ఆత్మలో ఉండకూడదు. అయితే సమాజం ఎంతవరకు వారికి తోడ్పడుతోంది? రోడ్లపై ఒక మెట్టు, భవనాల్లో ర్యాంప్ లేకపోవడం, పాఠశాలల్లో సహాయక ఉపాధ్యాయుల కొరత, బస్సుల్లో సౌకర్యాల అభావం. ఇవన్నీ మనం నిర్మించిన అడ్డంకులే. వీటి వల్లే వారు ఎదుర్కొనే ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. అందుకే నిపుణులు చెబుతారు.

వికలాంగత అనేది వ్యక్తిలో ఉన్న దౌర్బల్యం కాదు, సమాజం ఇచ్చే గోడలే అసలు లోపం. ఈ దినోత్సవం ఒక ముఖ్యమైన విలువను గుర్తు చేస్తుంది: వికలాంగులు సహాయం కోసం ఎదురు చూసే వారు కాదు. అవకాశం ఇస్తే వారు ఎగరగలిగేవారు. ప్రభుత్వాలు, సంస్థలు అందుబాటు వాతావరణాన్ని సృష్టించడానికి అడుగులు వేస్తున్నాయి. స్మార్ట్ డివైసులు, స్పర్శలిపి పుస్తకాలు, యాక్సెసిబుల్ రోడ్లు, సమాచారం అందరికీ అందుబాటులో ఉండేలా రూపొందించిన విధానాలు ఇవన్నీ వారికి స్వతంత్రంగా జీవించే మార్గాలు చూపుతున్నాయి. కానీ ఇంకా చేయాల్సింది చాలా ఉందిప్రత్యేకించి మన మనస్తత్వం మార్చుకోవడం. వారిని వికలాంగులుగా చూడటం కాదు, వారు ఏం చేయగలరో చూడటం ముఖ్యం. ఒక చిరునవ్వు, ఒక చేయూత, ఒక సానుకూల మాటుఈ చిన్న చర్యలు వారి జీవితాల్లో పెద్ద మార్పులు తీసుకువచ్చు. సమానత్వం చట్టాలలో ఉండటం సరిపోదుబీ మన హృదయాల్లో ఉండాలి. డిసెంబర్ 3 మనకు ఒక అందమైన నిజాన్ని చెబుతుంది: ప్రతిఒక్కరూ ప్రత్యేకమే. ప్రతిఒక్కరూ సామర్థ్యం కలిగినవారే. ప్రతిఒక్కరూ ఈ ప్రపంచంలో గౌరవంతో నిలబడటానికి అర్హులే.




# పోరుమామిళ్లలోని ప్రభుత్వ హాస్పిటల్ లను ఆకస్మిక

## - తనిఖీ చేసిన బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్లలోని ప్రభుత్వ హాస్పిటల్ ను . సాయంత్రం 6 గంటలకు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా. మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి. స్థానిక సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి. జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్. డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి. మండల ఉపాధ్యక్షులు సి భాష. రాళ్లపల్లి నరసింహులు . చిత్తా గిరిప్రణీత్ రెడ్డి. సి. నారాయణరెడ్డి. రవి రెడ్డి. సురేష్. బాబు. జెకె జెకె. ఇంకా వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా . డ్యూటీ డాక్టర్ తో ను స్టాప్ నర్సులతోనూ అక్కడ పనిచేసే ఆసుపత్రి సిబ్బందితో. హాస్పిటల్ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తరు వాత అక్కడ ఉన్న పేషంట్లను విచారించడం జరిగింది. ఆ తర్వా త హాస్పిటల్‌లోని అన్ని రూములను పరిశీలించడం జరిగింది. మొత్తం 13 మంది డాక్టర్లు ఉండవలసిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పుడు కేవలం నలుగురు మాత్రమే పనిచేస్తున్నారని. గత ప్రభుత్వంలో తొమ్మిది నుంచి 11 మంది వరకు అన్ని విభాగాలకు చెందిన డాక్టర్లు పనిచేస్తూ ఉండే వారిని. ఇప్పుడు డాక్టర్లు లేక ప్రైవేట్ ఆస్పత్రులకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని. హాస్పిటల్లో కాన్పులు కూడా నెలకు రెండు మూడు తప్ప ఎక్కువ జరగడంలేదని. కావున ప్రభుత్వం ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను అన్ని కూడా భర్తీ చేయాలని పేద ప్రజలకు అందుబాటులో వైద్యం ఉండే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఆమె కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





# విద్యార్థులు మేధాసంపత్తి పెంపొందించుకోవాలి

## -: డా. పసుపులేటి శంకర్

ప్రజాభూమి ఒంటిమిట్ట:

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు మేధాసంపత్తిని అభివృద్ధి చేసుకోవాలని శ్రీ పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ సూచించారు. స్థానిక అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఉదయం రాష్ట్ర యువజన సేవా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వ్యక్తిత్వ వికాసం' అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకుంటూ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. వైద్యరంగంలో భారత చరఖా సంహిత ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని వెల్లడించారు కడప విశ్రాంత డిప్యూటీ మెడికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గుణశేఖర్ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని ఎలా పెంపొందించుకోవాలో సూచనలు అందించారు. స్టెప్ సీఈఓ సుబ్బారాయుడు రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు కార్యక్రమంలో స్టెప్ నారాయణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరి, ఎంసీఏ కళాశాల ప్రిన్సిపాల్ సమతా నాయుడు, బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చివరలో వక్తలను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.






# ఘనంగా గీతా జయంతి వేడుకలు

## – శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో భగవద్గీత పారాయణం

ప్రజాభూమి, వేంపల్లె

మూడు రోజుల పాటు జరిగిన గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య మహిళలు భగవద్గీత పారాయణం చేశారు. అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో గణపతి పూజ, అష్టోత్రాలు, భగవద్గీత ఆవిర్భావ కథ శ్రవణం, పారాయణం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ మాట్లాడుతూ మానవులుగా ధర్మాన్ని పాటించి, బాధ, భయం వదిలి సొంత బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు. భగవద్గీత కృష్ణ భగవాన్ బోధించిన జాన గ్రంథమని, హిందువులకు పరమ పవిత్రమైన గ్రంథాలలో ఒకటని అభిప్రాయపడ్డారు. అలాగే భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# పులివెందుల సంక్షేమ హాస్టళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదర్శం కావాలి

**హాస్టళ్ల లో జరుగుతున్న తప్పులు సరిదిద్దుకోవాలి**

**వార్డన్లతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో 22 మంది ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్ల వార్డెన్లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల సంక్షేమ హాస్టల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని వార్డెన్లకు సూచించారు. హాస్టళ్ల లో జరుగుతున్న తప్పులు సరిదిద్దుకోవాలి అని వారికి ఆయనతెలిపారు.విద్యార్థుల సంక్షేమ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు.అన్ని హాస్టళ్లలో వచ్చిన సమస్యలను ఒక్కో వార్డెన్ నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసు కుని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.హాస్టల్ నిర్వహణలో పారదర్శకత, సమయానుసారం ఆహార సరఫరా, అవసరమైన మరమ్మతులపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. కూరగాయలు, గుడ్లు, ఇతర వస్తువులపై నాణ్యత లోపిస్తే ఉపేక్షిం చేది లేదన్నారు.





# పంటలకు భీమా రైతుకు ధీమా

తొండూరు, ప్రజాభూమి:

రబీ 2025-26 పంటల బీమా నమోదు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో, రైతులందరూ గడువు ముగిసే లోగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి ఎమ్ ఎఫ్ బి వై) కింద పంటలకు బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే. రాజు తెలిపారు. మండల పరిధిలోని ఆర్ బి కె లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ .. రబీ సీజన్‌లో వేసిన శనగ, వేరుశనగ, నువ్వులు, మినుము, పెసర, జొన్న, పొద్దుతిరుగుడు మరియు వరి పంటలకు బీమా అందుబాటులో ఉంది. ఇందులో ఎక్కువ పంటల కోసం చివరి తేదీ డిసెంబర్ 15, వరి పంటకు మాత్రం డిసెంబర్ 31, 2025 వరకు అవకాశం ఉంది. రైతుల నుంచి తీసుకునే ప్రీమియం (1.5%): నువ్వులు: రూ.180 / ఎకరా వేరుశనగ: రూ.480 పెసలు: రూ.270 మినుము: రూ.285 జొన్న: రూ.315 పొద్దుతిరుగుడు: రూ.300 శనగ: రూ.480 వరి: రూ.630 (గడువు: డిసెంబర్ 31) రైతులు బీమా కోసం తమకు దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ (సీ ఎస్ సీ) ను సంప్రదించవచ్చు. బ్యాంకు రుణ రైతుల విషయంలో – ప్రీమియం మొత్తాన్ని బ్యాంకు నేరుగా బీమా కంపెనీకి చెల్లిస్తుందని వ్యవసాయ అధికారి తెలిపారు.

అవసరమైన పత్రాలు: ఆధార్ కార్డు. 1బి / పాసుపుస్తకం, పంట నమోదు సర్టిఫికెట్ మొబైల్ నంబర్ , బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ రైతులందరూ తప్పనిసరిగా తాము వేసిన పంటలకు పంట నమోదు సర్టిఫికెట్ తీసుకోవాలని, బీమా అవకాశాన్ని వినియోగించుకొని నష్టాల నుంచి రక్షించుకోవాలని అధికారులు సూచించారు.



# చంద్రగిరి గంగమ్మ జాతరకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు..!

- వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్యంపై ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ఆదేశాలు..
- శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు..
- పార్టీలతో సంబంధం లేకుండా స్థానిక ప్రజలకు విజ్ఞప్తి..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న గంగమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్లపై చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల ప్రభావం ఉన్నందున, ముఖ్యంగా పారిశుద్ధ్యం (శానిటేషన్) మరియు భద్రతా చర్యల్లో ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను, పంచాయతీ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం, ఎమ్మెల్యే సహకారం జాతరకు ముందుగా, నాలుగు గంగమ్మల పిన పెద్దలు/ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాని ని మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.



**పంచాయతీ సిబ్బందికి కీలక ఆదేశాలు:వర్షాలపై ప్రత్యేక దృష్టి..**

సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ, జాతర విజయవంతంలో పంచాయతీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. వర్షాలు పడుతున్నందున, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా సిబ్బంది ఉత్సవాలు జరిగే ప్రాంతాలలో నిరంతర పరిశుభ్రత ఉండేలా చూడాలి. శానిటేషన్ లోపాలు ఎక్కడా లేకుండా, నిత్యం పర్యవేక్షించాలి. జాతర ప్రాంతంలో చెత్త త్వరగా తొలగించి, పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. మురుగు నీరు నిల్వకుండా చూడాలి. ఫాగింగ్ (పొగ) యంత్రాల ద్వారా దోమలు, కీటకాలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు నియంత్రణ చర్యలు చేపట్టాలి. భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని మాత్రమే అందించేలా అధికారులు పర్యవేక్షించాలి.

శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు.. శాంతిభద్రతల విషయంలో కఠిన వైఖరి ఎమ్మెల్యే నాని పోలీసు అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూసుకోవాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడకూడదని, ఎటువంటి అవాంఛనీయ/అల్లరి ఘటనలకు తావు ఇవ్వకుండా పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పార్టీలతో సంబంధం లేకుండా స్థానిక ప్రజలకు విజ్ఞప్తి..**

చివరగా, ఇది మన పట్టణానికి అతి ముఖ్యమైన పండుగ కావున, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు ఉత్సవాల నిర్వహణలో సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. బయట నుంచి వచ్చే భక్తులతో సఖ్యతగా ఉండి, జాతర సవ్యంగా జరిగేందుకు పట్టణవాసులు తమ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు గౌస్ భాష,ప్రవీణ్ కుమార్ రాయల్, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,సక్కురి ధనంజయ రెడ్డి,డిష్ గోపి,గ్రామ పిన్న పెద్దలు పాకాల సతీష్ కుమార్ రెడ్డి,విరూపాక్షి శంకర్ రెడ్డి,మొక్కల రాజారెడ్డి,నామాల శ్రీనివాసులు, రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,లోకేష్ రెడ్డి,ఎల్లయ్య రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ అలర్ట్

### తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ మండలం మొత్తాన్ని పర్యవేక్షణ



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం ధిత్వా తుఫాన్ ప్రభావం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల భద్రత కోసం పరిపాలన యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. వాకాడు తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ స్వయంగా మండలంలోని కీలక ప్రాంతాలను పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. స్వర్ణముఖి నది బ్రిడ్జి పై తహసీల్దార పరిశీలనా..బాలిరెడ్డి పాళెం సమీపంలోని స్వర్ణముఖి నది బ్రిడ్జ్ వద్దకు వెళ్లి వరద నీటి స్థాయి, ప్రవాహం, ప్రమాద అవకాశాలను తహసీల్దార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని ఇక్బాల్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో పరిపాలనా.. తుఫాన్ ప్రభావం ఉన్నంత కాలం ప్రజలు ఆందోళన చెందవద్దని అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తహసీల్దార్ తెలిపారు. అవసరమైతే వెంటనే స్పందించేలా రెస్క్యూ టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వాకాడు ఆర్ఐ అఖిల్ యాదవ్, ప్రజా నాయకుడు మారంరెడ్డి.కిరణ్ కుమార్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల భద్రతనే ప్రాముఖ్యంగా తీసుకొని అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని అధికారులు వివరించారు...

### దిత్వ తుఫాన్ కారణంగా

## భారీ వర్షాలతో పొంగి పొర్లుతున్న వంకలు

### - ఎస్సై హరిప్రసాద్ పర్యవేక్షణ, అధికారులు అలర్ట్



ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

బి.ఎన్. కండ్రిగ మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ మంగళవారం వంకలు, చెరువులు, వాగులు వంకల దగ్గర పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. మండలంలోని అనేక గ్రామాల్లో వర్షపునీరు రోడ్లపైకి వచ్చి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత శాఖలకు సూచించారు. వెస్ట్ వరత్తూరు సచివాలయ పరిధిలో గల కారని గ్రామానికి ఆనుకొని ఉన్న వంకలో ఎగువ నుంచి వరద నీరు వృద్ధుత్తంగా పొంగిపొర్లుతుంది ప్రజలు అవసరమైతే తప్ప బయటకురాకూడదని తెలిపారు. ఆయనతో పాటు రెవెన్యూ సిబ్బంది, సచివాలయ అధికారులు కూడా పాల్గొన్నారు. నీరు ఎక్కువగా ప్రవహిస్తున్న ప్రదేశాల్లో గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ప్రమాదకర వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.సంబంధిత శాఖలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, వర్షాల సమయంలో గ్రామాల్లో తక్షణ స్పందన యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ సూచించారు.



## దిత్వా తుఫాను నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు



ప్రజాభూమిప్రతినిధి – తడ

దిత్వా తుఫాను నేపథ్యంలో తడ మండల పరిధిలోని ఆపాచి కంపెనీ గేట్ దగ్గర, వేండ్లురుపాడు క్వాజ్ వే, కాదలూరు క్వాజ్ వే లను పరిశీలించిన ఎంపీడీఓ ఆయనతో పాటు టీడీపీ నేత సెల్వం, కాదలూరు మాజీ సర్పంచ్ చంద్రయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎఈ ప్రకాష్, ఎపిఓ నాగరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొని అపాచీ కంపెనీ పక్కన ఉన్న గ్రామ ప్రజలకు జాగ్రత్తగా ఉండాలి అని తెలియజేశారు. తుపాన్ దృష్ట్యా కురుస్తున్న భారీ వర్షాల వాగులు కట్టలపై నదిపై,చెరువుల కట్ట పక్కన గాని, రోడ్డుపై వెళ్లే వాహనదారులు తగు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఈదురు గాలులు ఎక్కువగా వీస్తుండటంతో విద్యుత్ వైర్లు,చెట్ల కింద ఉండరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్

### ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉచిత ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణం నందు సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్ ను తిరుపతి గవర్నమెంట్ మెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే వన్ స్టాప్ సెంటర్ ని ఆశ్రయించవచ్చున్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్లేడు, పోలీసు సహాయము, వైద్య సహాయము మరియు షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు.

## సిఐటియు ఆల్ ఇండియా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి



సిఐటియు 18వ అఖిల భారత మహాసభల పోస్టర్ ను యశోద నగర్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. జయ చంద్ర, టి .సుబ్రమణ్యం మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. జనవరి 4వ తేదీ పెద్ద ఎత్తున జరుగుతున్న బహిరంగ సభకు ఉద్యోగ, కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మోడీ పాలనలో కార్మిక హక్కులకు భద్రత లేదని, పోరాడి సాధించుకున్న హక్కులను లేబర్ కోడ్స్ పేరుతో కాలరాస్తున్నాడని విమర్శించారు. దేశంలో ఉన్న 80 కోట్ల కార్మికుల ప్రయోజనాలను పక్కనపెట్టి కార్పోరేట్ల ప్రయోజనాల కోసం, కార్మిక శక్తిని దోచుకోవడానికి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చారని అన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ నియంత పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. అఖిల భారత సిఐటియు మహాసభలలో ఉద్యోగ, కార్మికులు ఎదుకుంటున్న సమస్యలపై చర్చించి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. కనీస వేతనం 26వేలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను, టీటీడీలో పనిచేస్తున్న పదహారువేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టక తప్పదు అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ జి. బాలసుబ్రమణ్యం, పి మునిరాజా, కే వేణుగోపాల్, గండికోట నాగ వెంకటేష్, ఈ ఎస్ కుమార్, కె.గుణశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు ఎన్.డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు డా.కోటేశ్వర బాబు

### -నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల వితరణ



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

భర్తను కోల్పోయి ఇద్దరు చిన్నపిల్లలతో ఆమె విలపిస్తోంది. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబానిది. ఈ పరిస్థితుల్లో ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలోనున్న ఆ కుటుంబానికి ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఎపీడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపల్లి కోటేశ్వరబాబు అపన్నహస్తం అందించి ఆపద్బాంధవుడిగా నిలిచారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో బైపాస్ రోడ్డుకు సమీపంలోని లంకమిట్ట ఎస్టీ కాలనీలో శివయ్యది నిరుపేద కుటుంబం. కూలీ పనుల చేస్తూ జీవనం సాగిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో శివయ్య అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించారు. దీంతో భార్య మునెమ్మ తన ఇద్దరి పిల్లలతో కలిసి దిక్కుతోచని స్థితిలో విలపిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న కోటేశ్వరబాబు సాయం చేయడానికి ముందుకొచ్చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు మంగళవారం వితరణగా అందించారు. ఆ ఇద్దరి పిల్లలతోపాటు ఆమెకు కొత్త బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలకు చదువుకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి వితంతు ఫించను వచ్చేలా చేస్తానని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి చేయూతను అందిండంలో మానవత్వం చూపిన కోటేశ్వరబాబుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బండి కన్నయ్య, శైలజ, గంగయ్య, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కోవనూరు దగ్గర రోడ్డు పై ప్రవహిస్తున్న వరద నీరు



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిరూరల్

తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురవడంతో ఎక్కడికక్కడ వాగులు వంకలు కాలువలు ప్రవాహంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని చోట్ల రోడ్లపై వరద నీరు రావడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగి వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అందులో శ్రీకాళహస్తి నుండి పిచ్చాటూరు వెళ్ళే రహదారి కోవనూరు గ్రామం దగ్గర రోడ్డు పైకి వచ్చిన వరద నీరు రాకపోకల కు అంతరాయం కలిగి వాహనదారులు అటుగా వెళ్లలేని పరిస్థితి.

## స్విమ్స్ పరిశోధక విద్యార్థికి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీలో ఫిజియోథెరపి విభాగం నందు పరిశోధనలు నిర్వహించిన విద్యార్థి డా:మూడే గోవిందు నాయక్ కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్.డి) పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ పరిశోధక విద్యార్థి డా.మూడే గోవిందు నాయక్ కి ఫ్యాకల్టీ ఆఫ్ ఫిజియోథెరపి విభాగం నందు స్ట్రోక్తో ఉన్న విషయాలలో చేతి ఫంక్షన్లో వర్చువల్ రియాలిటీ శిక్షణ యొక్క ప్రభావం యాదృచ్ఛిక కంట్రోల్ ట్రయల్ (ఎఫెక్ట్ ఆఫ్ వర్చువల్ రియాలిటీ ట్రైనింగ్ ఆన్ హ్యాండ్ ఫంక్షన్ ఇన్ సబ్జెక్ట్ విత్ స్ట్రోక్ ఎ రండోమైజ్డ్ కంట్రోల్ ట్రైల్) అనే అంశముపై పరిశోధనను నిర్వహించారు.చీఫ్ గైడ్ – అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి.కుమారి పర్యవేక్షణలో డా.మూడే గోవిందు నాయక్ సమర్పించిన ఈ గ్రంథాన్ని యూనివర్సిటి బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు పరిశీలించి పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. శిల్పా కడియాల అధికారంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి డా.మూడే గోవిందు నాయక్ ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్,డీన్ డా.అలోక్ సచన్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఆర్.ఎం.ఓ. డా. కోటిరెడ్డి వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, అభినందనలు తెలియచేసారు.

## పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి

పోరాటాల ద్వారానే అన్నీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు స్పష్టం చేశారు. మంగళవారం మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిపిఐ పార్టీ సభ్యుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు పి. మహేంద్ర అధ్యక్షతన బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ శిక్షణా తరగతులకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక, కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఆవశ్యమని అన్నారు. కార్మికుల పనిగంటలు తగ్గింపు కోసం అనేక పోరాటాలు చేయడానికి కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక ఉపయోగ పడిందన్నారు 1925 డిసెంబర్ 26వ తేదీన కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్ లో ఆవిర్భవించిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ఎజెండా బ్రిటీష్ పాలకులు భారత దేశాన్ని వదిలి పోవాలని, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం నినాద మిచ్చి పోరాడిందన్నారు . దేశం లో అనేక రాజకీయ పార్టీలు పుట్టుకొస్తున్నాయి అధికారం లేకపోతే కనుమరుగవుతున్నాయి అన్నారు. ప్రాంతీయ పార్టీలు అన్నీ కేవలం అధికారం కోసం పుట్టినవే ప్రజల కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం, కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు కోసం కార్మిక సంఘాల ను ఐక్య పరచి పోరాడేది సిపిఐ అని స్పష్టం చేశారు. ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కె వి రమణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రతి పార్టీ సభ్యులు సైద్ధాంతికంగా రాజకీయంగా ఎదగాలని అందుకు అవసరమైన చైతన్యం కలిగి ఉండాలని, అలాంటి చైతన్యం కావాలంటే మార్క్సిజం ను అధ్యయనం చేయాలని సూచించారు. ఈ శిక్షణా తరగతులు ప్రారంభానికి ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య పార్టీ ఉద్యమ గీతాలను ఆలపించారు. ఈ శిక్షణా తరగతులు లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె రాధాకృష్ణ, జె విశ్వనాథ్, శాఖ కార్యదర్శులు పి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతానికి అబ్జర్వర్ల వ్యూహం

### -బి ఎన్ కండ్రిగలో మండల అధ్యక్షుడి ఎన్నికకు జోష్

ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడి ఎన్నిక నిర్వహణపై పార్టీ అధిష్టానం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి అధిష్టానం నియమించిన నలుగురు అబ్జర్వర్లతో కూడిన బృందం, చామర్తి సురేష్ రాజు, ఎల్ సి రమణారెడ్డి బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, మర్రెడ్డి శ్రీనివాసులు, హాజరై, ఎన్నికల ప్రక్రియ, అభ్యర్థుల ఎంపిక, పార్టీ అంతర్గత సమీకరణలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండలంలోని టిడిపి నాయకులు, క్లస్టర్లు, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశంలో పాల్గొన్నారు . నాయకుల మధ్య అభిప్రాయాల సేకరణతో పాటు రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన చర్యలపై అబ్జర్వర్లు సూచనలు ఇచ్చినట్లు సమాచారం.



# దళితవాడలో.. అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు

### -వర్షానికీ బురదమయంగా రోడ్లు - నరకయాతన..అనక్ష కొత్తపాళెంలో కానరాని 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'?

ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కొత్తపాలెం, నెల్లూరుపల్లి, దళితవాడలో అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు చిన్న వర్షానికీ బురదమయంగా రోడ్లు ఏర్పడి ఉన్నాయి. సైడ్ కాలువలు లేక అవస్థలు పడుతున్న కాలనీ వాసులు, ప్రజలు రోడ్ల పైనే మురుగు లోపించిన పారిశుధ్యం. రోగాల బారిన ప్రజలు. ఎర్రమట్టి రోడ్లయినా వేయండి సారూ..అని కాలనీ వాసుల వేడుకోలు..కోట మండలం కొత్తపాళెం పంచాయతీ పరిధిలోని నెల్లూరుపల్లి దళితవాడ ప్రాంతంలో అంతర్గత రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయి. గతంలో వేసిన గ్రావెల్ రోడ్లు కాలక్రమేణా నామరూపాలు లేకుండా పోయాయి. ప్రస్తుతం మట్టి రోడ్లుగా మారిపోయాయి. ఎం.ఏఇ ముఖ్యంగా చర్చి సమీపంలోని రోడ్లు వర్షం కురిస్తే పూర్తిగా బురదమయం అవుతాయి. పాఠశాలకు, చర్చికి వెళ్లాలన్న వేరే ప్రధాన మార్గం మరీ దారుణంగా ఉంది. ఈ మార్గంలోనే నిత్యం ప్రజలు, రైతు కూలీలు ఈ రోడ్ల గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ప్రాధమిక పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షానికే బురదగా మారి కనీసం నడవడానికి కూడా వీలు కావడం లేదని, పిల్లలు, వృద్ధులు జారిపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సైడ్ కాలువలు రోజుల తరబడి నిల్వ ఉండి కంపు కొడుతోంది. చెత్త సేకరణ కోసం కాలంగా ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. అనారోగ్యాల పాలవుతున్నారు.. అధికారులకు ఎన్ని సార్లు మొర ప్రభుత్వాలు మారుతున్నా ప్రజా ప్రతినిధులు, నాయకులు శాశ్వత నెలలుగా కనీసం తాత్కాలికంగా ఊరటనిచ్చే అభివృద్ధి పనులు, క్రమం తప్పకుండా పారిశుధ్యచర్యలు చేపట్టకపోవడంతో గుర్తొస్తున్నాం. తర్వాత నాయకులు మా కష్టాలను తీర్చడం లేదు. అధికారులు ఐతే ఇటు వైపు కన్నెత్తి చూడరు. మా వాపోతున్నారు..కనీసం ఎర్రమట్టి రోడ్లయినా వేసి పుణ్యం కట్టుకోండి సారూ అంటూ నాయకులు, అధికారులను







లేక మురుగు నీరంతా వీధుల్లోనే రావాల్సిన వాహనం సరిగ్గా రాక కొంత ఈగలు, దోమల దాడులతో తరచూ పెట్టుకున్న ప్రయోజనం లేదు. పనులు చేపట్టడం లేదు. కొన్ని బాధలు వర్ణనాతీతం. ఎన్నికలప్పుడే బాధలు ఎవరికి చెప్పుకోవాలి..అంటూ ప్రాధేయపడుతున్నారు. ఓ ప్రక్క ప్రభుత్వాలు 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' అంటూ..అటు పచ్చదనం ఇటు పరిశుభ్రత పై విస్తృతంగా ప్రచారం చేస్తూ ఆ దిశగా ముందుకెళ్తుంటే ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి తమ ప్రాంతంలో పర్యటించాలని కోరుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు...

# చిట్టమూరు మండల అధికారులు సుడిగాలి పర్యటన

- గిరిజన కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన చిట్టమూరు తాహసిల్దార్ నరేష్
- కాలనీ వాసులకి 3000 రూపాయలు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు పంపిణీ
- చిట్టమూరు మండల ఎంపీడీఓ ఉమామహేశ్వరవు-చిట్టమూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ చిన్న బలరామయ్య



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

దిత్వా తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తూ ఉండడంతో చిట్టమూరు మండల తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ చిన్న బలరామయ్య సుడిగాలి పర్యటన చేశారు. చిట్టమూరు మండల నరేష్ మాట్లాడుతూ. చిట్టమూరు మండల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, దిత్వా తుఫాన్ కారణం గా భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతున్నాయి అని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండలం లోని గుణపాడు రెవెన్యూ పరిధిలో గల మామిడి తోట నందు కాపురం ఉంటున్న ఎస్టీ కుటుంబాలను పరామర్శించి తుఫాన్ పట్ల వాళ్ళకి అవగాహనా కల్పించారు. అవసరం అయితే తప్ప బయటకు రావద్దు అని వారికీ తెలిపారు. రేషన్ సరుకులను డీలర్ ద్వారా అన్ని కుటుంబాలకు అందజేశారు. అనంతరం నిత్యఅవసర సరుకులు,కూరగాయలు అందజేశారు. కుటుంబలకు 3000 రూపాయలు ను ఆర్థిక సహాయం చేసారు. అదేవిధంగా చిట్టమూరు మండల పరిధిలో ఉన్న జంగాలపల్లి వంతెన, గుణపాడు రెవెన్యూ పరిధి లో ఉన్న స్వర్ణముఖి నదిని మండల స్పెషల్ ఆఫీసర్ తో కలసి పరిశీలించారు.వంతెన సమీపంలో ఉన్నటువంటి కాలనీవాసులకు పిల్లలు మరియు పశువులను బహిరంగ ప్రదేశాల నుండి దూరంగా ఉంచండని రైతులు పొలాల్లోకి వెళ్లేటప్పుడు కరెంటు తీగలు పడే అవకాశాలు ఉన్నాయి జాగ్రత్త వహించండని తగు జాగ్రత్తలు తెలియజేసి రేషన్ షాప్ ద్వారా వారికి అందవలసిన నిత్యావసర సరుకులను ముందుగానే పంపిణీచేసారు.



# నగరి, నింద్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి

- ఈ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని చెప్పిన హామీను అమలు పరచాలి
- సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

ప్రజాభూమిప్రతినిధి - నగరి

సిపిఐ పార్టీ ముఖ్యల సమావేశం సిపిఐ పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ పట్టణ నాయకులు భాషా అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో జిల్లాల విభజన సందర్భంగా నగరిని నియోజకవర్గాన్ని రెండు మండలాలను తిరుపతిలో, మూడు మండలాలను చిత్తూరు జిల్లాలో కలపడం జరిగింది. కానీ చిత్తూరు కన్నా తిరుపతి నగరి నియోజకవర్గానికి ప్రజలందరికీ కూడా అనుకూలంగా రవాణా సౌకర్యానికి ఇబ్బంది లేకుండా ఉన్న జిల్లా, గత ప్రభుత్వంలో అనాలోచిత నిర్ణయాలు వలన నగరి నియోజకవర్గాన్ని రెండుగా విభజించడం జరిగింది. అప్పుడే నియోజకవర్గ ప్రజలు వ్యతిరేకించినప్పటికీ అలానే కొనసాగించారు. అప్పట్లో ప్రతిపక్ష నాయకులు ప్రస్తుత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నగరి పర్యటన సందర్భంగా అధికారానికి వచ్చిన వెంటనే నగరి,నింద్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని హామీ ఇవ్వడం జరిగింది అని గుర్తు చేసారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో కూడా ప్రజలు తెలుగుదేశానికి అనుకూలంగా ఓటేసి గెలిపించడం జరిగింది కానీ రాష్ట్ర ప్రభుత్వం వేసినటువంటి మంత్రుల సబ్ కమిటీ అధ్యయనం చేసి జిల్లాలను విభజిస్తామని మండలాలను కూడా పునరాలోచించి జిల్లాకు అందుబాటులోఉండే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటన చేసారు కాని నగిరి, నింద్ర, విజయపురం మండలాలు మాత్రం పూర్తిగా తిరుపతిలో కలుపుతామని అనేక సందర్భాల్లో పత్రికల్లో ప్రకటన రావడం జరిగింది ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలే ముందుకు




రాకపోవడం బాధాకరమని వారు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. నగిరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ కూడా శాసనసభలో మాట్లాడి అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లి తిరుపతి జిల్లాలో కలపాలని ప్రయత్నం చేయడం జరిగింది. కానీ అధిష్టానం మాత్రం నగిరి నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాలను చిత్తూరు జిల్లాలో కొనసాగు తుందని పత్రికల్లో రావడాన్నీ చూసి ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారు నగిరి నింద్ర విజయపురం మండలంలో ఉన్న ప్రజలకు వైద్య పరంగా విద్య పరంగా అన్నింటికీ సౌకర్యంగా ఉన్నటువంటి అతి దగ్గరలో ఉన్న తిరుపతిలో కలపాలని కోరుతున్నారు. అందుకు తగ్గట్టుగా కూటమి ప్రభుత్వం కూడా తిరుపతిలో కలుపుతామని హామీ ఇచ్చారని హామీ ప్రకారం డిమాండ్ చేశారు. ఈరోజు భౌగోళికంగా రవాణా పరంగా తిరుపతికి అనుకూలంగా ఉన్నటువంటి మండలాలు కావున ఎన్నికల ముందుగా ఇచ్చినటువంటి హామీ ప్రకారం నగిరి నింద్ర విజయపురం మండలాలను తిరుపతిలోనే చేర్చాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది దీనిపైన నగిరి లో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు కార్మిక విద్యార్థి యువజన సంఘాలతో సమావేశాలు జరిపి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ నాయకులు భాష మురళి సుబ్రమణ్యం ఏఐటీయూసీ నాయకులు రాజేంద్ర శిరావద్దీన్ యేసయ్య ఆర్ముగం ఎలుమలై తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ పాటించని ఈవో పై చర్యలు తీసుకోవాలి- సిపిఎం

**-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దానరి జనార్ధన్**




ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

సురుటుపల్లి దేవస్థానం ఈవో సత్యవేడు ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ పాటించని కారణంగా ఆమెపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సత్యవేడు శాసనసభ్యులైన కోనేటి ఆదిమూలం ఎన్నికల్లో గెలిచినప్పటికీ సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం ఈవో రాజకీయ కారణాలతో ప్రోటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులు బాధ్యతలను అధికారులు గౌరవించాలని సూచించారు సత్యవేడు నియోజకవర్గంలో అధికార పార్టీలో ఉన్న వర్గ పోరాటాలలో అధికారులు ఒక వర్గానికి కొమ్ముగాస్తు ఎన్నికల్లో గెలిచినటువంటి ఎమ్మెల్యేను అవమానించడం దారుణం అన్నారు. జనరల్ నియోజకవర్గాల్లో ఇలాంటి పరిణామాలు జరిగితే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అధికారులకు బాగా తెలుసన్నారు. దేవస్థానం అధికారి ఎమ్మెల్యే పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జిల్లా స్థాయిలో అధికారులుజోక్యం చేసుకొని ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## చిత్తూరు నగరంలో రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



చిత్తూరు నగరంలో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పర్యవేక్ష ణలో, స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్గదర్శకత్వంలో నగరపాలక కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు పురపాలక శాఖ వేగవంతం చేసింది. దర్గా సర్కిల్ నుండి ఇరువారం వరకు రోడ్డు విస్తరణలో భాగంగా, మంగళవారం పలమనేరు రోడ్డుపై ఉన్న వివిధ రకాల ఆక్రమాలను తొలగించే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో అనధికార నిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది పాల్గొన్నారు.రోడ్డు విస్తరణ పనులను ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తిచేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

### స్విమ్స్ విద్యార్థులకు క్విజ్, చర్చావేదిక పోటీలు

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి.

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, పద్మావతి మహిళా వైద్య కళాశాల, ఫిజియోథెరపి, నర్సింగ్, అల్లైడ్ హెల్త్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాళ్ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీపద్మావతి వైద్య కళాశాలలోని లెక్చర్ గ్యాలరీ-3లో పలు పోటీలు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. ఇందులో అంతరాయాన్ని అధిగమించడం ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం అనే థీమ్‌పై ఎం.బి.బి.ఎస్. విద్యార్థినులకు క్విజ్, చర్చావేదిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. కె.నాగరాజ్, ప్రొఫెసర్ డా. అంజు డి ఆడే, ప్రొఫెసర్ డి.రవిశంకర్ వ్యవహరించారు. కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. జి.విశ్వేశ్వర రావు నోడల్ ఫ్యాకల్టీగా వ్యవహరించారు. ప్రొఫెసర్ డాక్టర్ డిఎస్.సుజిత్ కుమార్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల క్విజ్, డిబేట్ క్లబ్ విద్యార్థుల సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. క్విజ్ పోటీల్లో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం విద్యార్థినులు ఎస్.దీపిక, షేక్ అఫ్రిన్, షేక్ షారిఖా దురీన్ ప్రతిభ కనబరిచి గెలుపొందారు. చర్చావేదిక పోటీల్లో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని హిమాని సింగ్, మొదటి సంవత్సరం విద్యార్థిని సాకె శిరీష విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్యాస్ లీక్ సంఘటనలో త్రుటిలో తప్పిన ప్రమాదం

- గ్యాస్ నిర్వాహకులు నాసిరకం సిలిండర్లను ఇచ్చారు • గ్యాస్ లీక్ అవుతుందయ్యా అని సమాచారం ఇచ్చిన నిర్వాహకులు పట్టించుకోలేదు.
- ఆర్థికంగా నష్టపోయిన గిరిజన కుటుంబీకుడు శీనయ్య • గ్రామస్తులు బిజెపి వైస్ ప్రెసిడెంట్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డికి సమాచారం అందించగా.. స్పందించిన పాపారెడ్డి
- ఫైర్ సిబ్బంది, పాపా రెడ్డి అనుచరులు గ్యాస్ లీక్ కాకుండా నిలుపుదల చేశారు.
- ఆర్థికంగా నష్టపోయిన గిరిజన కుటుంబానికి రెండు నెలలుకు సరిపడా నిత్యవసర సరుకులు బిజెపి వైస్ ప్రెసిడెంట్ పాపారెడ్డి అందించారు.



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని వాలమేడు గిరిజన కాలనీలో మాణికల.సీనయ్య వంట చేసేందుకు సిలిండర్ ఓపెన్ చేయగా గ్యాస్ లీక్ కావడం, మంటలు వెంటనే పొగలు రావడంతో భయపడి బయటికి పరుగులు తీశారు. గ్రామస్తులు తిరుపతి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డికి సమాచారం అందించడంతో తక్షణం స్పందించి ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది, పాపారెడ్డి అనుచరులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని సిలిండర్ నుండి గ్యాస్ లీక్ కాకుండా నిలుపుదల చేశారు. గ్యాస్ నిర్వాహకులు నాసిరకం సిలిండర్లను మాకు ఇవ్వడం వల్లే ఇలా జరిగిందని దేవుడి దయవల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని గ్యాస్ నిర్వహకులకు సమాచారం అందించిన వారు స్పందించలేదని సీనయ్య తెలిపారు. ఈ సంఘటన పై వాలమేడు గ్రామ మాజీ సర్పంచ్ పేట.శ్రీహరి మాట్లాడుతూ..వంట కోసం సిలిండర్ ఓపెన్ చేసి గ్యాస్ వెలిగించడంతో మంటలు వ్యాపించాయని ఈ ప్రమాదంలో ఇంట్లోనే నిత్య అత్యవసర సరుకులు వస్తువులు, బట్టలు, ఐడి ప్రూఫ్, పూర్తిగా కాలిపోయాయన్నారు. ఆర్థికంగా నష్టపోయిన గిరిజన




కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు వెంటనే తిరుపతి జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి బాధిత కుటుంబానికి అందించారు...



## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలి

**– ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలి**

**– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్**



ప్రజాభూమిప్రతినిధి – నగరి

ఆశ వర్కర్స్ యూనియన్ నింద్ర మండల ఆశా వర్కర్స్ సమావేశం యూనియన్ నాయకురాలు దివ్యభారతి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికిముఖ్య అతిథులుగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న ప్రజలని వ్యాధుల పైన అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరంగా అప్రమత్తం చేస్తూ గర్భవతులను, ఇతర కారణాల వలన అనారోగ్యంగా ఉన్నవారిని పర్యవేక్షిస్తూ పనిచేశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరం ఇప్పటికైనా గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశాలు చేయి పోరాటాలకు సంఘీభావం తెలుపుతూ మేము అధికారం వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని చెప్పి అధికారం వచ్చే 18 నెలలు కావస్తున్న ఇంతవరకు ఆశా వేతనాలకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడం బాధాకరం అని అన్నారు. ఆశా వర్కర్లు నిరంతరం ప్రజల్లో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమాలని కింది స్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాము అలాంటి మాకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు సెలవులు కూడా లేవు కావున మాకు మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులకు వర్తించే విధంగా వేతనాలతో కూడిన సెలవు దినాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న లేప్రసి టి బి అలెవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లాసహాయ కార్యదర్శి దివ్యభారతి పి హెచ్ సి నాయకులు సుశీల,నాగమణి ఆశలు పాల్గొన్నారు.

## కేకేసీ లా కళాశాలలో అడ్మిషన్ అవకతవకలు ఉత్కంఠ

- అటెండర్ల చేతిలో అడ్మిషన్ వ్యవహారం - యాజమాన్యం మౌనం ఎందుకు?
- హాస్టల్ ఫీజుల పేరుతో విద్యార్థులపై బలవంతం - స్థానికులకు దూరంగా సీట్లు?
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ధర్నా అడ్మిషన్ పేరుతో డబ్బుల దోపిడీ ఆపాలి.



ప్రజాభూమిప్రతినిధి – నగరి

నగరి నియోజకవర్గం పుత్తూరు మండల పరిధిలోని పరమేశ్వర మంగళంలో ఉన్న కేకేసీ లా కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ పేరుతో జరుగుతున్న అవకతవకలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అకాడమిక్ వ్యవస్థ మొత్తం పక్కనపడి, అడ్మినిస్ట్రేటివ్ అటెండర్లే స్వేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు విద్యార్థుల, తల్లిదండ్రుల వర్గాల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి. యాజమాన్యం లేదా ప్రిన్సిపల్ ఈ వ్యవహారంలో పూర్తిగా కనపడకపోవడం, ఆ అవకతవకలకు మరింత బలం చేకూర్చుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్టల్లో ఉండాల లేనిపక్షంలో అడ్మిషన్ లేదు యాజమాన్యం డిక్టేట్ చేస్తుంది అని ఆరోపణలు వినిపిస్తున్నాయి.కళాశాల హాస్టల్లో ఉంటేనే అడ్మిషన్ ఇస్తామంటూ యాజమాన్యం స్పష్టంగా చెప్పినట్లు బాధితులు చెబుతున్నారు. హాస్టల్ ఫీజు 80,000కి పైగా వసూలవుతుండగా, ఇది విద్యార్థులపై బలవంతపు భారం మోపుతున్నట్లు కనిపిస్తోంది. అడ్మిషన్ కోసమే హాస్టల్లో ఉండాలా? అనే ప్రశ్న ఇప్పుడు పుత్తూరులో ప్రతిధ్వనిస్తోంది. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు తలుపులు మూసి ఇతర రాష్ట్రాలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారా అంటే అవుననే సమాదానము వినిపిస్తుంది స్థానిక విద్యార్థులకు సీట్లు లేవని చెప్పి, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మ్యానేజ్మెంట్ సీట్లు అంటూ లక్షల రూపాయలు వసూలు చేసి సీట్లను అమ్మేస్తున్నారు" అని తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. అడ్మిషన్ల పేరుతో భారీ మొత్తాలు చేతులు మారుతున్నాయన్న అనుమానం గట్టిగా వినిపిస్తోంది.

**కోట్లు గడిస్తున్న యాజమాన్యం – చర్యలు తీసుకోని అధికారులు**

ఈ అడ్మిషన్ వ్యవహారం ద్వారా కళాశాల యాజమాన్యం ప్రతి ఏడాది కోట్ల రూపాయలు గడిస్తున్నారన్న మాట బలంగా వినిపిస్తోంది. అయితే, ఈ అంశంపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా, మూగవేషం వేసుకొని ఉండటం ప్రశ్నలను ఇంకా పెంచుతోంది. అడ్మిషన్ రూల్స్ ఉల్లంఘన, ఫీజుల దోపిడీ, పారదర్శకత లేమి–అన్నీ వెలుగులోకి వస్తున్నా, స్పందన మాత్రం వినిపించడం లేదు. విద్యార్థులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఎపిఎస్సిహెచ్ఈ అలాట్మెంట్ ఆర్డర్లో ?14,000 ఫీజు మాత్రమే ఉండగా, కళాశాల యాజమాన్యం "25,000 వెంటనే చెల్లించాలి లేనిపక్షంలో అడ్మిషన్ లేదు" అని బలవంతం చేస్తోందట. డబ్బులు చెల్లించకపోతే వెళ్లి ఎక్కడైనా చెప్పుకోండి అని బెదిరించారనీ విద్యార్థులు తీవ్రంగా విమర్శించారు.

**విద్యార్థులను బెదిరించి డబ్బుల దోపిడీ కళాశాలను రద్దు చేయాలి –ఏఐఎస్ఎఫ్**

ఈ నేపథ్యంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కళాశాల అవకతవకలను తీవ్రంగా తప్పుపట్టారు. ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు డి. మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయం చేయాలి. కేకేసీ లా కళాశాల యాజమాన్యం డబ్బుల దోపిడీ, బెదిరింపులు, హాస్టల్ బలవంతాలు ఇవన్నీ తీవ్రమైన అక్రమాలు. ఇలాంటి ఆగడాలను అరికట్టాలి. అవసరమైతే కళాశాల అఫిలియేషన్ను రద్దు చేయాలి అని డిమాండ్ చేసారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు కలిసి ఈ వ్యవహా రంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని, యాజమాన్యం దందాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. లా కళాశాల వంటి సంస్థల్లోనే ఈ తరహా అక్రమాలు జరుగుతుంటే, న్యాయ విద్య విలువ ఏమవుతుందన్న ప్రశ్న ప్రజల్లో చర్చనీయాంశమవుతోంది.

## వరదయ్యపాలెం మండలంలో బస్సుపై కూలిన కరెంట్ స్తంభం



ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లాలో వరదయ్యపాలెం మండలంలో మంగళవారం పెను ప్రమాదం తప్పింది. దగ్గరలోని పరిశ్రమలలో ఉద్యోగ రీత్యా కొందరు ఉద్యోగులతో వెంగారెడ్డి కండ్రిగ నుంచి అపాచీ పరిశ్రమకు నిత్యం వెళ్లే ఉద్యోగులుతో ప్రయాణించే ఓ బస్సు బయల్దేరింది. సుమారు 7గంటల ప్రాంతంలో వరదయ్యపాలెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోకి రాగానే హట్టాత్తుగా కరెంట్ స్తంభం విరిగి బస్సుపై పడడంతో అందులోని పరిశ్రమ కు వెళ్లే ఉద్యోగులు అప్రమత్తమై వెంటనే బస్సు నుండి దిగేసి పరుగులు పెట్టారు. సంఘటను గమనించి వెంటనే స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో విద్యత్ ను సకాలంలో సరఫరా నిలిపివేశారు కాగా ప్రమాదంలో ప్రయాణికులకు ఎవరికీ ఏమీ కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు

**-సమావేశంలో పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి -టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి –సత్యవేడు:

టిడిపిలో ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుంది, అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది అని టిడిపి ప్రత్యేక పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మంగళవారం సత్యవేడు బేరిశెట్టి కళ్యాణ మండపంలో టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి సంస్థాగత ఎన్నికలపై కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మారెడ్డి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పార్టీ జెండాలు మోసిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఇటువంటి ట్రాక్ రికార్డు ఉన్న వారిని గుర్తించి పదవులు పొందేలా చూస్తామన్నారు. నాయకులందరూ పార్టీ అధిష్టానం గొడుగు కింద పనిచేయాల్సి ఉందని, అందువల్ల పార్టీపరంగా తీసుకుంటున్న అధిష్టాన నిర్ణయాల ను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. టిడిపి ఎప్పుడూ కూడా సంస్థగతంగా బలమైందన్నారు. క్షేత్రస్థాయిలో స్థాయిలో గ్రామ కమిటీలు మొదలు మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీల వరకు ప్రజాస్వామ్యబద్ధంగా కార్యకర్తల మెజార్టీ అభిప్రాయం మేరకు తుది నిర్ణయాలు ఉంటుందన్నారు. సంస్థాగత ఎన్నికలను సజావుగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో అధిష్టానం నలుగురు పరిశీలకులను నియమించినట్టు తెలిపారు. మరో పరిశీలకులు రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా పరుగులు తీస్తున్నట్టు చెప్పారు. ఆర్థికంగా చతికిలబడిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెడుతున్నట్టు గుర్తు చేశారు. అయితే నేడు ప్రతి విషయంలోనూ జగన్తో పోరాడాల్సి రావడంతో దురదృష్టకరమన్నారు. ఇక్కడ సంస్థ గత ఎన్నికలను సజావుగా పూర్తి చేసుకోవడానికి అందరూ సహకరించాలని కోరారు. మండలంలో 28 పంచాయతీలో కూడా షెడ్యూల్ ప్రకారం పరిశీలకులు పర్యటించే స్థానిక నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలు కూడా తెలుసుకుంటామన్నారు. మీ నాయకులను మీరే ఎన్నుకోండి లేదంటే అధిష్టాన నిర్ణయానికి కట్టుబడాల్సి ఉన్నట్టు ఆయన తేల్చి చెప్పారు.గ్రామ కమిటీ లోను,మండల కమిటీలలోను పోటీ ఏర్పడితే ఐవిఆర్ఎస్ ద్వారా తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. తదనంతరం మరో పరిశీలకులు సురేష్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ పరంగా ఏదైనా సమస్యలు తలెత్తితే రోడ్డుపైకి రాకుండా అంతర్గతంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. టిడిపి పార్టీ ఎప్పుడు కూడా క్రమశిక్షణకు పెట్టింది పేరు అన్నారు. అయితే క్రమశిక్షణను ఉల్లంఘిస్తే మాత్రం ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన కుండ బద్దలు కొట్టారు. ఈ సమావేశంలో మాజీ టిడిపి మండల అధ్యక్షులు పరమశివం, మాజీ ఎంపీపీ మస్తాన్, క్లస్టర్ ఇంచార్జ్ శివ కుమార్ నాయుడు, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, లోకయ్య రెడ్డి, మురళి( చికెన్ చిన్న) సర్పంచులు గోవిందస్వామి, రూబెన్ పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరులో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరులో 104 ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నెలసరి అంటెనేటల్ కేర్, బీపీ, షుగర్ తదితర సాధారణ ఆరోగ్య పరీక్షలు విస్తృతంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని డా. ఆర్. సుకన్య ఆధ్వర్యంలో వైద్య బృందం సమర్థవంతంగా నిర్వహించింది. కార్యక్రమాన్ని పర్యవేక్షించిన సూపర్వైజర్ కృష్ణప్రియ మార్గదర్శకత్వంలో, సిహెచ్ఓ కరిష్మా, ఏఎన్ఎం కుమారి, ఆశా వర్కర్లు టీ. జ్యోతి, ఎస్. జ్యోతి కలిసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. గర్భిణీల ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, సాధారణ వైద్య సలహాలు వంటి సేవలు అందించబడగా, ప్రజలు ఈ కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణ మరింత బలోపేతం అవుతోందని అధికారులు తెలిపారు.

## నందీశ్వరునికి వైభవంగా ప్రదోష పూజలు



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నందీశ్వరునికి ప్రదోష పూజలు వైభవంగా జరిగింది. భక్తులు కానుకలుగా సమర్పించిన పూజా సామాగ్రితో నందీశ్వరుడికి అభిషేకాలు అలంకరణలు జరిగింది. ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు భారీగా తరలివచ్చి ప్రదోష అభిషేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ప్రసాదాలు వినియోగం చేశారు. ఈవో లతా ఏర్పాట్లను పర్యవేక్షించారు

## గండిపడిన ఇసుక తాగేలి చెరువుకి శాశ్వత పరిష్కారం చూపండి

**- రంగయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు**



ప్రజాభూమిప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా, ఏర్పేడు మండలం,ఇసుక తాగేలి చెరువు కలుజుకి ఆనుకుని గండి పడింది అని సమాచారం తెలుసుకున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, వెంకటాద్రి సంఘటనా స్థలానికి చేరుకుని గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో గండిని పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ గత రెండు ఏళ్ళ క్రితమే చెరువుకి గండిపడిన తగిన నీటి మట్టం లేకపోవడంతో ప్రమాదం చోటు చేసుకోలేదని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ ఏడాది చెరువుకి అధిక నీటిమట్టం చేరి కలుజు ప్రవహించడంతో చెరువులోని నీరు గండిద్వారా బయటకి వెళుతున్నది.తాత్కాలికంగా అధికారులు ఇసుక బస్తాలు వేశారు. శాశ్వతంగా గండిపడిన చెరువుకి మరమ్మత్తులు చేయాలని జిల్లా రైతు సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు.

## ముసలిపేడు క్షతగాత్రులను ఆదుకోవాలి తలపా దామోదరం రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ముసిలిపేడు గ్రామం వద్ద గల బతినయ్య కోనకు వెళ్లిన భక్తులు మార్గమధ్యంలో వరద నీరు ఉధృతిగా ప్రవహించడం వల్ల దారి తప్పి వారు అడవి లోనే చిక్కుకుపోయారు వారిని రక్షించి వెనుకకు రప్పిచ్చే ప్రయత్నంలో భాగంగా ఏర్పేడు మండలం తహసీల్దారు, ఎంపీడీవో తో కలిసి తలపా దామోదరంరెడ్డి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భక్తులు అందరూ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షితువారి కుటుంబసభ్యులు ధైర్యంగాఉండాలని, ఎమ్మార్వో, ఎంపీడీవో నిత్యం పర్యవేక్షిస్తు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణయువజన అధ్యక్షులు ఆంటోనీ,అరుణ్,అజిత్ పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ పాటించని ఈవో పై చర్యలు తీసుకోవాలి

**- ఐడిజెఎస్ అధ్యక్షుడు డి కిరణ్**



ప్రజాభూమిప్రతినిధి – సత్యవేడు

సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని సురుటుపల్లి దేవస్థానం ఈవో సత్యవేడు దళిత ఎమ్మెల్యే కు ప్రోటోకాల్ పాటించని కారణంగా ఆమెపై చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఐడిజెఎస్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధి సత్యవేడు శాసనసభ్యులైన కోనేటి ఆదిమూలం ఎన్నికల్లో గెలిచినప్పటికీ సురుటుపల్లి శ్రీపల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం ఈవో రాజకీయ కారణాలతో ప్రోటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులు బాధ్యతలను అధికారులు గౌరవించాలని సూచించారు సత్యవేడు నియోజకవర్గంలో అధికార పార్టీలో ఉన్న వర్గ పోరాటాలలో అధికారులు అగ్రకులస్తులైన ఒక వర్గానికి కొమ్ముగాస్తు ఎన్నికల్లో గెలిచినటువంటి ఎమ్మెల్యేను అవమానించడం దారుణం అన్నారు. ఎస్సీ నియోజకవర్గాల్లో దళిత ఎమ్మెల్యే లకు అన్యాయం జరిగితే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అధికారులకు గుర్తు చేసుకోవాలని ఐ డి జె ఎస్ అధ్యక్షుడు హెచ్చరించారు. దేవస్థానం ఈఓ ఎమ్మెల్యే పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జిల్లాతిరుపతి జిల్లా ఐడిజెఎస్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ కలగజేసుకుని ఈ విషయంపై ఉన్నత అధికారులు, దేవదాయ శాఖ మంత్రి జోక్యం చేసుకొని ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఐడిజెఎస్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## జామియా మసీదు నూతన కమిటీ ఎన్నిక



ప్రజాభూమిప్రతినిధి – నగరి

నగరి మున్సిపాలిటీ పరిధిలో నగరి ప్రకాశం రోడ్ లో ఉన్న జామియా మసీదుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాక్ఫ్ బోర్డు సీఈఓ ఆదేశాల మేరకు మంగళవారం చిత్తూరు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ సమక్షంలో ప్రొసీడింగ్ లెటర్ నూతన కమిటీ సభ్యులకు అందించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులు అధ్యక్షులు సి మజీద్ భాయ్. వైస్ ప్రెసిడెంట్ మస్తాన్ సెక్రటరీ ఎస్. సలీమ్ జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రహీం ట్రెజరర ఎస్ఆర్ఎం రహీం, కమిటీ సభ్యులు చిత్తూరు వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్, నగరి రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ఐ , విఆర్ఓ, పోలీస్ మరియు జమాత్ సమక్షంలో జామియా మక్కా మసీదు యొక్క అటాచ్ ఆస్తులు లికత పూర్వకంగా పంచనామ సేకరించి కమిటీ బాధ్యతలు తీసుకోవడం జరిగినది. న్యాయం వైపు సహకరించిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, నగరి ఆర్డిఓ అనుపమ, నగరి డిఎస్పి మహ్మద్ అజీజ్ కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ తమిన్ భాష. ఏ మహమ్మద్ రఫీ. ఎస్పీ మహమ్మద్ రఫీ. హుస్సేన్. అహ్మద్. జాకీర్ హుస్సేన్. సర్దార్ కమిటీ సభ్యులు, జమాత్ వారు పాల్గొన్నారు.

## బత్తినయ్య కోనకు వెళ్లిన శ్రీకాళహస్తి 22 మంది భక్తులను సురక్షితం

**- గ్రామానికి చేర్చిన ఏర్పేడు తహసిల్దారు, గ్రామస్తులు**



ప్రజాభూమిప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం బత్తినయ్య కోనకు వెళ్లి వరద ఉధృతికి అవతల వైపు ఉన్న శ్రీకాళహస్తి భక్తులు సురక్షితంగా 22 మంది జెసిబి సాయంతో ముసిలిపేడు గ్రామానికి చేరుకున్నారు . ఈ కార్యక్రమం నందు ఏర్పేడు ఎమ్మార్వో భార్గవి, అధికారులు ముసలిపేట గ్రామస్తులు అందరూ కృషి ఫలించిందని చాలా సంతోషించారు. భక్తులను సురక్షితంగా గ్రామానికి తీసుకువచ్చారు. అందుకు భక్తులు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చంద్రబాబు నాయుడు తప్పు చేయలేదు..చేయబోరు

- లిక్కర్, ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్మెంట్ కేసులన్నీ వైసీపీ కక్ష సాధింపుల్లో భాగమే
- చంద్రబాబు నాయుడు ఏ కేసులోనూ పారిపోలేదు. నిజాయతీ నిరూపించుకుంటున్నారు
- జగన్ రెడ్డి తప్పు చేయకపోతే సీబీఐ కేసుల్లో కోర్టు కెళ్లకుండా సాకులూ చెబుతూ 12 ఏళ్లుగా ఎందుకు తప్పించుకుంటున్నాడు
- రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పథకాలు
- దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సూపర్ సిక్స్ పథకాలతో చరిత్ర సృష్టిన్నది ఏపీలోని కూటమి ప్రభుత్వమే
- నిత్యం నోరు పారేసుకుంటున్న వైసీపీ నేతలు చేసిన పాపాలకు ఫలితం అనుభవిస్తున్నారు



ప్రజాభూమి ప్రతినిధి – సర్వేపల్లి

నెల్లూరు జిల్లా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ..జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మా నాయకుడు చంద్రబాబు నాయుడు పై అనేక తప్పుడు కేసులు బనాయించారు. ఫైబర్ నెట్, మద్యం, స్కిల్ డెవలప్మెంట్ తదితర కేసులన్నీ ఆ కోవలోనివే..ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ఆ రోజు మా నాయకుడు పారిపోలేదు. ఫైబర్ నెట్ కేసు అన్యాయమైనదని కోర్టులో రుజువైపోయింది. 2014-19 మధ్య ఏపీలో లిక్కర్ పాలసీ అత్యంత పారదర్శకంగా అమలైంది. దేశంలోని ఏ బ్రాండ్ అయినా అమ్ముకునే స్వేచ్ఛ కంపెనీలకు ఉన్న పరిస్థితి. కొనుగోలు దారులు కూడా తాము కోరుకున్న బ్రాండ్ ఎంచుకునే స్వేచ్ఛ ఉండేది. వైసీపీలో మాదిరిగా జగన్ రెడ్డి బ్యాచ్ చెప్పిన మద్యమే తాగాలి, క్యాష్ మాత్రమే కట్టాలని మేం ఎప్పుడూ చెప్పలేదు. జగన్ రెడ్డి జమానాలో ఒక్క లిక్కర్ విషయంలోనే రూ.3500 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు. లిక్కర్ స్కామ్ పక్కాగా సాక్ష్యాధారాలతో సహా నిరూపణ అయింది అన్నారు. స్థాయిలో కలకలం సృష్టిస్తున్న ఈ కేసు లింకులు వివిధ దేశాల్లో బయట పడుతున్నాయి.. ఎందరో జైళ్లలో ఉన్నారు. అక్రమంగా దోచుకున్న సొత్తును విదేశాలకు పంపి ఏ విధంగా రూపాయలుగా మార్చుకున్నారో నిత్యం పత్రికల్లో చూస్తున్నాం. ఢిల్లీలో రూ.200 కోట్ల కుంభకోణానికే సీఎం, డిప్యుటీ సీఎంతో పాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన ప్రముఖులు నెలల తరబడి జైళ్లలో గడిపారు. జగన్ రెడ్డి హయాంలో జరిగిన రూ.3500 కోట్ల కుంభ కోణానికి ఇంకా ఎంత మంది జైలుకు పోతారో..ఎన్నాళ్లు లోపల ఉంటారో..డిష్టరీలుకి, డిష్టరీలు తమ గుప్పిట్లో పెట్టుకుని అత్యంత నాసిరకమైన మద్యాన్ని తయారు చేశారు. ఆ మద్యాన్ని తాగి 30 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వారి చావులన్నీ వైసీపీ ప్రభుత్వ హత్యలే. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎంతో పారదర్శకంగా లిక్కర్ పాలసీ అమలు చేసిన చంద్రబాబు నాయుడి పై అక్రమ కేసు బనాయించారు. అప్పట్లో టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలతో నష్టపోతున్నామని లిక్కర్ షాపుల యజమానులు మంత్రిగా ఉన్న నా వద్దకు వచ్చి వాపోయారు. అంత పకడ్బందీగా పాలసీ అమలు జరిగితే చంద్రబాబు నాయుడు పై అన్యాయంగా కేసు పెట్టారు. మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అని హైకోర్టు కేసులను కొట్టేసింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గాలు, కక్షసాధింపులకు నెలవుగా మారింది. రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఒక్క కేసునూ నిరూపించలేకపోయారు. స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా సీమెన్స్ కంపెనీ ఆధర్యంలో 2.30 లక్షల మంది వివిధ రంగాల్లో శిక్షణ పొందారు. 40 కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇతర పరికరాలు, రోబోల కోసం ప్రభుత్వం రూ.350 కోట్లు ఖర్చు పెడితే మిగిలిన టెక్నాలజీ తదితర అంశాల్లో సీమెన్స్ కంపెనీ సహకరించింది. సీమెన్స్ కంపెనీ లంచాలచ్చి టెక్నాలజీని స్పాన్సర్ చేస్తుందని వైసీపీ చెబుతుందా.. వైసీపీ ప్రభుత్వ దురాగతాల పై డిజైన్ టెక్ ఎండీ వికాస్ కన్వేల్కర్ మేం పూణేకు వెళ్లినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నారు. అన్యాయంగా రెండు సార్లు జైలుకు పంపారని చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డారని స్మేట్మెంట్ ఇస్తే వదిలేస్తామని బెదిరించారని వాపోయారు. ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ఖర్చుకే శిక్షణ కార్యక్రమాలు చేపడితే అవినీతి జరిగిందనడం దుర్మార్గం. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని రూ.43 వేల కోట్లు జగన్ రెడ్డి అక్రమంగా దోచుకున్నాడని ఆధారాలతో సహా సీబీఐ కేసులు నమోదయ్యాయి. నిర్దోషిననే నమ్మకం ఉంటే జగన్మోహన్ రెడ్డి కోర్టు వాయిదాలకు హాజరై నిరూపించుకోవాలి. అలా కాకుండా 12 ఏళ్ల నాటి ఆ కేసుల్లో వాయిదాలకు దుమ్మా కొట్టి తప్పించుకు తిరుగుతున్నాడు. చిన్నాన్న వివేకానందరెడ్డి హత్య కేసులో తమ్ముడు అవినాష్ రెడ్డిని తప్పించడానికి ఏకంగా సీబీఐని బెదిరించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. టీడీపీ ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా అమలైన లిక్కర్ పాలసీ గురించి మాట్లాడే అర్హత నోరు పారేసుకుంటున్న వైసీపీ నేతలకు లేదు. పచ్చి మోసాలకు పాల్పడిన జగన్ రెడ్డి చేసిన పాపాలకు 13 సీబీఐ కేసులను ఎదుర్కొంటున్నాడు. తెలుగుదేశం పార్టీ క్రమ శిక్షణకు మారు పేరు. అవినీతి మచ్చ లేని నాయకుడు మా చంద్రబాబు నాయుడు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలను విజయవంతంగా అమలు చేస్తోంది. తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు ఖర్చుపెడుతున్నాం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ఒక్కో రైతుకు కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇస్త రాష్ట్ర ష్టభుత్వం రూ.14 వేలు ఇస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందించే స్త్రీ శక్తి పథకం కోసం ఏడాదికి రూ.4 వేల కోట్లు ఖర్చవుతుంది. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే దీపం పథకానికి ఏడాదికి రూ.2600 కోట్లు వెచ్చిస్తున్నాం. సామాజిక పింఛన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు ఖర్చుపెడుతూ.. దేశంలోనే నెంబర్ 1గా నిలుస్తున్నాం. ఏపీలో వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛన్ గా అందిస్తున్నాం. మహారాష్ట్రలో అన్ని కేటగిరిల్లో రూ.1000, కర్ణాటకలో రూ.600 మాత్రమే ఇస్తున్నారు. ఏపీ జనాభాలో 12.85 శాతం మందికి సామాజిక పింఛన్లు అందుతున్నాయి. కర్టాటకలో 10.71 శాతం మందికి, మహారాష్ట్రలో 2.8 శాతం మందికి మాత్రమే పింఛన్ అందిస్తున్నారు. ఏపీలో ఏటా 33 వేల కోట్లు పింఛన్ల కోసం ఖర్చుపెడుతుంటే పెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రలో ఖర్చుపెడుతున్నది రూ.3,841 కోట్లు మాత్రమే. తెలంగాణలో రూ.8,178 కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ.5,160 కోట్లు, కర్ణాటక రూ.4,712 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.2,334 కోట్లు ఖర్చు చేస్తున్నాయి. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీ శక్తి పథకంతో పాటు పింఛన్ల కోసం ఏపీ ఖర్చు చేస్తున్న బడ్జెట్ రూ.58 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రైతులు, మహిళలు, పేదలందరూ సంతోషంగా ఉండటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పీఎం కిసాన్ పథకంలో కేంద్రం ఇస్తున్న రూ.6 వేలకు అదనంగా రూ.14 వేలు కలిపి ఇస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదు. ఈ అంశాలన్నింటిని ప్రస్తుతం జరుగుతున్న శిక్షణ తరగుతుల్లో మా కేడర్ కు వివరిస్తున్నాం. 1983లో ఎన్టీఆర్ హయాం నుంచి కార్యకర్తలు, నాయకులకు శిక్షణ ఇచ్చే సంప్రదాయం మా పార్టీలో కొనసాగుతోంది. మేం కూడా ఇలా శిక్షణ శిబిరాల్లో పలు అంశాలను నేర్చుకున్న వాళ్లమే అని అన్నారు...

# పథకాన్ని పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి- తిరుపతి ఎంపీ గురుమూర్తి



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి

ఆంధ్రప్రదేశ్లో జాతీయ పశు సంపద అభివృద్ధి మిషన్ అమలు స్థితిగతులు, తిరుపతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న ప్రయోజనాలపై లోక్సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సమాధానం ఇచ్చారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్కు మొత్తం రూ.113.06 కోట్ల నిధులు కేటాయించగా, అందులో రూ.53.53 కోట్ల నిధులు రాష్ట్రానికి విడుదలైనట్లు ఆయన తెలిపారు. తిరుపతి జిల్లాకు ప్రత్యేకంగా రూ.5.27 కోట్ల నిధులు కేటాయించబడినట్లు సమాధానంలో పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో పథకం అమలు వివరాలను వెల్లడిస్తూ జిల్లాలో 15,553 పశువులకు బీమా చేసి రూ.2.89 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే రైతులకు 1,463 పశుగ్రాసం మిని కిట్లు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. పశుసంవర్ధక రంగంలో స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి అందించే కార్యక్రమంలో భాగంగా 62 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తంగా తిరుపతి జిల్లాలో రూ.5.89 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని మంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రయోజనాల విషయానికొస్తే, తిరుపతి జిల్లాలో జాతీయ పశు సంపద అభివృద్ధి మిషన్ కింద 36 మంది ఎస్సీలు, 29 మంది ఎస్టీలు నేరుగా లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 1,094 మంది ఎస్సీ రైతులు, 118 మంది ఎస్టీ రైతులు పరోక్షంగా ఈ పథకం కింద ప్రయోజనం పొందినట్లు వివరించారు. ఈ పథకంలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ కోటా లేకపోయినా, రాష్ట్రాలు తమ షెడ్యూల్డ్ కుల, గిరిజన సబ్ ప్లాన్ నిధులను వినియోగించి ఈ వర్గాలకు మరిన్ని ప్రయోజనాలు అందించవచ్చని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఈ సమాదనం పై ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ ఈ పథకాన్ని మళ్ళీ పునరుద్ధరిస్తూ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి సబ్ ప్లాన్ నిధుల నుండి కాకుండా ఈ పథకంలోనే ప్రత్యేకంగా నిర్దిష్ట నిధులు కేటాయించే విధానాన్ని ప్రవేశపెడితే అనేక మంది పాడి రైతులకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందని ఎంపీ గురుమూర్తి కేంద్ర మంత్రికి లేఖ రాశారు. ఎస్సీ, ఎస్టీ రైతులు పశు సంపద రంగంలో ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ప్రత్యేక జోక్యం చేసుకోవాలని ఆ లేఖలో కోరారు. పథకం అమలు నిలిచిపోవడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపీ లేఖలో వివరించారు. ముఖ్యంగా పశు పోషణపై ఆధారపడిన ఎస్సీ, ఎస్టీ, సన్నకారు రైతులు, మహిళలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం నిలిచిపోవడంతో రైతులు తమ పశువులకు బీమా చేసుకోలేకున్నారని, తత్ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధుల వలన చనిపోయిన పశువుల స్థానంలో, కొత్తవి కొనుగోలు చేయలేక రైతులు నష్టపోతున్నారని ఎంపీ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పథకం అమలును వేగవంతం చేసి, రైతులకు సత్వర ప్రయోజనాలు అందేలా చూడాలని ఎంపీ కోరారు.

# జిల్లా సమీక్షా కమిటీ సమావేశం లో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా కలెక్టర్ జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో పాల్గొన్న గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ మాట్లాడుతూ..గూడూరు డివిజన్ నందున్న పోలీస్ సిబ్బందిని జిల్లా లో లేదా స్టేట్ లో బందో బస్త్ కొరకు డ్యూటీ లు వేస్తున్నారు. దాని వలన డివిజన్ నందు సిబ్బంది లేక ట్రాఫిక్ సమస్యలు, లా అండ్ ఆర్డర్ తో ఇబ్బంది పడుతున్నామని కావున బందోబస్త్ కు సిబ్బందిని వేసే సమయంలో జిల్లాలో ఉన్న ఒక్కో డివిజన్ నుండి సిబ్బందిని విధులకు పంపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో పోలీస్ వెహికల్ చాలా పాతవి అయినందున పోలీస్ వారు విధులకు ఇబ్బందులు పడుతున్నారు. కావున వాటి స్థానంలో నూతన వాహనాలు వారికి అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో ఎపి.ఐ.ఐ.సీ గతంలో ల్యాండ్ లు తక్కువ రేటుకు రైతుల ద్వారా కొనుగోలు చేసి వారికి సంబంధం లేని స్థలాలు కూడా ఆన్లైన్లో ఎపి.ఐ.ఐ.సీ స్థలాలు అని చూపిస్తున్నాయని కావున ఎపి.ఐ.ఐ.సీ స్థలాల పరిధి ఎంతవరకు వారి హద్దులు ఏర్పరిచేలా చేయాలనీ అప్పట్లో రైతుల దగ్గర తక్కువ రేటుకి కొన్న స్థలాలకు వారికి తగిన న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గూడూరు పట్టణం నందు చల్లకాలువ పై పంబలేరు బ్రిడ్జ్ నిర్మించున్నామని నిధుల కొరతతో పూర్తికాక ప్రారంభించలేదని అది పూర్తి అయితే పట్టణం ప్రజలకు నెల్లూరు నుండి గూడూరుకు, రాక పోకలు చాలా సులభతరంగా ఉంటాయాని అన్నారు. గూడూరు 1వ పట్టణం 2వ పట్టణం కలుపుతూ ఆర్.ఓ.బి నిర్మించున్నామని ఇది పూర్తికాక పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువ ఉన్నాయని పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని కావున ఆర్.ఓ.బి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసైన్మెంట్ కమిటీ ఛైర్మెన్, సభ్యులు ఎవరు? అన్యక్రాంత మైన భూములను, భూములు లేని ప్రజలకు ఎలా ఇవ్వాలి, అసైన్మెంట్ కమిటీ పై సరైన నివేదిక అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇల్లు మంజూరు చేసే విధముగా నమోదు చేసుకోమని ప్రభుత్వం చేపినప్పటి నుండి అధిక సంఖ్యలో పేదలు ఇళ్ళకోసము నమోదు చేసుకుంటున్నారు. వారికి సరిపడా స్థలాలు అందించి వారు ఇల్లు కట్టుకునేలా చర్యలు, మరియు పట్టాలుకు సంబంధించి జరిగిన అవకతవకలపైన జిల్లా స్థాయిలో విచారణ చేసి పేదలకు న్యాయం జరిగిలే హౌసింగ్ అధికారులకు తగిన ఆదేశాలు చేయాలని అన్నారు. గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపాలని ప్రజల నుండి వచ్చిన అర్జీలను మరియు జే.ఏ.సి ఆధ్వర్యంలో ఇంచార్జ్ మినిష్టర్ కి అందించిన వినతి పత్రం పై మినిష్టర్, శాసన సభ్యులుతో మాటాడుతూ..రాబోయే రోజులలో గూడూరు చాలా అభివృద్ధి చెందుతుందని అలాగే దుగరాజపట్నం నౌకయాణంకీ సంబంధించిన అనుమతులు అవి పూర్తి అవుతున్నాయని ఎంతో అభివృద్ధికి గూడూరు కేంద్రంగా ఉంటుందనే విధానంతో ముఖ్యమంత్రి తిరుపతిలోనే ఉంచేలా చర్యలు తీసుకుని వచ్చారని ప్రజల మనోభావాలు దెబ్బతినెలా చర్యలు చేపట్టారని మీరు అందించిన వినతి పత్రాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారని అన్నారు...





# భక్తి శోభతో సోమనాధేశ్వర ఆలయం

## భక్తి ప్రపత్తులతో ప్రదోష పూజలు



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

మండలం లోని సిద్ధిరాజు కండ్రిగలోని శ్రీ గౌరీ సమేత సోమనాధేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రదోష పూజల సమయంలో భక్తుల రాకతో సందడిగా మారింది. సాయంత్రం ప్రధాన అర్చకులు రవి వర్మ ఆధ్వర్యంలో నందీశ్వరుడికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చందనం, పన్నీరుతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. తరువాత మహాహారతి, కుంభహారతి, నక్షత్రహారతులు నిర్వహించగా ఆలయ పరిసరాలు భక్తి తరంగాలతో మార్మోగాయి. ఆపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలతో ప్రాకారోత్సవం నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో తరిచారు. తీర్థప్రసాదాలు అందజేయగా భక్తులు స్వీకరించారు. ఆలయ ధర్మకర్త జ్యోతి రాజు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మృతి చెందిన టిడిపి కార్యకర్తలకు చినబాబు నివాళి



ప్రజాభూమిప్రతినిధి – విజయపురం

మండలంలోని ఇల్లత్తూరు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు, టిడిపి గ్రామ మహిళా కార్యదర్శి ప్రేమ భర్త ఆర్ముగం అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే విజయ పురం దళితవాడకు చెందిన నగరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్ అన్న టిడిపి కార్యకర్త శేఖర్ అనారోగ్యంతో మృతి చెందారు. వీరి మృత దేహాలకు ఎమ్మెస్ ఎం ఇ రాష్ట్ర డైరెక్టర్ చినబాబు పుష్ప మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ రాజు, సింగల్ విండో అధ్యక్షు డు బాబు యాదవ్, పార్టీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రమణ్యం రాజు, టిడిపి నాయకులు ముని భాస్కర్ రాజు, అశోక్, గజేంద్ర నాయుడు, కపిల్, సామివేల్, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చెరువులను తలపిస్తున్న రోడ్లు



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు:

పిచ్చాటూరు మండలం హనుమంతపురం, ఎస్ఎస్బీ పేట గ్రామలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా మారి చెరువును తలపిస్తున్నాయని స్థానికులు వాపోయారు. రాత్రి పూట ఎన్నో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని రోడ్లు కనిపించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నీరువాయి లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ



ప్రజభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

మండలం లోని నీరువాయి గ్రామంలో మంగళవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రచ్చబండ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సీపి శ్రేణులు నిర్వహించాయి. వైఎస్ఆర్సీపి ఇన్ఛార్జ్ నూకాతోటి రాజేష్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కె.వి. చలపతి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా చలపతి రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రభుత్వ నిర్ణయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని అన్నారు. వైద్య విద్య, వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండాలని, కానీ ప్రైవేట్ పరం చేస్తే సామాన్య ప్రజలకు అవకాశాలు తగ్గిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి విస్తృతంగా సంతకాలు సేకరించి, ప్రైవేటీకరణ వల్ల కలిగే అనర్థాలను గ్రామస్థులకు వివరించారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో గ్రామ కమిటీలను నియమించి, భవిష్యత్తులో చేపట్టే ఆందోళన కార్యక్రమాలపై చర్చించారు.ఈ కార్యక్రమం లో వైకాపా ఎంపిటిసి, ఉపాధ్యక్షు రమేష్ రాజు, ఎస్సి సెల్ అధ్యక్షుడు తొపయ్య, వెంకటేష్, గోవింద్ స్వామి, కరణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 10 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్ట్



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

పిచ్చాటూరు మండలంలో అక్రమ గంజాయి రవాణాపై పోలీసుల కన్నం ఎర్రబెట్టింది. ముందస్తు సమాచారంతో ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి చేసిన దాడిలో భారీగా గంజాయి రవాణా జరుగుతున్న విషయం బయటపడింది. వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి నుంచి చెన్నై దిశగా పిచ్చాటూరు మీదుగా అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ మహిళ, ఆమెతో పాటు వచ్చిన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు మొత్తం 10 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఆ ఇద్దరూ అనకాపల్లి ప్రాంతం నుండి గంజాయి సేకరించి, చెన్నైలో డీలర్లకు చేరవేయడానికి ప్రయాణం చేస్తున్నట్లు వెల్లడించినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఇద్దరినీ రిమాండ్కు తరలించారు. అక్రమ రవాణా మార్గాలను ఇప్పటికే గుర్తించామని, ఇలాంటి నేరజాలంపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్








విజయవాడ, ప్రజాభూమి ప్రతినిధి

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,77, 934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యం కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిందని, రైతుల బ్యాంకు ఖాతాల్లో ఇప్పటి వరకు రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.రైతులు ధాన్యం విక్రయ ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విజయవాడ కానూరు సివిల్ సప్లై భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

**1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ అందుబాటులోకి**

ధాన్యం కొనుగోలుకు సంబం ధించిన ఏ సమస్యైనా వెంటనే తెలియజేయడానికి 1967 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ నంబర్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుం దన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలుటోకెన్ రావడంలో ఆలస్యంఆ ర్ఎస్కే/ మిల్లులో తూకం సమస్యలు,ఎఫ్‌టిఓ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత,ఏదైనా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు ఆగిపోవడం... తదితర సమస్యలపై 1967 కి కాల్ చేయవచ్చు అన్నారు.

**కాల్ చేసే ముందు రైతులు ఈ వివరాలు సిద్ధం చేసుకోవాలి:**

ఆధార్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్,టోకెన్ నెంబర్, గ్రామం పేరు,ఆర్ఎస్కే వివరాలుకంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపబడుతుంది. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తానని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై అధికారులు మండలాల వారీగా రైతులు, రైస్ మిల్లర్లు, ఆర్ఎస్కే నిర్వాహకులను ఫోన్ ద్వారా సంప్రదించి ధాన్యం కొనుగోలు సమస్యలను తెలుసుకుని తక్షణ సూచనలు అందిస్తున్నారన్నారు.కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ ఆర్.గోవిందరావు , సివిల్ సప్లై అడ్మిన్ మేనేజర్ జి. శిరీష , కంట్రోల్ రూమ్ ఉద్యోగులు ఉన్నారు.

**1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్**
**ఇప్పటి వరకు 11.93 లక్షల**
**మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**కంట్రోల్ రూమ్ ను**
**పర్యవేక్షించిన మంత్రి**
**నాదెండ్ల మనోహర్**

## గంజాయి నిల్వ కేంద్రాలపై ఆకస్మిక దాడులు



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

గుంతకల్లు పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే హాస్పిటల్ వెనుక భాగంలో కొందరు వ్యక్తులు అక్రమంగా గంజాయి నిల్వ ఉంచి విక్రయాలు సాగిస్తు న్నారన్న పక్కా సమాచారంతో మంగళవారం గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ బి. మనోహర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించి 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఆయన పత్రికా విలేకరులకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పట్టణంలో ఇటీవల కాలంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఇందులో భాగంగా మంగళవారం తమకు పక్క సమాచారం అందడంతో పట్టణంలోని రైల్వే హాస్పిటల్ సమీపంలో కొందరు వ్యక్తులు అక్రమంగా గంజాయిని నిలువ ఉంచి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలియడంతో ఆకస్మికంగా దాడులు నిర్వహించామన్నారు.సదరు ప్రాంతంలో కొందరు వ్యక్తులు గంజాయి నిల్వ ఉంచి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారాన్ని ఆధారంగా చేసుకొని చేసిన జరిపిన దాడుల్లో మొత్తం 2.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుందామన్నారు.ఈ సందర్భంగా ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.పట్టణ పరిసరాల్లో ఇలాంటి అసాంఘిక/మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్లయితే, వెంటనే పోలీసులకు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు.ప్రజలు ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనేవారి మీద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## గ్రామాల్లో 'రైతన్న - మీకోసం'




ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు (చిప్పగిరి):

ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న రైతన్న - మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న రైతుల వివరాలు, వారు సాగుచేసిన వివిధ రకాల పంటల వివరాలు నమోదు చేసుకోవాలని చిప్పగిరి మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు. అలాగే పశువులు, యంత్ర పరికరాల వివరాలు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ తరపున సరఫరా చేస్తున్న యంత్ర పరికరాలు, పనిముట్లు, గోదాములు వంటి వాటిని అవసరమైన రైతులు తెలియజేసి వారి పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండల పరిధిలోని రైతు సేవ కేంద్రాల సిబ్బందితో సమావేశమై ఈ విషయాలన్నీ చర్చించారు. అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన సిబ్బందిని కోరారు.

## నగరంలో శానిటేషన్ మరింత మెరుగుపడాలి

నూతన సూపర్వైజర్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్, మెప్మా అధికారులతో సమావేశం



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరంలో గతంలో కన్నా పారిశుద్ధ్యం మెరుగుపడిం దని నగరంలో ఎక్కడా సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని నూతన శానిటరీ సూపర్వైజర్లకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం మున్సిపల్, మెప్మా అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కమిషనర్ బాలస్వామి, సీపీఓ అశోక్ కుమార్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఎంహెచ్ఓ నరసింహులు, నూతన శానిటరీ సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పారిశుద్ధ్యంపై అక్కడక్కడ వస్తున్న ఫిర్యాదుల మీద ఎమ్మెల్యే ఆరా తీశారు. గత ప్రభు త్వంలో లాగా నిర్లక్ష్యంగా ఉంటే కుదర దని, ఖచ్చితంగా సిబ్బంది తోపాటు అధి కారులు కూడా క్షేత్రస్థాయిలో ఉం డా లని సూచించారు. నూతన సూప ర్వైజ ర్లు దీనిని బాధ్యతగా తీసుకొని పని చే యా లని ఆదేశిం చారు. ప్రతిని త్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరి స్థితి ఏంటన్నది తెలుసుకోవాలన్నారు. ప్రజల నుంచి ఎక్కడా ఫిర్యాదులు రాకూడదని ఎమ్మెల్యే అ న్నారు. మరోవైపు మెప్మా అధికారులు తృప్తి క్యాంటీన్లు, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల ఏర్పాటుపై దృష్టి సారిం చాలన్నారు. ఇందుకోసం లబ్ధిదారులను ఎంపిక చేయాలని అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## రోడ్లపై అక్రమణలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదే శాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షీ రిన్ బేగం ఐ.పి.ఎస్. సూచనల మేరకు వన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు ఆధ్వర్యంలో వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ ఉమమహేశ్వర రావు , ఆర్.ఎస్.ఐ.శ్రీధర్ వారి , సిబ్బందితో కలిసి శివాలయం వీధిలో ట్రాఫిక్ కు, పాదచారులకు అంతరాయం కలిగిస్తున్న వివిధ రకాలైన దుకాణదారులు షాపుల ముందు రోడ్డుపై పెట్టిన వస్తువులు తొలగించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం అయినది. ప్రతిసారి డ్రైవ్ చేస్తున్నప్పటికీ మీలో ఎటువంటి మార్పు రావడంలేదని ఈసారి ఈ విధంగా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పాదచారులకు, ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం కలిగించరాదని కౌన్సిలింగ్ నిరవహించిన అనంతరం రోడ్డుపై అస్తవ్యస్తంగా నిలిపిన వాహనాలను తొలగించినారు.



## సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం 2087 మంది విద్యార్థుల SSC పరీక్షా ఫీజులు భరించిన మంత్రి**

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, వారి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య & వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక అభూత పూర్వమైన ప్రజాహిత నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 2087 మంది 10వ తరగతి విద్యార్థుల ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షా ఫీజులన్నిటిని పూర్తిగా తన వ్యక్తిగత నెల జీతం నుంచే భరించనున్నట్లు మంత్రి గారు నిర్ణయించారు. దీనికి అనుగుణంగా మొత్తం రూ.2 లక్షల60 వేల 875 చెక్కును విద్యాశాఖ అధికారులకు అందించారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ చెక్కును ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ధర్మవరం కళాజ్యోతి సర్కిల్ పరిధిలోని బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓలకు, హెచ్ఎంలకు మరియు విద్యార్థులకు అధికారికంగా అందజేశారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ చూపుతున్న అండదండలు అభినందనీయం. ధర్మవరం నియోజకవర్గంలో ఒక్క విద్యార్థి కూడా చదువులో వెనుక పడకుండా ఉండాలని మంత్రి కి ఉన్న నిబద్ధతకు ఈ నిర్ణయం నిదర్శనం. అదేవిధంగా విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణం కోసం సత్య కుమార్ యాదవ్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలుపుతోంది. ఇలాంటి సంక్షేమ చర్యలు విద్యార్థుల్లో మరింత ధైర్యం, నమ్మకం నింపుతున్నాయి, అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి ఎంపీడీవో నబి రసూల్, ఎంఈఓ లు రాజేశ్వరి, గోపాల్ నాయక్, హై స్కూల్ హెచ్ఎం సుమన, తదితర పాఠశాలహిత్యంలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అన్నదాత కష్టాలు వర్ణనాతీతం

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం రోడ్డుపై నిలబడే పరిస్థితి తెచ్చారని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక 18 నెలల నుంచి ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేదని మండిపడ్డారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. విత్తనం నుంచి ఎరువులు, పంట విక్రయం వరకు రైతాంగం రోడ్డెక్కే పరిస్థితులు తెచ్చారని విమర్శించారు. రైతుల కష్టాలు ఏ ప్రజాప్రతినిధికీ పట్టడం లేదని చెవులు, కళ్లున్నా వినలేని చూడలేని స్థితిలో వాళ్లున్నారని విమర్శించారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలోనూ రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ ఖరీఫ్‌లోనూ అదే పరిస్థితి వచ్చిందన్నారు. పంట మార్పిడి చేసుకున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదని అన్నారు. ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలో ఈ ఏడాది లక్ష ఎకరాలు బీడుగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలు దిగుబడులు రావడం లేదని, వచ్చిన పంటను అమ్ముకుందామన్నా గిట్టుబాటు ధరలు ఉండడం లేదని చెప్పారు. కనీస మద్దతు ధర ప్రకటించినా ఒక్క పంటనూ మద్దతు ధరకు కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. మీసం మెలేస్తున్న దళారులురైతులను ఆదుకునే విషయంలో సీఎం చంద్రబాబు మాటలకే పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రైతులు మీసాలు మెలేసేలా చేస్తానని చంద్రబాబు చెబుతున్నారని, వాస్తవానికి కూటమి ప్రభుత్వం అండతో దళారులు మాత్రమే మీసాలు మెలేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో అరటి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక రైళ్లు వేసి, సబ్సిడీలు అందించి అరటి, చీనీ పంటలను ఎగుమతి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అరటి టన్ను రూ.30 వేలు పలికితే నేడు రూ.2 వేలకు పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని చురకలంటించారు. రైతులు రోడ్డుపాలవుతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 18 నెలలుగా ఏ పంటకైనా మద్దతు ధర కల్పించారా? అని అనంత ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో మొక్కజొన్న పంట 73 వేల ఎకరాల్లో సాగు చేశారని తెలిపారు. ఎంఎస్‌పీ ధర రూ.2400 ఉంటే రూ.1600 నుంచి రూ.1700కు అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా మొక్కజొన్న బూజు పడుతోందని, అయినా ప్రజాపతినిధులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో వేరుశనగ పంట 2.25 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే ఎంఎస్‌పీ ధర రూ.7200 ఉంటే రూ.5300 నుంచి రూ.6100కు అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు. వరి పంట పరిస్థితీ అదేనన్నారు. జిల్లాలో సుమారు 66 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తే మద్దతు ధర లభించడం లేదని అన్నారు. పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఇప్పటికే జూన్‌లో




**18 నెలలుగా ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేని దయనీయం**
**విత్తనం, ఎరువుల నుంచి పంట విక్రయం వరకు అవస్థలే**
**అనంతపురం జిల్లాలో లక్ష ఎకరాలు బీడుగా పెట్టిన దుస్థితి**
**మీ పాలనలో రైతులు కాదు.. దళారులు మీసం మెలేస్తున్నారు బాబూ..!**
**పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యమెందుకు?**
**రాయలసీమను రైతు ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దు**
**జిల్లాకు నీళ్లు వస్తున్నా సరిగ్గా అందించలేని దద్దమ్మ ప్రభుత్వమిది**
**18 నెలలైనా గేట్లు సరిచేయలేక గత ప్రభుత్వంపైనే నెపమా?**
**రైతులను ఆదుకోకుంటే రోడ్లను దిగ్బంధనం చేస్తాం**
**అన్నదాతలెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని విన్నపం**
**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరిక**

వేసిన పంటను దున్నేశారని తెలిపారు. పత్తి పంట రకాన్ని బట్టి ఎంఎస్‌పీ ధర రూ.7700 నుంచి రూ.8100 ఉంటే ప్రస్తుతం రూ.5500 నుంచి రూ.6100లోపే పలుకుతోందని చెప్పారు. సజ్జలు కనీస మద్దతు ధర రూ.2700 ఉంటే రైతుకు రూ.1800 కూడా దక్కడం లేదన్నారు. చీనీ టన్ను గతంలో రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పలికితే నేడు రూ.18 వేలు మాత్రమే ఉందన్నారు. జిల్లాలో కందులు ఎన్నడూ లేని విధంగా 2.50 లక్షల ఎకరాల్లో సాగు చేశారని.. రూ. 8000 ఎంఎస్‌పీ ఉంటే రూ.6 వేలు కూడా రావడం లేదని అన్నారు. ధైర్యముంటే రండి రైతుల వద్దకు వెళ్దాంజిల్లా రైతాంగం దయనీయ పరిస్థితుల్లో రోడ్డుమీదకు వస్తుంటే ప్రజాప్రతినిధులు మాత్రం ప్రతిపక్షాలను విమర్శించడానికి మాత్రమే పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ధైర్యముంటే గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్దాం రండి అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో వ్యవసాయశాఖ మంత్రి వ్యవసాయం తప్పితే అన్నీ మాట్లాడతారని ఎద్దేవా చేశారు. జిల్లాలో ఏ పంటనూ కొనుగోలు చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదని మండిపడ్డారు. పత్తి పంట కొనుగోలుకు పెద్దవడుగూరు, గుత్తిలో కేంద్రాలు పెడతామని చెప్పినా ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. మొక్కజొన్న పంటను ఎంఎస్‌పీ ధరకు కొనుగోలు చేయాలని సాక్షాత్తూ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు లేఖ రాసినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ఇవ్వాల్సిన డబ్బులను తొలి ఏడాది ఎగ్గొట్టారని మండిపడ్డారు. ఈ ఏడాది 14 వేలు ఇచ్చామని చెప్పుకుంటున్నా రైతుకు కలిగిన ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యపు చర్యల కారణంగా పంటను బట్టి ఎకరాకు రూ.50 వేల నుంచి లక్ష వరకు రైతు నష్టపోయాడని తెలిపారు. మాటలతో మభ్యపెట్టడం ప్రజాప్రతినిధులకు అటవాటుగా మారిందని అన్నారు. సీమను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దు రాయలసీమను హార్టికల్చర్ బోన్‌గా కాదు రైతుల ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ప్రజాప్రతినిధులు గ్రామాలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పాలని సూచించారు. రూ.50 వేల కోట్లతో సీమను ఆదుకుంటామని చెప్పడం కాదని, ముందుగా రైతు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని అన్నారు. రూ.50 వేల కోట్ల మాటలు పక్కన పెట్టి రూ.200 నుంచి రూ.300 కోట్లు ఖర్చు పెట్టి అరటిని కొనుగోలు చేసి స్కూళ్లు, హాస్టళ్లకు సరఫరా చేయొచ్చు కదా? అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రులు తక్షణం స్పందించి పంట లను ఎంఎస్‌పీ ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికై రాష్ట్రంలోని రైతాంగం పరిస్థితులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. 18 నెలలైనా గత ప్రభుత్వంపై నెపమా? జిల్లాకు హంద్రీనీవా, తుంగభద్ర నుంచి నీళ్లు వస్తున్నా సరిగ్గా అందించలేని దద్దమ్మ ప్రభుత్వమిదని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. చివరకు గేట్లు కూడా సరిచేయలేదన్నారు. ఇదేమంటే గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారని, 18 నెలలైనా ఇంకా గత ప్రభుత్వంపై విమర్శలా? అని చురకలంటించారు. రైతుల తరఫున రోడ్ల దిగ్బంధనంరైతులు పండించిన అన్ని పంటలను కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రోడ్లు దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ మనసు, నా మనసు ఒకటేనని చంద్రబాబు అంటున్నారని, మీ ఇద్దరి మనసులూ రైతు సమస్యల పరిష్కారంపై నిమగ్నం చేయండని చురకలంటించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కోవిడ్ వంటి పరిస్థితుల్లోనూ రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టి రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి అనే వ్యక్తి చొరవ తీసుకుంటే రైతుల కష్టాలు ఉండవని తెలిపారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ఎకరా 99 పైసలకే ఇచ్చే ప్రబుద్ధులు రైతులను ఆదుకునే ఆలోచన చేయలేరా? అని అన్నారు. రైతులు పండించిన పంటలకు మాత్రం గిట్టుబాటు ధర ఉండడం లేదని, కానీ మార్కెట్‌లో వినియోగదారులకు ఏ పంట ధర అయినా తగ్గిందా? అని ప్రశ్నించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, మీ తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు కూడా పోరాటాలు చేస్తాయని స్పష్టం చేశారు. ఇందుకోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో
# జూనియర్లు సీనియర్ల మధ్య ర్యాగింగ్ కలకలం

**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**

సీనియర్ల మాట మేము వినేది ఏంటి, వాళ్లు మాకు చెప్పేది ఏంటి అని సీనియర్లపై జూనియర్లు లెక్కలేనితనంగా వ్యవహరిస్తున్నారా? ఇంతమంది విద్యార్థులు ఒకే చోట ఒకే హాస్టల్లో ఉంటున్నప్పటికీ వారికి తగిన సెక్యూరిటీ కలిగించేందుకు, జవాబు దారితనంగా వ్యవహరించేవారు లేరా వాదన బలంగా వినపడుతున్నాయి.కోట్లు ఖర్చుపెట్టి మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన సంబంధిత అధికారులు, సిబ్బంది, కనీస విధులు నిర్వహించడం విఫలం చెందడం వల్లే ఇటువంటి సమస్యలకి దారితీస్తుందని చెప్పాలి.అసలు వైద్య కళాశాల అనుబంధంగా నిర్వహిస్తున్న విద్యార్థుల హాస్టల్ నిర్వహణ చూసేవారే ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్నారో లేరా అన్నది కూడా సందేహించాల్సిన విషయమే.అక్కడ వారి బాగోగులు చూసే వార్డెన్ ను కూడా సంబంధిత అధికారులు నియమించలేదా, నియమిస్తే ఆ సమయంలో వారు ఎక్కడ ఉన్నారు.ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో ప్రశ్నలు ప్రశ్నలు గానే నీ ప్రభుత్వ వైద్య కళాశాల విషయంలో ఉండిపోయాయి..ఒకవైపు జూనియర్లు సీనియర్లు మాపై ర్యాగింగ్ చేస్తున్నారని ఆరోపిస్తూ ఉంటే సీనియర్లు మాత్రం వాళ్లే మా మీదకి వచ్చారని మేము మాపై జరుగుతున్న దాడిని మాత్రమే ఎదుర్కొన్నమని చెబుతున్నారు.విషయం ఏదైనా, వ్యవహారం ఏదైనా సోమవారం రాత్రి 11 గంటల సమయంలో సీనియర్లకు జూనియర్లకు మధ్య వివాదం చోటు చేసుకుంది ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డట్లుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో మూడో సంవత్సరం వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు "ఫెస్ట్" పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు.అందుకు సీనియర్లు జూనియర్లు సంయుక్తంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు.ఇక్కడే అసలు కథ మొదలైంది, సీనియర్లు, జూనియర్లకు కొన్ని పనులు చేయమని అప్పగించారు ,దానికి జూనియర్లు నిరాకరించి తాము అలసిపోయామని చెప్పారు, దీంతో ఒక్కసారిగా వారి మధ్య వివాదం చెలరేగింది ఒకరికి ఒకరు పరస్పరం కొట్లాడుకున్నారు. కానీ జూనియర్లు మాత్రం మాపై సీనియర్లు దాడి చేశారని ఆరోపిస్తున్నారు. మాపై ర్యాగింగ్ కూడా చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు ప్రస్తుతం అక్కడ వార్డెన్గా వ్యవహరిస్తున్న వైద్యుడు మాత్రం ఈ విషయాన్ని చాలా తేలికగా తీసుకుంటున్నారు. విద్యార్థులు వారు తెలిసి తెలియక పొరపాట్లు చేస్తూ ఉంటే వాటిని సరిదిద్దాల్సిన అధ్యాపక సిబ్బంది వార్డెన్లు మాత్రం వీరి విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. విద్యార్థులు పొరపాట్లు చేస్తే వారి పొరపాట్లను సరిదిద్దాల్సిన సంబంధిత సిబ్బంది మాత్రం ఈ వైద్య కళాశాల హాస్టల్లో అందుబాటులో లేరు ఒకవేళ వారికి ఏదైనా ఆరోగ్యపరమైన సమస్య తలెత్తితే కూడా వారి వంక తలెత్తి చూసేవారే లేరు. సెక్యూరిటీ సిబ్బంది సైతం నామమాత్రంగా వ్యవహరిస్తున్నారు.సమాచారం అందుకున్న రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ వెంటనే హాస్టల్ కు చేరుకుని విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆకతాయితనంగా చేసే కొన్ని పనుల వల్ల జీవితాలు నాశనం అవుతాయని డీఎస్పీ విద్యార్థులకు సూచించారు.సీనియర్లు జూనియర్లు కలిసి ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని ఇటువంటి చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు.ఆవేశానికి లోనే ఇటువంటి చర్యలకు పాల్పడితే భవిష్యత్తు అంధకారమవుతుందని వారికి హితవు పలికారు.




## ఇళ్ల స్థలాలు, నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవాలి
### -నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు



**ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి**

ప్రజా భూమి ప్రతినిధిఇప్పటివరకు ఎన్నడు ప్రభుత్వం నుండి స్థలాలు పొందని వారు ఇంటి నిర్మాణ రుణం పొందని వారు స్థలాలు ఇంటి నిర్మాణం కోసం ఈ నెల 14వ తేదీ లోపు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు దరఖాస్తులు చేసుకోవాలని నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు భార్యాభర్త ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్డ్, కుల, ఆదాయ, ఇంటి పట్టా , రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను బ్యాంక్ లింక్ అయి ఉన్న ఫోన్ నెంబర్ , పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో సచివాలయంలో సంప్రదించాలన్నారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులు
### - పెద్దేవం సర్పంచ్‌కి అవమానం

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**


పెద్దెవం గ్రామంలో ఎమ్మెల్యే డ్రైన్ శంఖుస్థాన కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యం లో స్థానిక సర్పంచ్ తీగిరిపల్లి వెంకట్రావు కు ప్రోటోకాల్ పాటించలేదని వైకాపా నాయకులు, ఉపసర్పంచ్ తోట రామ కృష్ణ పేర్కొన్నారు. తీర్మానాలు లేకుండా పనులు చేస్తున్నట్లు వైకాపా నాయకులు మభ్య పెడుతున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. ఎన్డీయే కూటమి లోని జనసేన పార్టీ కార్యకర్తలు కోరగా పార్టీ లకి అతీతంగా సచివాలయం ఎదురుగా డ్రైన నిర్మాణానికి తీర్మానం ఇచ్చి పనులు తామే చేపట్టిన పనిని వంక పెట్టి అపిన ఘనత ఎన్డీయే పార్టీదేనని తోట గుర్తు చేశారు. గ్రామంలో ఒకసారి శంఖుస్థాపన చేసిన పనులకు మరో సారి శంఖుస్థాపన చేసిన ఘనత కూడా టీడీపీ దే నని తోట రామకృష్ణ అన్నారు. తీర్మానాలు లేకుండా భూమి పూజ చేసిన ఘనత కూడా ఎన్డీయే పార్టీదేనని, దీనికి 8 వార్డులో ఎంపీ వచ్చిన సందర్భం లో శిలాఫలకం వేసి నేటికీ పనులు ప్రారంభించని సంఘటనే ఉదాహరణ అని అన్నారు. గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ కి ప్రోటోకాల్ అవమానం పట్ల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు బట్టు సుబ్బారావు, కోడి గంగరావు, నరాలశెట్టి రామకృష్ణ, బెజవాడ వీర్రాజు, వై.కృష్ణార్జునుడు, యాండపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా భాధ్యతలు తీసుకున్న ఎంపీడీఓ...
### తహసీల్దార్‌లను మర్యాదపూర్వకంగా కలసిన వైస్సార్సీపీ నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక**

నూతన ఎంపీడీఓ గా భాధ్యతలు స్వీకరించిన విజయ్‌దత్ ను ఇటీవల కాలంలో వచ్చి విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల వైస్సార్సీపీ నాయకులు. మండలం లో పలు సమస్యలను ఈ సందర్బంగా తహసీల్దార్ మరియు ఎంపీడీఓ కు వైస్సార్సీపీ నాయకులు వివరించటం జరిగింది. మండలం లో ఉన్న ప్రజాసమస్యల పట్ల అంకితభావంతో పని చేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాము అని ఈ సందర్బంగా వారు తెలియజేసారు...కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు , మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి , గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్ , పిచుకలపాడు సర్పంచ్ బాధావత్ రాంబాబు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## ఆత్మీయ సమావేశానికి దాతలు వితరణ..



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ కు ఈ నెల 5వ తారీఖున జరుగు మెగా టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశానికి లయన్స్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు పి ఎన్ డి వి ప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రుల బహుమతుల నిమిత్తం 5000 రూపాయలు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ బడివైపు ఒక అడుగు, తల్లిదండ్రులతో ముచ్చట్లు, పాఠశాల అభివృద్ధికి . అభ్యసన సామర్థ్యాలు సాధించటానికి సూచనలు, అలాగే డాక్టర్ సంగినీడి వెంకట రంగారావు, లావణ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ జి స్వరూప్. బాలి ఏడుకొండలు. వరలక్ష్మి మెగా పిటిఎం 3.0 కొరకు బహుకరించారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు ఎస్ఎంసి చైర్మన్ కరణం పాపారావు. పేరెంట్స్. టీచర్స్. తదితరులు అభినందించారు.

## పాదగయ క్షేత్రంలో స్వయంభు శ్రీ దత్తాత్రేయనికి సహస్త్ర చామంతి పుష్పార్చన అలంకరణ



**ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో స్థానిక పరమ పవిత్రమైన ప్రసిద్ధిగాంచిన పాతగయ క్షేత్రంలో స్వయంభు శ్రీ దత్తాత్రేయ జయంతి సప్త మహెూత్సవాలు. ది.28. 11.2025 నుండి నుండి ది.24.12.2025 వరకు నందు మంగళవారం ఐదవ రోజు ది.2.12. 2025 స్వామివారికి ఏకాదశి రుద్రాభిషేకం దత్త ఆవాహన మరియు సహస్త్ర చామంతి పుష్పార్పణం పాతగయ క్షేత్రం లో వంశ పరంపర్య అచ్చు కూలిచే నిర్వహించబడింది. కార్యక్రమంలో ఆలయ సాయి కమిషనర్ కార్య నివారణకు కాటం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
### ఎస్ఐ సంపత్ కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

మహిళల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల సంరక్షణ కార్యక్రమా లను వినియోగించుకోవాలని అల్లవరం సబ్ ఇన్స్పెక్టర్ బి. సంపత్ కుమార్ అన్నారు. మంగ ళవారం అల్లవరం జిల్లా పరిషత్ పాఠశాలలో కుల వివక్షత పోరాట సమితి జిల్లా కన్వీనర్ శెట్టి బత్తుల తులసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు బాలికలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి అప్రమత్తంగా ఉండి. పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎంపీపీ శేషారావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైనాల వెంకటేశ్వరరావు. కెవిపిఎస్ నాయకులు గెడ్డం విజయకుమార్ మంగం నాగేశ్వరరావు రాపాక ప్రసాద్.సర్పంచ్ లు సాధనాల వెంకట్రావు. తోట శ్రీదేవి నరసింహారావు. పాల్గొన్నారు.

## ఉత్సవాలకు భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి
### -ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్



**ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి**

ప్రజా భూమి ప్రతినిధిషష్ఠి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి కళ్యాణ మహెూత్సవాలలో ఎమ్మెల్యే స్వామి వారి పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ కు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి , ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్ , అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారి చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు. షష్ఠి ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పలపాటి విమల, వడ్లమాని నాగలలిత, నీలం శివరమేష్, పరసా కృష్ణ, బురుబోయిన సోవమ్మ, కొట్టి సుబ్బలక్ష్మి, తగాని నాగలక్ష్మి, బెజవాడ నాగ వెంకట రాధాకృష్ణ, భట్టిప్రోలు నాగశిరీష, శొంఠి నాగకొండ, నాయకులు కొత్తూరు విఠల్, ఏఎన్ బాబు, పైడిపాటి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి
### -భాజపా మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

మండలంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, చౌక దుకాణాల్లో, విద్యాసంస్థలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో కూడా పెట్టాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుడ్ల రాంబాబు కోరారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని తాటి యాకులగూడెం చౌక దుకాణం వద్ద ఆత్మ నిర్భర భారత్ లో భాగంగా స్వదేశీ వస్తువులనే వినియోగిస్తాననే నా ప్రతిజ్ఞ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో ప్రధాన నరేంద్ర మోడీ కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు ఉంటున్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకోసం ఆయా కార్యాలయాల అధికారులు ప్రధాని మోడీ ఫోటో కూడా ఉండేలా కృషి చేయాలని అన్నారు. ఒకవేళ ప్రధాని మోడీ ఫోటో కావాలంటే తమను సంప్రదిస్తే ఫోటో అందిస్తామని తెలిపారు. దేశ సంస్కరణలకు పునాదులు వేస్తూ, అభివృద్ధిలో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబడుతున్న ప్రధాని మోడీ ఫోటోను ప్రతి కార్యాలయంలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు చాత్రాతి ప్రసాద్, పార్టీ మండల మాజీ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న పెట్రోల్ బంకులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బహుమతులు
### -జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్




**ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లాలో పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్న , ఏలూరు టౌన్‌లోని మూడు, కైకలూరు పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకుల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ సేవా నిబద్ధత పెట్రోల్ బంకుల్లో పనిచేసే సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, ముఖ్యంగా ప్రజలతో మర్యాద పూర్వకంగా నడుచుకుంటూ వారికి నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.పెట్రోల్ బంకు లో పని చేసే వారు ఉత్తమ సేవలు అందించే వారికి గుర్తింపుగా ప్రతినెలా నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని, తద్వారా సిబ్బందిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు.ఏలూరు జిల్లా పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను విజయవంతంగా నడుపుతున్నందుకు, మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఎస్పీ ఉద్యోగులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సతీష్, ఏఆర్ ఎస్ఐ రవీంద్రపెట్రోల్ బంకుల్లో పని చేసే ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న బాలికకు ఆర్థిక సహాయం

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు కూటమినేతలు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని కోర్సవారిగూడెంకు చెందిన పూనెం గ్రీష్మిత నాలుగు రోజుల క్రితం ఇంటిలోని పోయి దగ్గర చలి కాగుతూ మంటల్లో పడి తీవ్ర గాయాల పాలయ్యింది. బాలిక సమాచారం తెలుసుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు తక్షణం స్పందించి బాలికకు జంగారెడ్డిగూడెంలోని త్రినేత్ర ఆసుపత్రిలో వైద్యం అందించడానికి తగిన ఆదేశాలు చేశారు. త్రినేత్ర ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యనిపుణులు చవల నాగేంద్ర బాధితురాలు గ్రీష్మతకు వైద్య సహాయం అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం బాలికను పోలవరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కొండేపాటి రామకృష్ణ, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జి ఎస్ ఎన్ నాయుడు, బిజెపి జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, పిల్లి అరవాల రాజు, తదితరులు ఆసుపత్రిలో గ్రీష్మతను పరామర్శించి, తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5000/- గ్రీష్మిత తల్లికి అందించారు. బాధితురాలు గ్రీష్మతకు మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేస్తామని కూటమి నేతలు చెప్పారు.




## శ్రీపాద శ్రీవల్లభ శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ఐదవ రోజు సహస్ర లిల్లీ పుష్ప పూజ



**ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో స్థానిక శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం నందు మంగళవారం శ్రీ దత్తాత్రేయ జయంతి సప్త హెూ మహెూత్సవం సందర్భంగా ఐదో రోజు స్వామివారికి సహస్ర లిల్లీ పుష్ప పూజ పుష్పాలతో అలంకరణ జరిగింది కార్యక్రమం ఆలయ ఈవో సౌజన్య ప్రభాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా కోటి సంతకాల సేకరణ

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మెడికల్ కాలేజిలు ప్రవేటికరణ ని వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ లో భాగంగా, జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కొవ్వూరు నియోజక వర్గ వైకాపా సమన్వయ కర్త తలారి వెంకట్రా వు ఆదేశాలతో పెద్దెవం లో వైకాపా నాయకులు తోట రామకృష్ణ అద్వర్యం లో సంతకాల సేక రణ జరిగింది. కేవలం పెద్దెవం గ్రామంలో ఇప్పటి వరకు 4500 వరకు సంతకాల సేకరణ జరిపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజి ల ప్రవేటికరణ ఆపాలి అంటూ వైకాపా నాయకులు వినాధాలు చేశారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు బట్టు సుబ్బా రావు, కోడి గంగరావు, నరాలశెట్టి రామకృష్ణ, బెజవాడ వీర్రాజు, వై.కృష్ణార్జునుడు, యాండపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత

### ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

### ప్రజా దర్బార్‌లో మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజా భూమి ప్రతినిధి – రామచంద్రపురం

ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్లో పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని మంత్రి సుభాష్‌కు అర్జీలు సమర్పించారు. స్వీకరించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలోని సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అలాగే అధికారులు దృష్టికి వచ్చిన ఏ సమస్య అయినా త్వరగా తిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రామచంద్రపురం లో ఏ సమస్యఅయిన నా దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నామని ఎలాంటి సమస్యలను నా దృష్టి తీసుకురావాలని కార్యకర్తలకు ప్రజలకు సూచించారు. నన్ను గెలిపించిన ప్రతి కార్యకర్తకు ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం : వైసిపి నేత కుంచే రమణారావు




ప్రజాభూమి – ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్య ద్వారానే ఆర్థిక అసమానతలు తొలగుతాయని విద్యకు పేదరికం అడ్డుకారాదని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పెద్దూరులో పేద కుటుంబానికి చెందిన కొడమంచిలి వెంకటేశ్వరరావు కుమార్తె కృపావతి బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. నాలుగు సంవత్సరాల బిటెక్ కోర్సు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న రమణారావు కృపావతి చదువు కొనసాగించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం కృపావతి చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 25 వేలు చెక్కును కృపావతి కి అందజేసి భరోసా ఇచ్చారు.ఆర్థిక సాయం అందజేసే చదువును ప్రోత్సహిస్తున్న రమణారావుకు ఈ సందర్భంగా కృపావతి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పినిపె జయరాజ్, నేరేడుమిల్లి శ్రీను,నక్కా సంపత్ కుమార్,పందిరి సుబ్బరాజు,గంటా లక్ష్మీప్రసాద్,వినోద్, జోసెఫ్,అంజి తదితరులు పాల్గొన్నారు.


## తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా మట్టా గణేష్‌కి అభినందన



ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ప్రియ శిష్యుడైన నమ్మిన బంటు ఆయన మట్టా గణేష్‌కి తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ప్రెసిడెంటుగా పదవి నియమించడంతో గణేష్‌కి మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. గణేష్ మాట్లాడుతూ మా గురువుగారైన నిజాయితీపరుడైన నిప్పులాంటి మనిషేనా ముక్కుసూటి నాయకుడైన మా అండదండలు చూసుకుంటే నాయకుడైన మా మాసి ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. పిఠాపురం నియోజకవర్గ తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## స్వర్ణకారుల నూతన అధ్యక్షులు వరద సత్తిబాబుని సన్మానించిన కొండేపూడి శంకర్రావు



ప్రజా భూమి ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక శ్రీ సూర్యరాయ విద్యా గ్రంథాలయంలో స్వర్ణకారుల వృత్తిదారుల సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. స్వర్ణకారుల సంఘం అధ్యక్షులుగా వరద సత్తిబాబు. ఉపాధ్యక్షులు నొక్కుల రాజు. ప్రధాన కార్యదర్శి మాదారపు సంతోష్. కోశాధికారి వాడ్రోలు జయకృష్ణ. ఉప కార్యదర్శి ఎండి భాష స్వర్ణకారుల సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వరద సత్తిబాబు మాట్లా డుతూ స్థానిక గోల్డ్ మార్కెట్‌లో స్వర్ణకారుల సంఘానికి అధ్యక్షులు రావడం చాలా ఆనంద దాయకంగా ఉంది అలాగే గోల్ మార్కెట్లో పని చేస్తున్న స్వర్ణకారుల సంఘం రంగానికి పాటు పడతారని ఏ కష్టం వచ్చినా ముందుంటానని ఆపదలో ఆదుకుంటారని అన్నారు. శ్రీ సూర్య రాయ విద్యా గ్రంథాల యం కార్యదర్శి కొండె పూడి శంకర్రావు మాట్లాడుతూ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వరద సత్తిబాబును పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు. మంచి అధ్యక్షుని ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. 10వ వార్డు కౌన్సిలర్ అల్లవరం నగేష్ మాట్లాడుతూ వరద సత్తిబాబు నాకు మంచి మిత్రుడు మీ స్వర్ణకా రుల సంఘం అధ్యక్షులు అయినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ సంఘానికి కావలసిన వ్యక్తిని మీరే ఎన్నుకున్న వ్యక్తి మీకు కష్టంలో ఉంటాడు మీ కన్నీటిలో ఉంటాడు నీ బాధలు పంచుకునే వ్యక్తి అలాంటి వ్యక్తి సత్తిబాబు అని మీ స్వర్ణకారుల సంఘాన్ని తన కుటుంబం కంటే స్వర్ణకారుల సంఘం కుటుంబం గ భావించి మంచి నాయకుడు అనిపించుకునే గొప్ప వ్యక్తి దొరకడం మీ అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రామచంద్రరావు శివ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

అమలాపురం పట్టణం మున్సిపల్ మార్కెట్ వీధి యమ్.ఆర్.పి.ఎస్. నాయకులు గంపల సత్యప్రసాద్,బేబీరాణి దంపతుల ద్వితీయ కుమారుడు,విజయ్ సుమన మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు గంపల దుర్గాప్రసాద్,నాగలక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడు,వినయ్ పుష్పలత ల వివాహ రీసెప్షన్, విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు మరియు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తనయుడు ఆర్ కరణ్ ఈ కార్యక్రమం లో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఇంచార్జ్ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న, సుబ్బాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మెన్ పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, ది.అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోనం సత్తిబాబు,టీడీపీ నాయకులు యాళ్ల భాస్కరరావు, ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ వలవల శివరావు, 28వ. వార్డు ఇంచార్జ్ అనుపోజు శ్రీనివాస్, కుంచే వెంకన్న బాబు,గోకరకొండ సీతారామయ్య, అమలకట్టా నాగేశ్వర రావు,అరిగెల బాబి, సుంకర పెదకాపు మరియు గంపల బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు ,

## శాంతి స్కూల్లో శాంతి హెూమం - వైభవంగా ముగిసిన గీతా జయంతి ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం శాంతి స్కూల్లో గీతా జయంతి సందర్భంగా భగవద్గీతపై పోటీలు ఉపన్యాసాలు, భగవద్గీతకు సంబంధిం చిన శ్లోకములతో హెూమము నిర్వహిం చారు. విద్యార్థులు అందరితో గణపతి, సరస్వతి,గాయత్రి, మృత్యుంజయ తదితర ఆహుతులు సమర్పిం చారు. విద్యార్థుల మంత్రోచ్ఛరణలతో ప్రాంగణం మార్మోగింది. అమలాపురం గౌతమ మహర్షి గోశాల నిర్వా హకులు పోతురాజు రామకృష్ణ మార్గదర్శ కత్వం లో అక్షయపాత్ర, గాయత్రి పరివార్ ముఖ్య సభ్యురాలు పోతురాజు నాగ దుర్గ ఆధ్వర్యంలో గాయత్రి హెూమం విద్యార్థుల మంత్ర ఘోష నడుమ సాగింది. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత, వరల్డ్ రికార్డు హెూల్డర్ డాక్టర్ సాంబశివరావు పాల్గొన్నారు. విద్యార్థి స్థాయి నుంచి మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావనలు ప్రతి పిల్లలకు ఉండాలని, దానివల్ల ప్రతి విద్యార్థి సమాజ హితునిగా మారతాడని, శాంతి స్కూల్ విద్యార్థులు చేసిన మంత్రోచ్ఛరణకు ముగ్ధుడిని అయ్యానని, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం తదనంతరం విద్యార్థులందరికీ సహపంక్తి భోజనములు అభినందనీయమని తెలిపారు. సర్వ మత సమానత్వానికి కృషి చేస్తూ మంత్రము యొక్క గొప్పతనాన్ని వివరించి ప్రతిరోజూ ప్రార్థన సమయంలో మంత్రోచ్ఛ రణ కూడా చేయిస్తున్నా మని శాంతి స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి స్వరూప్ తెలిపారు. హెూమ ప్రక్రియలోని ఒక్కొక్క క్రతువు నిత్యజీవితంలో ఎలా అనుసంధానం చేసుకోవాలో వివరిస్తూ అందరి చేత నాగదుర్గ హెూమం చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ చిక్కం ప్రసాద్, జయలక్ష్మి, భారతి, దేవి, రాజేశ్వరి, మౌనిక, సత్యవేణి, శ్యామల, రోషిని, సూర్య కుమారి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జున్నూరు శ్రీనివాస్ దంపతులు, బాబు, పార్వతి దేవి, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాదగయ క్షేత్రంలో స్వయంభు శ్రీ దత్తాత్రేయనికి సహస్ర చామంతి


### పుష్పార్చన అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో స్థానిక పరమ పవిత్రమైన ప్రసిద్ధిగాంచిన పాతగయ క్షేత్రంలో స్వయంభు శ్రీ దత్తాత్రేయ జయంతి సప్త మహెూత్సవాలు. ది.28. 11.2025 నుండి ది.4.12.2025 వరకు. మంగళవారం ఐదవ రోజు ది.2.12.2025 స్వామివారికి ఏకాదశి రుద్రాభిషేకం దత్త ఆవాహనం మరియు సహస్ర చామంతి పుష్పార్పణం పాతగయ క్షేత్రంలో వంశ పరంపర్య అచ్చు కూలిచే నిర్వహించబడింది. కార్యక్రమంలో ఆలయ సాయి కమిషనర్ కార్య నివారణకు కాటం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో బలహీనపడిన తీవ్ర వాయుగుండం



ప్రజా భూమి ప్రతినిధి – కాకినాడ

బంగాళాఖాతంలో బలపడిన తీవ్ర వాయుగుం డం రాష్ట్రమంతటా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఉత్తర కోస్తాలోని పూట్లలో ఒకటో నెంబర్ హెచ్చరిక ని అధికారులు ప్రకటించగా కాకినాడ పోర్ట్‌లో రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. నేపథ్యంలో నెల్లూరు తిరుపతిలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తీరం వెంబడి బలమైన ఈదురుగాలు వేస్తాయని మత్స్యకా రులు వేటకు వెళ్ళవద్దని హెచ్చరించారు. ఉత్తర కోస్తా లోని పోట్లన్నిటిలోనూ ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరికను ప్రభుత్వం జారీ చేసింది. ఇలా ఉండగా సోమవారం రాత్రి నుండి కాకినాడ జిల్లాలో వర్షం అడపాదప పడుతూనే ఉంది. ఆకాశం మేఘావృతమై ఉండటమే కాకుండా మంగళవారం ఉదయం నుండి వర్షం జిల్లా అంతటా కురుస్తూనే ఉంది అయితే భారీ వర్షం కాకుండా తుపర మాదిరిగా వర్షం గురిడంతో కర్షకులు కార్మికులు ఇబ్బందులకు గురి అవ్వరు. వర్షంగా అందంగా రైతులు తమ పంట పొలాల్లో కోసిన పనులు నానిపోతాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు అయితే కొంతమంది రైతులు ఇప్పటికే మిషన్లతో కోయించి కళ్ళల్లోనే ధాన్యాన్ని ప్రైవేట్ మిల్లులకు అమ్మడం కూడా జరిగింది. ఖరీఫ్ లో ఆలస్యంగా ఉడ్చిన పంటలు చేతికొచ్చే సమయంలో తుఫాను రావడం వర్షపు నీటిలో వరి తదితర పంటలు నాశనం అవడం పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి వచ్చే సమయంలో వర్షాభావ పరిస్థితుల్లో రైతులు కౌలు రైతులు నష్టపోవడం జరుగుతుంది. కౌలు రైతులు వడ్డీలకు సొమ్ము తెచ్చి పెట్టుబడులు పెట్టుకొని సాగు చేస్తున్న భూమిలో వర్షపు నీరు ముంచ డంతో పీకల్లోతు ఇబ్బందుల్లోకి కూలిపోతు న్నారు. ఈ పరిస్థితులను కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పరిశీలించి భూమి గల రైతుతోపాటు కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## వివాదాలకు తావు లేకుండా సర్వే చేయాలి

### స్వమిత్వపై సమీక్షా సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో నిర్వహించే సర్వేలు వివాదాలు తావు లేకుండా నిర్వహించాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు, తహసిల్దార్ తాగూర్లు పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో గ్రామ పంచాయతీ పరిధిలోగల ఇళ్ళు, స్థలాలను, సర్వే చేసే విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు ,సలహాలు తెలియచేశారు. అలాగే సర్వే పూర్తయిన తర్వాత భూమి,ఇళ్ళు అక్కుదారులకు భూహక్కు కార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి,డి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో ముద్రగడ సత్యనారాయణ మూర్తి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల సర్వేయర్లు , వీఆర్వోలతో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.

## విద్యుత్ ధ్ఘాతానికి గురై కౌలురైతు మృతి



ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

దుగ్గుదుర్రుకు చెందిన కొప్పుశెట్టి అన్నవరం (67) అనే కౌలురైతు విద్యుత్ తానికి గురై మృతిచెందాడు. వివరాల్లోనికి వెళ్లితే అన్నవరం గ్రామంలోని ఒక రైతుకు చెందిన మూడున్నర ఎకరాలు పొలం గత కొన్నాళ్ళుగా కౌలుకు సాగుచేస్తున్నాడు. ఆదివారం పొలానికి వెల్లిన అన్నవరం ఇంటికి తరిగి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రం అన్నవరం పొలానికి సమీపంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద తుప్పలలో విద్యుత్ వైర్లకు చుట్టుకుని మృతిచెంది ఉన్నాడు. విద్యుత్ షాక్ వల్ల అతని శరీరం నుంచి పొగలు వస్తున్నాయి. ఆదివారం సాయంత్రమే అన్నవరం పొలంపనులు ముగించుకుని తిరిగి వస్తుండగా వర్షం కారణంగా ట్రాన్స్ పార్మర్ వైర్లు తగులుకుని షాక్కు గురై మృతిచెంది ఉంటాడని స్థానికులు బావిస్తున్నారు. విషయం తెలుసుకున్న గొల్లపాలెం పోలీస్టేషన్ ఎస్సై ఎం మోహన్కుమార్, ట్రాన్స్ కో, రెవిన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు అన్నవరంకు ఇటీవల భార్య మృతి చెందగా కుమార్తే వద్ద ఉంటున్నాడు.

## కాకినాడ కార్పొరేషన్ ఆదాయం పెంపుపై చర్యలు

### కాకినాడ కలెక్టర్ షణ్మోహన్




ప్రజా భూమి ప్రతినిధి – కాకినాడ

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు వెంటనే చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి షణ్మోహన్ సగిలి తెలిపారు. శారదమ్మ గుడి సమీపంలోని మున్సిపల్ కార్యా లయంలో మంగళవారం ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణతో కలిసి వివిధ విభాగాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే కాకినాడలో ఆదాయం తక్కువగా ఉండటం ఆందోళన కలిగించిందని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కుళాయిల పన్ను బకా యిలు అధికంగా ఉండటంతో డిసెంబర్ 10 వరకు చెల్లింపులకు గడువు ఇవ్వగా, 11వ తేదీ నుండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రేడ్ లైసెన్స్ రుసుముల్లో స్వల్ప పెంపు ప్రతిపాదనను అమ లు చేయాలని సూచించారు. పార్కులు, ఉద్యానవనాలు, ఎన్టీఆర్ బీచ్ అభివృద్ధిపై కూడా సమావేశంలో చర్చించారు. ఫుడ్ కోర్టులు, ఎగ్జిబిషన్ ప్రాంగణాలు, నెట్ క్రికెట్, గో కార్టింగ్ ట్రాక్‌లు, ఎమ్యూజ్‌మెంట్ రైడ్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తే ప్రజలకు వినోదం కార్పొరేషన్‌కు ఆదాయం రెండూ పెరుగుతాయి అని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. సంక్రాంతి సందర్భంగా జనవరిలో కాకినాడ నగరంలో బోట్ల పోటీల నిర్వహణ ప్రతిపాదనను కూడా పరిశీలించారు. పార్కులను ప్రైవేటీకరణ చేయడం లేదని, టెండర్ విధానంలో అభివృద్ధికి ముందుకు వచ్చే సంస్థలకు మాత్రమే నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని కలెక్టర్ షణ్మోహన్ సగిలి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్.ఇ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డిసిపి కృష్ణారావు, అకౌంటెంట్ రామశాస్త్రి, టిపిఆర్ఓ శైలజ(పాల్గొన్నారు.

## మున్సిపల్ డిఈని తొలగించాలి

### మంత్రి సుభాష్‌కి వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్లు



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపాలిటీ డి ఈ శ్రీకాంత్ తొలగించాలంటూ మంగళవారం రామచంద్రపురం పురపాలక సంఘం కౌన్సిలర్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం లకు డి ఈ పనితీరుపై పలు ఆరోపణ చేస్తూ వినతిపత్రాలు అందజేశారు.పట్టణాభివృద్ధి దృష్టిలో ఉంచుకుని తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలంటూ కౌన్సిలర్లు కోరారు ఈవిషయం మంత్రి సుభాష్ ఆయన తండ్రి సత్యం సానుకూలంగా స్పందించినట్లు కౌన్సిలర్లు ఈసందర్భంగా పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్రలో మెటల్ క్లస్టర్

- ఖనిజ ఉత్పత్తుల కంపెనీలను ప్రోత్సహించాలి
- ఏపీ ఎండీసీని బలోపేతం చేయాలి
- గనుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

ఏపీ ఎండీసీని ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో గనుల తవ్వకాలు... ఉచిత ఇసుక అమలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...” లీజుకిచ్చిన గనులు కాకుండా... ఇతర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరిగితే.. వాటిని ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా గుర్తించేలా చూడాలి. దీని కోసం డ్రోన్, శాటిలైట్ చిత్రాలను వినియోగించుకోవాలి. అలాగే గనుల ద్వారా వచ్చే ఆదాయం విషయంలో ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలను అంచనా వేసుకోవాలి. గనుల ద్వారా ఆదాయాన్ని పొందుతున్న రాష్ట్రాల్లో ఒడిషా మొదటి స్థానంలో ఉంది. ఆ రాష్ట్రంలో ఎలాంటి పద్దతులను అనుసరిస్తున్నారో గమనించి... వాటిని మన రాష్ట్రంలో అమలు చేసే అంశాన్ని పరిశీలించాలి. అలాగే గనుల నుంచి వచ్చే వివిధ ఖనిజాలకు సంబంధించిన ముడి సరుకును ఇతర దేశాలకు ఎగుమతి చేయడంతోపాటు... ఆ ఖనిజాలకు వాల్యూ యాడెడ్ చేయడం ద్వారా దేశీయంగా వాటిని వినియోగించుకుని.. మరింత ఆదాయం వచ్చేలా చేయాలి. విశాఖలో పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయి. బాగా అభివృద్ధి జరగబోతోంది. ఉత్తరాంధ్ర కేంద్రంగా మెటల్ కు సంబంధించిన క్లస్టర్ ఏర్పాటు చేయండి. విశాఖలో ఏర్పాటు కాబోయే వివిధ కంపెనీల నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా జరిగేలా చూడాలి.” అని ముఖ్యమంత్రి సూచించారు.

**ఏయే ఖనిజాలు... ఏయే రంగాల్లో వాడతారో విశ్లేషించండి**

“రాష్ట్రంలో లైమ్ స్టోన్, బీచ్ శాండ్, ఐరన్ ఓర్, మాంగనీస్, క్వార్ట్జ్, సిలికా శాండ్, క్లేస్, గ్రానైట్ సహా వివిధ ఖనిజాలు ఉన్నాయి. ఈ ఖనిజాలు ఏయే ఉత్పత్తులకు ముడిసరుకుగా ఉపయోగపడుతాయో విశ్లేషించండి. ఆ మేరకు ఏయే ఖనిజాలను నేరుగా ముడిసరుకు రూపంలో ఎగుమతులు చేయవచ్చు... ఏయే ఖనిజాలకు వాల్యూ యాడ్ చేసి దేశంలోనూ.. రాష్ట్రంలోనూ వినియోగించుకోవచ్చోననే అంశంపై విశ్లేషించాలి. ఆ మేరకు గనుల శాఖ ఆలోచన చేయాలి. సిమెంట్ ఫ్యాక్టరీలు ఇప్పటికే లైమ్ స్టోన్ ఖనిజాన్ని తీసుకుంటున్నాయి. ఇదే విధంగా ఐరన్ ఓర్ స్థానికంగా ఉన్న స్టీల్ పరిశ్రమలు ఉపయోగించుకుంటున్నాయి. అలాగే బీచ్ శాండ్ ద్వారా టైటానియం ఉత్పత్తులు, మాంగనీస్ ఖనిజం ద్వారా ఫెర్రో ఎల్లాయిస్ ఉత్పత్తులు, క్వార్ట్జ్-సిలికా శాండ్ ద్వారా సోలార్ ప్యానెళ్లు, సోలార్ పీవీ సెల్స్ ఉత్పత్తి, గ్లాస్ ఉత్పత్తులు, గ్రానైట్ ద్వారా కటింగ్-పాలిషింగ్ పరిశ్రమలు వంటివి వస్తాయి. ఇలాటి వాటిని ప్రోత్సహించాలి. ఇలా వాల్యూ ఎడిషన్ చేసే పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా గనుల శాఖ చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాకాల పథకం ఏయే కంపెనీలకు వర్తిస్తుందో చూసి... ఆయా కంపెనీలకు ఇన్సెంటీవ్ ఇచ్చేలా కేంద్రంతో సంప్రదిద్దాం. అప్పుడే రాష్ట్రానికి మరింతగా ఆదాయం పెరుగుతుంది. వీటితో పాటు... ఫ్యూచరిస్టిక్ మినరల్స్ మీద ఫోకస్ పెట్టాలి... ఈ మేరకు నిపుణుల సహాయాన్ని తీసుకోండి.” అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**రాజధాని పనులకు మెటీరియల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదు**

“రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్, మెటల్ వంటి వాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయండి. నిర్మాణాలకు అవసరమైన మెటీరియర్ కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో లభ్యమవుతాయి. ఈ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి. సింగిల్ విండో విధానంలో నేరుగా కలెక్టర్లతో మాట్లాడి... ఆ మెటిరీయల్ ను సీఆర్డీఏకు పంపండి. మధ్యలో ఎవరైనా ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తే... చర్యలు తీసుకుంటాం. ఇక ఇసుక సరఫరా విషయంలో సంతృప్త స్థాయి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సరిహద్దుల వద్ద నున్న చెక్ పోస్టులు, సీసీ కెమెరాల ద్వారా నిత్యం పరిశీలిస్తూ ఉండాలి.”అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, గనుల శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళలు కలకాలం నిలవాలి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి – విజయవాడ

ఈ నెల 27, 28వ తేదీల్లో విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు కవులు, రచయితల మహా సభలకు జిల్లా అధికార యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, కళలు కలకాలం నిలవాలి.. గెలవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28వ తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించనున్న ప్రపంచ తెలుగు కవులు, రచయితల మహా సభల విజయవంతానికి చేయూత నివ్వాల్సిందిగా ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొటూరి హరికృష్ణ, కామ్రేడ్ జీఆర్కే పోలవరపు సాంస్కృతి సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సభల్లో పాల్గొనేందుకు ఇప్పటికే 1500 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంతో పాటు అయిదు వేదికలపై సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహా సభల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం, పర్యాటక, సాంస్కృతిక శాఖ సహకారం ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి
# క్షమాపణలు చెప్పాలి

- తెలంగాణా ముఖ్యమంత్రికి అధికార గర్వం తలకెక్కింది
- ఎంత ధైర్యం ఉంటే హిందూ దేవుళ్లను కించపరిస్తావ్?
- క్షమాపణ చెప్పకపోతే హిందూ సంఘాలతో కలిసి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం
- బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లపై, హిందువుల ఆచారాలపై చేసిన వెకిలి వ్యాఖ్యలపై భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం తలకెక్కి, అహంకారంతో రేవంత్ రెడ్డి హిందూ మనోభావాలను ఉద్దేశపూర్వకంగా కించపరిచారని, ఇది ఆయన వినాశకాలే విపరీత బుద్ధికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. ఈమేరకు ఆయన మంగళవారం ఓ పత్రికాప్రకటన విడుదల చేశారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి, హిందూ ధర్మం యొక్క వైవిధ్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. హిందువులు ఎంతో పవిత్రంగా పూజించే ఆరాధ్య దైవాలను, వారి ఆహారపు అలవాట్లను, వ్యక్తిగత జీవితాలను ముడిపెడుతూ అత్యంత చౌకబారుగా, వెకిలిగా వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని రామచంద్రయాదవ్ మండిపడ్డారు. ఇది కోట్లాది హిందువుల నమ్మకాలను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీయడమేనని అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి తన వెకిలి వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకుని, యావత్ హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, హిందూ ధర్మ పరిరక్షణ కోసం, అన్ని హిందూ సంఘాలను, యువతను కలుపుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని, అవసరమైతే ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. హిందువుల సహనాన్ని చేతగానితనంగా భావిస్తే, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు.

# గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలి

- శెట్టిపల్లికి సంబంధించి పట్టాలు త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో విసి హాల్ నందు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశ కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 30.174 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని, దీన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకుఅదనంగా 270.23 చదరపు కిలోమీటర్లకు విస్తరించాల్సి ఉందన్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రజాప్రతినిధులు తమ సంపూర్ణ తోడ్పాటును అందించాల్సి ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ శెట్టిపల్లి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఇందుకు సంబంధించి నిర్ణీత గడువులోగా సంబంధిత లబ్ధిదారులకు పట్టాలను అందజేయాలన్నారు. జనవరి 2026 సంవత్సరంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. అందరికీ ఇల్లు కార్యక్రమానికి సంబంధించి భూ సేకరణ కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలన్నారు. టిడ్కో గృహాలకు సంబంధించి సంబంధిత మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 22ఏ లో ఉన్న భూములు ఎండోమెంట్ పరిధిలో లేకుంటే అలాంటి భూములు 22ఏ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయాల నిర్మాణానికి, కోట, వాకాడు, బాలాయపల్లి, వెంకటగిరి, ఒజిలీ ,పెల్లకూరు, సత్యవేడు, తొట్టంబేడు, నాగలాపురం, నారాయణవణం కార్యాలయాల మరమ్మతులకు రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.... మొంతా తుఫాను సందర్భంగా జిల్లాలో తీసుకున్న తుఫాను నివారణ చర్యలలో భాగంగా 36 రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేశామని, 627 కుటుంబాలకు156.75 క్వింటాళ్ల బియ్యాన్ని, మత్స్యకారులకు చెందిన 4098 కుటుంబాలకు 2049 క్వింటాళ్ల బియ్యాన్ని,2295 చేనేత కుటుంబాలకు1147.50 క్వింటాళ్ల బియ్యాన్ని అందించామన్నారు. తుఫాన్ సందర్భంగా 70 రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. నవంబర్ ఆరో తేదీన కెవిబి పురం మండలం, ఓలూరు రాయలచెరువు తెగిపోవడంతో పోలీసు, రెవెన్యూ ,ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో సకాలంలో స్పందించి నివారణ చర్యలు చేపట్టామన్నారు.నాలుగైదు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇందుకోసం 3.50 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని అందించామన్నారు. శెట్టిపల్లి కి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని, ఈనెల 22వ తేదీలోగా అన్ని పనులను పూర్తి చేసి పట్టాలను కూడా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అలాగే గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కోసం 10 లక్షల జనాభా ఉండేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఇందుకోసం తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట ,ఏర్పేడు, ఆర్ సి పురం లకు చెందిన 63 గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలిపేందుకు ప్రతిపాదించామని 13 గ్రామ పంచాయతీలు మాత్రమే ఆమోదం తెలిపారన్నారు. హాతీ రాంజీ మఠం సంబంధించి నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. జిల్లాలో అందరికీ ఇల్లు కార్యక్రమంలో గృహాలను మంజూరు చేసేందుకు భూసేకరణకు వెళ్లాల్సి వస్తుందన్నారు. స్వర్ణముఖి నది ,తొండవాడ ప్రాంతాలలోని ఆక్రమణలను తొలగించేందుకు సర్వే చేపడుతున్నామన్నారు. అలాగే స్వర్ణముఖి నది సుందరీ కరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సూచించారన్నారు. సింహాచలం కండ్రిగ రిజర్ ఫారెస్ట్ ల్యాండ్ ఉందని, ఇంతకుముందు ఆ గ్రామస్తులకు డీకేటి పట్టా ఇచ్చారని, అయితే ఇటీవల కోర్టు వాటిని రద్దుచేసి ఇతర ప్రాంతాల్లో పట్టాలు ఇవ్వాలని సూచించారన్నారు. ఇందుకోసం సుమారు 200 ఎకరాల భూమి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పరిధిలోని కలువాయి మండలాన్ని అలాగే నెల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని సైదాపురం, రాపూర్ మండలాలను తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్ లో కలిపేందుకు గజట్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. 2026 జనవరి నెలలో ఫ్లెమింగో ఫెస్టివల్ను పెద్ద ఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సుమోటోగా కాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ 2,32,955 మందికి చేశామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఏర్పేడు- పూడి మధ్య బైపాస్ లైను, గూడూరు – రేణిగుంట మధ్య మూడవ లైను, తిరుపతి – కాట్పాడిమధ్య డబుల్ లైన్ ,అలాగే సదరన్ రైల్వే పరిధిలో అరక్కోణం- రేణిగుంట మధ్య మూడు మరియు నాలుగు లైన్లు, గుమ్మిడి పూండి- గూడూరు మధ్య మూడు, నాలుగు లైన్లు6666.35 కోట్ల రూపాయలు ఖర్చుతో నిర్మించనున్నారని వీటి భూసేకరణ కోసం నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకుని 2026 మార్చి 31 లోపు భూసేకరణను పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 16 తాసిల్దార్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే జిల్లాలో విఐపి మరియు వివిఐపి కార్యక్రమాలకు చెల్లించాల్సిన 6.45 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు. సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా సమీక్షా కమిటీ మీటింగ్ గౌరవ ఇంచార్జ్ మంత్రి మరియు రెవెన్యూ శాఖా మాత్యులు అనగాని సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగిందన్నారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అధికారుల సమక్షంలో అన్ని రకాల సమస్యలపై సమీక్షించడం జరిగిందన్నారు. సుమారు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమీక్షలో ప్రతి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా అధికారులకు కూడా ప్రతి సమస్యను తగిన సమయంలో ఏ విధంగా పరిష్కారం చేయాలి అనే నిజంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అన్నారు. మంత్రి సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలో అధికారులకు సూచించామన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు మాట్లాడుతూ ఈరోజు జరిగిన సమావేశంలో దాదాపుగా 36 శాఖలపై అధ్యయనం చేయడం జరిగిందన్నారు. మునుపటి రివ్యూలో ఏమైనా పరిష్కారం కానీ సమస్యలు ఇంకా ఉంటే ఎలా చేస్తే బాగుంటుంది చర్చించుకొని ఒక కార్యచరణ రూపొందించుకొని వాటిని పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతిని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని ముఖ్యమంత్రి గారు ఎప్పటినుంచో అంటున్నారని మున్సిపల్ కౌన్సిల్ లో కూడా అప్రూవల్ రావడం జరిగిందన్నారు. రాబోయే తరాలకు మంచి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి ఎప్పుడు ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. తిరుపతి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేది ఒక మంచి పరిణామంగా భావించాలన్నారు. అలాగే ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు అయిన మొంతా తుఫాను, రాయల చెరువు సంఘటనలలో అధికార యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు అందరూ ఎక్కడ కూడా నష్టం లేకుండా ముఖ్యమంత్రి ఆశించినట్టుగా క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రాణ నష్టం లేకుండా చూడడం అభినందనీయమన్నారు. మరీ ముఖ్యంగా రాయల చెరువుకు గండిపడటంతో 9 అడుగుల నీళ్లు రావడం నిజంగా చాలా ఆశ్చర్యకరమైన విషయం అని ఇలాంటి సందర్భాల్లో కూడా అక్కడ ఉన్నటువంటి ఎస్సై కావచ్చు అతని కింద ఉన్నటువంటి కానిస్టేబుల్స్ ఇంకా పిఎస్ఐ అందరూ కూడా స్పాంటేనియస్గా స్పందించి సైరన్లు వేసి అందరిని కూడా సురక్షితంగా తరలించినందుకు వాళ్ళందరినీ కూడా అభినందించాలన్నారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కూడా సకాలంలో అక్కడికి వెళ్లి ఎలాగైతే మంతా తుఫానులో అందరిని ఆదుకున్నారో రాయల చెరువు సంఘటనలో కూడా భాగమై అక్కడున్న వారిని రక్షించడం అభినందించదగ్గ విషయం అన్నారు. వారు రీ లొకేషన్ కోరుకుంటున్నారని కలెక్టర్ గారు తమ దృష్టికి తెచ్చారని అది గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో అలాంటివి జరగకుండా ఉండటానికి కావలసినటువంటి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి హెల్తి వెల్తి ఎన్విరాన్మెంట్ ఉండాలని ఎకో సిస్టం ఉండాలని ఉద్దేశంతో గత సంవత్సరం సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. ఇదే తరహా రాష్ట్రవ్యాప్తంగా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మరిన్ని కార్యక్రమాలు తిరుపతి లో చేపట్టాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారని అందులో భాగంగానే పర్యాటకులను ఆకట్టుకునే విధంగా నదులు చెరువులు సుందరీకరణ చేపట్టి వారు రెండు మూడు రోజులు పర్యటించడానికి వీలుగా వసతి సౌకర్యం కల్పించాలని ఆలోచన దృక్పథంలో ఉన్నారని అన్నారు. తిరుపతిలో రెవెన్యూ పరిశ్రమల ద్వారా 40 శాతం వస్తే పర్యాటకం ద్వారా 60% వస్తోందని 40% రెవెన్యూని బలపరుస్తూ పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి పరచాల్సి ఉందని అన్నారు. రెవిన్యూ సమస్యలైన మఠం భూములు, దేవాలయ భూములు ఉన్నాయో వీటిపై రెవెన్యూ, దేవాదాయ శాఖ మంత్రి సమక్షంలో సమావేశాలు నిర్వహించి న్యాయపరమైన సలహాలను తీసుకుని ముందుకెళ్తామన్నారు. తిరుపతి జిల్లాలో అటవీ భూముల్లో బౌండరీస్ డిస్ప్యూట్స్ చాలా ఉన్నాయని అక్కడ పేదవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారని పేదవాడి హక్కులు కూడా కాపాడే దిశలో తప్పకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. మరి ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ సమస్యలో మేజర్గా ఉన్నటువంటి సమస్య గంజాయి కాబట్టి ఎస్పీ అద్భుతంగా ఈ సమస్యపై ఉక్కు పాదం మోపారని, ఎక్కడ కూడా యువత చెడుత్రోవ పట్టకూడదనే ఉద్దేశంతో గంజాయి తరలింపులపై దృష్టి పెట్టి అట్టివారిపై కఠినతరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రౌడీయిజం అనేది లేకుండా రౌడీయిజం ఉండకూడదు అనే లక్ష్యంతో పోలీసు వారు కూడా అద్భుతంగా పనిచేస్తున్నారని అన్నారు. హంద్రీనీవా నుంచి కళ్యాణి డాం కి ఎలాగైతే 126 కోట్ల రూపాయలతో దానిద్వారా రాబోయే రోజుల్లో చుట్టుపక్కల చెరువులు కూడా తద్వారా తిరుపతి చుట్టుపక్కల నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే ఎప్పటినుంచో ఉన్నటువంటి శెట్టిపల్లి సమస్యను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కారం అయ్యే విధంగా కలెక్టరు కమిష నర్, తుడా చైర్మన్ పక్క ప్రణాళికతో ముందుకు వచ్చి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, అలాగే శెట్టిపల్లిని ఒక మోడల్ టౌన్షిప్ గా అభివృద్ధి చేస్తామన్నారు. తిరుపతి పట్టణవాసులు రైల్వే జోన్ కావాలని అడుగుతున్నారని దీనిపై ముఖ్యమంత్రి ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంవత్సరంలో మన రాష్ట్రానికి సుమారు 6000 కోట్లతో ఘనమైనటువంటి రైల్వే ప్రాజెక్టు రావడం చాలా హర్షినీయమన్నారు. రైతులు కూడా ఎక్కడా బాధపడకుండా యూరియా కూడా సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక రైతుకి ఎకరాకు మూడు బస్తాలు అందేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. గూడూరు నియోజకవర్గం నెల్లూరులో కలపాలని గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు కోరారని భౌగోళికంగా గూడూరు నెల్లూరు దగ్గర ఉన్నప్పటికీ కూడా వివిధ కారణాల రీత్యా గూడూరుని తిరుపతిలో కలపడానికి కారణాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, దుగ్గరాజపట్నం పోర్టు అభివృద్ధి దిశగా ఉంది కనుక రానున్న రోజుల్లో తిరుపతి మరింత అభివృద్ధి చెందడానికి ఇది కీలకం కానుందని అన్నారు. ఐదు మండలాలకు సంబంధించి గూడూరుకు నేషనల్ కనెక్టివిటీ ఉన్నదని అన్నారు. దీనిపై ఇంకా అబ్జెక్షన్స్ ఉంటే పెట్టుకోవచ్చని అది గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్. ఎల్. సిలుబల్లి కల్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రహ్మణ్యం, చంద్రగిరి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, గూడూరు ఎమ్మెల్యేలు పులిపర్తి నాని అరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, డి సి సి చైర్మన్ రాజశేఖరరెడ్డి, వన్నియకుల క్షత్రియ కోఆపటివ్ చైర్మన్ రాజన్, డిసి ఎమ్ సి చైర్మన్ నాగేశ్వరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీహరి రావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్ బొమ్మన, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఇంచార్జి జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ ఎన్ మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి బాబా, జిల్లా రెవెన్యూ అధికారి జి నర్సింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, ఆర్డీవోలు రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజమాండ్ సాంఘిక సంక్షేమ శాఖ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, డీపీ ఓ సుశీలా దేవి, డ్వామా పిడి శ్రీనివాసరావు, సి పి ఓ వెంకటేష్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఈ ఓ, కుమార్, ప్రసాద్ రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఎక్సైజ్ నాగమల్లేశ్వర రావు, ల్యాండ్ అండ్ సర్వే శాఖ అధికారి, అరుణ్ కుమార్, ఆర్ టి ఓ మురళి మోహన్, ఆర్ అండ్ బి ఎస్ ఇ రాజా నాయక్ విద్యుత్ శాఖ, సివిల్ సప్లై, డి ఎల్ డి ఓ, సంక్షేమ శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారి, గృహనిర్మాణ శాఖ, పశు సంవర్ధక శాఖ, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ అధికారి, వ్యవసాయశాఖ అధికారి, టూరిజం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి

- వ్యాధి తీవ్రత పెరగక ముందే చికిత్స అందించండి
- స్క్రబ్ టైఫస్ కేసులు నమోదుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదని తెలిపిన అధికారులు

**ప్రజాభూమి ప్రతినిధి - అమరావతి**

స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ వ్యాధికి సంబంధించిన కేసుల నమోదుపై వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి సౌరభ్ గౌర్‌తో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇటీవల విజయనగరం జిల్లాలో స్క్రబ్ టైఫస్ బారిన పడి చందక రాజేశ్వరి అనే మహిళ మృతి చెందిన తరహా ఘటనలు మరెక్కడా జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చిగ్గర మైట్ తరహా కీటకాలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధితో పాటు, ప్రమాదాన్ని ఏ విధంగా కట్టడి చేయాలనేదానిపై ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ క్రమంలో చందక రాజేశ్వరి మృతికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రికి సౌరభ్ గౌర్ వివరించారు. విజయనగరానికి చెందిన రాజేశ్వరీ అనే మహిళను చిగ్గర్ మైట్ అనే కీటకం కుట్టిందని, దీంతో ముందుగా టైఫాయిడ్ చికిత్స అందించారని... ఆ తర్వాత రాపిడ్ టెస్ట్ ద్వారా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అని తేల్చారని సౌరభ్ గౌర్ సీఎంకు వివరించారు. విజయనగరం క్వాసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాజేశ్వరి చనిపోయారని అధికారులు చెప్పారు. స్క్రబ్ టైఫస్ కేసులు, ఆ వ్యాధి లక్షణాలు, అలాగే వాటి వల్ల ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోననే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు.

**స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు**

ఓరింటియా సుసుగాముషి అనే బాక్టీరియా ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, ఇది అంటువ్యాధి కాదని అధికారులు స్పష్టం చేశారు. చిగ్గర మైట్స్ అనే కీటకాలు కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుందని, అధిక జ్వరం, చలి, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులతో పాటు... మైట్ కుట్టిన తర్వాత పుండ్లు ఏర్పడడం వంటివి ఈ వ్యాధి లక్షణాలని ముఖ్యమంత్రికి తెలిపారు. సకాలంలో చికిత్స అందిస్తే, ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెప్పారు. ఈ మేరకు స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధి పట్ల ప్రజలు, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అధికారులు చూడాలన్నారు. ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే పరీక్షలు చేయించేలా చూడాలని... వ్యాధి తీవ్రత పెరగకముందే అవసరమైన చికిత్స అందించేలా వైద్యారోగ్య శాఖ సిద్దంగా ఉండాలని సీఎం సూచించారు. ఈ ఏడాదిలో చిత్తూరు, కాకినాడ జిల్లాల్లో కేసులు నమోదు అయ్యాయని అధికారులు చెప్పారు. చిన్న చిన్న కీటకాలు కుడితే మృత్యు వాత పడే స్థాయికి పరిస్థితి రాకూడదని... పూర్తిస్థాయిలో అవగాహన పెంచడమే దీనికి సరైన మార్గమని ముఖ్యమంత్రి చెప్పారు.

# నేడే సాంస్కృతిక సంబరం.. కళల సౌరభం

- 'ఉద్భవ్-2025'కు సర్వం సిద్ధం
- 3 రోజుల పండుగకు తరలివచ్చిన అడవి బిడ్డలు
- పోటీలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వ ఏర్పాట్లు
- ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి జాతీయ స్థాయి ఉత్సవాలు
- ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్
- గిరిజన సంస్కృతి చాటే విధంగా మస్కట్ గా 'క్రిష్' ఏర్పాటు
- నేటి ఉదయం 10గం.లకు కేఎల్ యూనివర్శిటీలో ఆరంభం
- హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు, చిన్నారులు

**ప్రజాభూమి ప్రతినిధి - అమరావతి**

మరో అద్భుతమైన వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేదిక కాబోతోంది. గిరిజన విద్యార్థుల ఆటపాటలు, వారి సంస్కృతి సంప్రదాయాలు ఒకే వేదికపై కనువిందు చేయనున్నాయి. అడవిబిడ్డలలో దాగి ఉన్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పేందుకు 'ఉద్భవ్-2025' సిద్ధమైంది. గిరిజన సంస్కృతి, కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అమరావతి రాజధానిలోని కేఎల్ యూనివర్శిటీలో మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలు ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో జరగడం తొలిసారి. బుధవారం ఉదయం 10గం.లకు అట్టహాసంగా ప్రారంభమయ్యే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ హాజరవుతున్నారు. విద్యార్థుల పోటీల కోసం మొత్తం 12 వేదికలను సిద్ధం చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు సంబంధించి ఏకంగా 35 విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. నాటకాలు, గాత్ర సంగీతం, వాయిద్యం, జానపద సంగీతం, భక్తి, దేశభక్తి, నృత్యం, లలిత సంగీతం, క్విజ్, సాంప్రదాయ గిరిజన నృత్యం వంటి విభాగాల్లో ప్రతిభ చూపేందుకు చిన్నారులు ఉత్సాహం కనబరుస్తున్నారు.

**తరలివచ్చిన మినీ భారతం**

గిరిజన ప్రాంతాల పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం. ఇది గిరిజన బిడ్డలకు దక్కిన అద్భుతమైన అవకాశం. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు దాదాపు 22 రాష్ట్రాల నుంచి 1800పైగా చిన్నారులు తరలివచ్చారు. డిసెంబర్ 3,4,5 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో 6 నుంచి 12వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు తమ ప్రతిభ చాటనున్నారు. మన రాష్ట్రంలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఎంపికైన 110 మంది ప్రతిభావంతులు కూడా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించేందుకు సమాయత్తమయ్యారు.

**తొలిరోజు కార్యక్రమాలివే..**

అంగరంగ వైభవంగా నిర్వహించనున్న 6వ జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలకు కేంద్ర మంత్రులు సహా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఛైర్ పర్సన్ లు, ఐఏఎస్‌లు పాల్గొననున్నారు. తొలిరోజు కార్యక్రమం.. ముందు అతిథులను వేదికపై ఆహ్వానించిన అనంతరం ప్రారంభ గీతంతో మొదలవుతుంది. గిరిజన శాఖకు చెందిన కార్యదర్శి, కమిషనర్ ల ప్రారంభోపన్యాసాలు ఉంటాయి. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రసంగిస్తారు. అనంతరం కేంద్ర మంత్రి ఓరమ్ కీలకోపన్యాసం ఉంటుంది. అనంతరం వేదికపైకి వచ్చిన అతిథులకు చిరుసన్మానం, పురస్కార ప్రదానం ఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలతో తొలిరోజు ఉత్సవం ముగుస్తుంది.

**ప్రత్యేకాకర్షణగా మస్కట్ 'క్రిష్'**

గిరిజన సంస్కృతి చాటే విధంగా, రాష్ట్ర జంతువు కృష్ణజింకను మస్కట్ గా ఎంపిక చేశారు. ఇప్పటికే 'క్రిష్'గా మస్కట్ పేరును ఖరారు చేశారు. శుక్రవారం నాడు సాయంత్రం 5గం.లకు ముగింపు వేడుకలు జరుగుతాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఆఖరి రోజున ఘనంగా సన్మానించి, ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నారు.

## నేడు తూర్పు గోదావరి, ఎన్టీఆర్ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

- నల్లజర్లలో "రైతన్నా... మీ కోసం" వర్క్ షాప్ లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి హాజరు

**ప్రజాభూమి ప్రతినిధి - అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు తూర్పు గోదావరి జిల్లా, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. బుధవారం జరగనున్న రెండు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రేపు ఉదయం గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో జరగనున్న "రైతన్నా... మీ కోసం" వర్క్ షాప్ లో పాల్గొననున్నారు. గత నెల 24వ తేదీ నుంచి 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా "రైతన్నా... మీ కోసం" పేరుతో రైతుల ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇంటింటా చేసిన ప్రచారంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలను ప్రచారం చేశారు. అలాగే సీఎం చంద్రబాబు రాసిన లేఖను ప్రతి రైతు ఇంటికి వెళ్లి ఈ ప్రచారంలో క్షేత్ర స్థాయి అధికారులు మొదలుకుని ఉన్నతాధికారులు, అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా "రైతన్నా... మీ కోసం" వర్క్ షాప్ నిర్వహించనున్నారు. నల్లజర్లలో జరగనున్న వర్క్ షాప్ కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు సీఎం క్యాంప్ ఆఫీస్ నుంచి నల్లజర్లకు బయలుదేరతారు. 10.55 గంటలకు నల్లజర్లకు చేరుకుంటారు. స్థానికంగా ఉన్న పంటలను పరిశీలిస్తారు. అనంతరం వర్క్ షాప్ ప్రాగంణంలో ఏర్పాటు చేసిన "రైతన్నా... మీ కోసం"స్టాళ్లను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 11.50 గంటలకు ప్రజావేదిక సభలో రైతులు, రైతు కుటుంబాలతో ముఖ్యమంత్రి ముఖాముఖి అయ్యి ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 01.45 గంటల నుంచి 03.15 గంటల వరకు కార్యకర్తల సమావేశంలో సీఎం పాల్గొనున్నారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం చేరుకుని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

## వాకర్స్ క్లబ్, పాలకొల్లుచే పదవతరగతి అభ్యసన పుస్తకాల పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**



యలమంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున యుటిఎఫ్ ప్రచురించిన 5 వేల రూపాయల విలువైన పబ్లిక్ పరీక్షల స్టడీ మెటీరియల్ పుస్తకాలను అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు మంగళవారం సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భం గా వక్తలు మాట్లాడుతూ పాఠశాల జీవితంలో పదవతరగతి కీలక మలుపు అని సమయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పోలిశెట్టి క్రాంతికుమార్, మండల శాఖ అధ్యక్షుడు గుత్తిందీవి శ్రీనివాస్, కర్రి కిరణ్ కుమార్, మండపాక రాంబాబు, కాపా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు.

## మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి సిద్ధం కావాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**ప్రజాభూమి ప్రతినిధి - మచిలీపట్నం**



మెగా పిటిఎమ్ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నగరంలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడి చేపట్ట వలసిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. తొలుత నగరంలోని రాజుపేట నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.. అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్. ఎన్ ( ఫౌండేషన్ లిటరసి న్యూమరసి) బేస్ లైన్ పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేశాయిపేట లోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన విజ్ఞానాన్ని కలి గించే జాదూయి పితారా వివిధ రకాల పరికరాలను, క్రికెట్, ఫుట్బాల్ వంటి క్రీడా సామాగ్రిని పరిశీలించారు. మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ సమాచారం అందించారా లేదా మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు సజావుగా చేస్తున్నారా లేదా అని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను విచారించారు. విద్యార్థుల పురోగతిని తెలిపే హెూలిస్టిక్ కార్డులు, బేస్ లైన్ పరీక్షల నివేదికలు విద్యార్థుల తల్లిదండ్రులకు అంద జేసి విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో అవగాహన కలిగించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు, ఈ సమావేశానికి మంత్రివర్యులు కూడా వస్తారని అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఐ ఎఫ్ పి ప్యానెల్స్ ద్వారా విద్యను బోధిస్తున్న విధంగానే వివిధ రకాల పరికరాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు

## అనధికార లేఅవుట్లను, ఆక్రమణలను తొలగించండి : కలెక్టర్ డీకే బాలాజీ

**ప్రజాభూమి ప్రతినిధి - మచిలీపట్నం**



మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో మునిసిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి వ్యర్థ పదార్థాల తొలగింపు, ఇంటింటి చెత్త సేకరణ, ఇంటిలోనే కంపోస్ట్ తయారీ, పెరటి తోటల పెంపకం, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ నిషేధం అమలు, చెత్తను వేరుపరచుట, నీటి సరఫరా, పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో అనధికార ఆక్రమణలను లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తూ మార్చి వరకు గడువు ఇచ్చిందన్నారు. ఆ నిర్ణీత గడువులోగా ఆక్రమణదారులు క్రమబద్ధీకరించుకోవాలన్నారు. క్రమబద్దీకరణ కోసం దరఖాస్తులు చాలా తక్కువగా రావడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే ఆక్రమణదారుల జాబితా పరిశీలించి అందరికి నోటీసులు జారీ చేయాలన్నారు. ఎవరైనా స్పందించకపోతే జెసిబిలతో నిర్దాక్షిణ్యంగా తొలగించేందుకు సిద్ధం కావాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మచిలీపట్నం డంపింగ్ యార్డ్ లోని పాత వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మచిలీపట్నంలోని నారాయణపురం, గుడివాడలోని ధనియాల పేట బేతవోలు లో త్వరితగతిన పట్టణ ఆరోగ్య కేంద్రాలను నిర్మాణం పూర్తి చేయాలన్నారు. తాడిగడపలో మంజూరైన కానూరు ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సత్వరమే స్థలం గుర్తించాలన్నారు చెత్త నుండి కాంపోస్టు తయారు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పెడనలో 3 సివేజి ట్రీట్మెంట్ ప్లాంట్లు, ఉయ్యూరులో 2 ట్రీట్మెంట్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలన్నారు ఈ సమావేశంలో మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాల్ రావు, గుడివాడ ఉయ్యూరు తాడిగడప పెడన మున్సిపల్ కమిషనర్లు మనోహర్, రామారావు, నజీర్, రామాంజనేయులు జిల్లా ప్రజారోగ్య ఇంజనీరింగ్అధికారిప్రవీణ్ అధికారులు పాల్గొన్నారు.

# నాడు సాగునీటి ప్రాజెక్టుల ధ్వంసం.. నేడు ప్రగతి పథం

**- ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**ప్రజాభూమి ప్రతినిధి - మంగళగిరి**



గత ఐదేళ్ల పాటు కుదేలైన సాగునీటి రంగాన్ని కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ప్రగతి పథంలో పయనింప చేస్తున్నారని సాగునీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "సాగునీటి ప్రాజెక్టులను వేగంగా నిర్మిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురోగమిస్తోంది. 17 నెలల కాలంలోనే సాగునీటి రంగాన్ని ప్రగతి పథంలో నిలబెట్టాం. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సాగునీటి రంగ ఎన్నికలు నిర్వహించాం. గత ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులు, డ్యామ్‌లు, కాలువల మరమ్మతులు, రిపేయిర్లకు కూడా నిధులు కేటాయించలేదు. సాగునీరు సక్రమంగా పారక చివరి ఆయకట్టు నీరు అందలేదు. జగన్ పాలనలో ప్రతి నియోజకవర్గంలో 5 వేల ఎకరాల నుంచి 20 వేల ఎకరాల వరకు సాగు దిగుబడి తగ్గిపోయింది. వ్యవసాయం కుంటుపడి దిగుబడి తగ్గిపోయింది. రైతులు వలసబాట పట్టేలా జగన్ ప్రభుత్వం చేసింది.

**గత ప్రభుత్వంలో ప్రాజెక్టులన్ని ధ్వంసం:**

2014-19 మధ్య కాలంలో సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలనే సంకల్పంతో పనిచేస్తే... అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ పేరుతో పనులను రద్దు చేశాడు. ఇసుక మాఫియాకు అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది అమాయక ప్రజలు ప్రాణాలను బలిగొన్నాడు. జగన్ హయాంలో పులిచింతల, పించా డ్యామ్, తుంగభద్ర, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయి. అలాంటి ప్రాజెక్టులకు రక్షణ ఇవ్వాలని మొదటి 17 నెలల్లోనే ప్రాధాన్యత ఇస్తున్నాం. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు రూ.200 కోట్లు, ధవళేశ్వరం ప్రాజక్ట్ మరమ్మతులకు రూ.150 కోట్లు విడుదల చేశాం. ఇతర డ్రెయిన్లు, రిజర్వాయర్ల రిపేర్లకు రూ.344 కోట్లతో పనులు చేశాం.

**గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి:**

గోదావరి పుష్కరాల కంటే ముందే 2027 జులై నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారు. నిర్వాసితులకు ఒక్క ఏడాదిలోనే రూ.1900 కోట్లు అందజేశాం. 2026 నాటికి నిర్వాసితుల పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పనులు రూ.1,350 కోట్లతో మొదలుపెట్టాం. ఇప్పటివరకు రూ.800 కోట్లు పనులు పూర్తయ్యాయి. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర పరిశ్రమలకు 20 టీఎంసీలు, విశాఖ జిల్లాకు సాగునీటి అందిస్తాం. జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ ధ్వంసం అయింది. 2020 లో ధ్వంసం అయితే 2022 వరకు జగన్ కు తెలియదు. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేమని జగన్ చేతులెత్తేశాడు. ఉత్తరాంధ్రకు ఉపయోగపడే ప్రాజెక్టు పనులను నిర్వీర్యం చేశాడు. రాయలసీమకు జీవనాడి హంద్రీనీవా. జగన్ ఐదేళ్ల పాటు అప్పటివరకు జరుగుతున్న పనులను విస్తరణ పేరుతో రద్దు చేశాడు. కనీసం విద్యుత్ మోటర్లకు చెల్లించాల్సిన బిల్లులను కూడా జగన్ చెల్లించలేదు. రూ.3870 కోట్లుతో హంద్రీనీవా పనులు ఏడాదిలో చేసి చూపించి 738 కి.మీ. రాయలసీమలో కృష్ణా జలాలను పారించి రాయలసీమను రతనాల సీమగా చేస్తున్నాం. ఆనాడు శ్రీకృష్ణదేవరాయల పాలనలో ఇలాంటి జలకళ చూశాం. మళ్లీ చంద్రబాబు పాలనలో చూస్తున్నామని రాయలసీమ రైతులు, ప్రజలు అంటున్నారు. వెలిగొండ ప్రాజెక్టుపై ప్రతి ప్రభుత్వం మాట్లాడుతునే ఉంది కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రమే చేతల్లో చేసి చూపిస్తుంది. మొదటి ఏడాదిలోనే 3 కి.మీ. లైనింగ్ పనులు చేశాం. 4.2 కి.మీ బ్యాలెన్స్ ఉంది. ప్రతి నెల 600 మీటర్ల లైనింగ్ పనులు చేస్తున్నాం. 2026 జూన్ నాటికి పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏ పనిచేయకుండానే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి జగన్ నవ్వులపాలయ్యాడు. రూ.456 కోట్లతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం. నిర్వాసితులకు రూ.900 కోట్లు ఇవ్వాల్సి ఉంటే జగన్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రూ.2,352 కోట్ల నిధులు కేటాయించి లిఫ్ట్ ప్రాజెక్టులకు మరమ్మతులు పర్యవేక్షణకు ఖర్చు చేస్తున్నాం. ఉత్తరాంధ్రలో వంశధార తోటపల్లి, హిరమండలం వంటి అనేక ప్రాజెక్టులను జగన్ నిర్వీర్యం అయ్యాయి. రూ.2000 వేల కోట్లతో రెండేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నాం.

**కృష్ణా జలాలపై చర్చకు కారణమే జగన్:**

కృష్ణా జలాల పంపిణీపై జగన్ లేఖ చూస్తే దొంగే దొంగ దొంగ అన్నట్టు ఉంది. కృష్ణా నదీజలాలపై సమీక్ష చేసే అధికారం ఇచ్చిందే జగన్. తన అసమర్థత కారణంగా నేడు కృష్ణా జలాలపై చర్చ చేయాల్సి వస్తుంది. కృష్ణా జలాల్లో 512 టీఎంసీలు సాధించిన ఘనత చంద్రబాబుది. 2020 అక్టోబర్ లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ కొత్త ప్రతిపాదన తీసుకొస్తే జగన్ మౌనంగా ఉన్నాడే కానీ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. నేడు కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై బలమైన వాదన వినిపిస్తోంది.

**ఆధారాలు లేవు కాబట్టే కేసుల విత్ డ్రా:**

ప్రతి జిల్లాలో జగన్ కు ఆస్తులు ఉన్నాయి. తండ్రి పదవిని అడ్డంపెట్టుకొని జగన్ లూటీ చేశాడు. లక్ష కోట్లు సంపాదించాడు. రూ.43 వేల కోట్ల అక్రమ ఆస్తులపై జైలుకు వెళ్లాడు. ఆ డబ్బులతో రాజకీయాల్లోకి వచ్చాడు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానం అదికాదు. కడిగిన ఆణిముత్యం చంద్రబాబు. కావాలనే చంద్రబాబుపై బురద జల్లుతున్నారు. ప్రభుత్వం మద్యం అమ్ముతుందని చెప్పి తన గుప్పిట్లో పెట్టుకొని రూ.వేల కోట్లు మద్యం కుంభకోణం చేశాడు. ఉచిత ఇసుక విధానం ప్రభుత్వం వద్దు ఉన్నదాన్ని ప్రైవేట్ కు అప్పగించాడు, ప్రైవేట్ పరంగా అమ్మాల్సిన మద్యం ప్రభుత్వంలోకి తీసుకొని కోట్లు కొల్లగొట్టాడు. చంద్రబాబుపై ఉన్నవన్ని ఆధారాలు లేని కేసులు, అందుకే కోర్టులు కొట్టేస్తున్నాయని మంత్రి నిమ్మల అన్నారు.